


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక   PEN POWER TELUGU DAILY   ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 2 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 07 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 2 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED FROM : ONGOLE SAT 07 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# వరద సహాయ చర్యలపై చంద్రబాబు సమీక్ష

**విజయవాడ : విజయవాడలో ఆరవ రోజు వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరద ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను సీఎంకు అధికారులు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్లు క్లీనింగ్ ను మరింత వేగవంతం చేయాలని చంద్రబాబు సూచించారు. బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత పనుల ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే, బుడమేరు వాగుకు గండ్లుపూడ్చి వేత కార్యక్రమంలో రంగంలోకి దిగిన భారత ఆర్మీకి చెందిన ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ విభాగం.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి.. ఇప్పటికే రెండు గండ్లు పూడ్చినట్లు సీఎం కు అధికారులు తెలిపారు. ఇక, అత్యంత క్లిష్టంగా ఉన్న మూడో గండి పూడ్చివేత పనులను ఆర్మీ అధికారుల సహకారంతో వేగంగా చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు తెలిపారు. అన్ని విభాగాల సమన్వయంతో మూడో గండి పూడ్చివేత పనులు త్వరగా పూర్తి చేయలన్నారు. కరెంట్ సరఫరా, టెలిఫోన్ సిగ్నల్స్ పునరుద్ధరణ, ట్యాంకర్లతో తాగునీటి సరఫరా వివరాలు తెలుసుకున్నారు.**

- బుడమేరు మూడో గండి పూడ్చివేతలో ఆర్మీ సిబ్బంది
- పారిశుధ్యం పనులు వేగవంతం చేయాలని పిలుపు
- నిత్యావసరాలు అందరికీ అందాలని ఆదేశం
- మెకానిక్లను, టెక్నీషియన్లను ఇతర ప్రాంతాల నుంచి రప్పించాలి
- రెండు రోజులలో మొత్తం చక్కబడాలి
- ఏ చిన్న ఫిర్యాదు వచ్చిన యాక్షన్ కఠికంగా ఉంటుంది..



నిత్యావసరాతో కూడిన ఆరు వస్తువుల పంపిణీపైనా కూడా ఆయన సమీక్ష చేశారు. ఇప్పటికే ప్యాకింగ్ పూర్తి చేసి బాధితులకు అందిస్తున్నట్లు అధికార యంత్రాంగం వెల్లడించింది. వాహనాలు, ఇళ్లల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి టెక్నీషియన్ల ను పిలిపించాలని సీఎం సూచించారు. అవసరం అయితే కొంత పారితోషికం ఇచ్చి అయినా మెకానిక్లను, టెక్నీషియన్లను ఇతర ప్రాంతాల నుంచి తీసుకురావాలని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు రూ.3,300 కోట్ల వరద సాయం ప్రకటించినట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం సాయంపై తమకు ఇంకా సమాచారమేమీ రాలేదని వెల్లడించారు. ఏపీ, తెలంగాణకు రూ.3,300 కోట్ల వరద సాయం ప్రకటించారన్నది పుకారు మాత్రమేనని స్పష్టం చేశారు.

కేంద్రానికి తాము ఇంకా వర్షాలు, వరదలు, పంట నష్టాలపై ప్రాథమిక నివేదికనే పంపలేదని తెలిపారు. నష్టం తాలూకు అంచనాలతో కూడిన ప్రాథమిక నివేదికను రేపు (సెప్టెంబరు 7) ఉదయం పంపిస్తామని చంద్రబాబు వెల్లడించారు.

గతంలో ఎన్నడూ లేనంతగా 11.90 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని... 28 మంది చనిపోయారని వివరించారు. సాయం చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద సాయం చేయాలని అందరినీ కోరుతున్నామని చెప్పారు. అనేకమంది వచ్చి బాధితులకు సాయం చేస్తున్నారని, ఇలాంటి కష్ట సమయంలో అందరూ ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని కోరుతున్నానని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఎంత సాయం చేయగలమో ఆలోచిస్తున్నామని తెలిపారు. బాధితులకు సాయంపై కేంద్రంతోనూ, బ్యాంకర్లతోనూ సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు. బీమా పాలసీలు ఉన్నవారిని త్వరగా ఆదుకోవాలని కోరుతున్నామని చెప్పారు. ఇక, రేపు వినాయకచవితి పూజను విజయవాడ కలెక్టరేట్ లోనే జరుపుకుంటున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. వినాయక పూజ చేసుకుంటూనే సహాయక చర్యలు కొనసాగిస్తామని అన్నారు.విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు శుక్రవారం ఏరియల్ సర్వే ) చేశారు. వరదలకు మూల కారణమైన బుడమేరు డ్రైన్, కొల్లేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. వరద ప్రవాహం, ముంపు, గండ్లు పడిన ప్రాంతాలను సర్వే చేశారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. అంతకుముందు నగరంలో కొనసాగుతోన్న వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో వరద తగ్గగా పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. వీటిపై పూర్తి వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్లు, షాపుల్లో బురదను తొలగించాలని.. చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. వరదలకు ఇళ్లల్లో చెడిపోయిన ఎలక్ట్రిక్ వస్తువులను రిపేర్ చేయించేందుకు నిపుణులను పిలిపించాలని సూచించారు. అటు, బుడమేరుకు పడిన

వివరాలు 2లో..

## వరద ప్రాంతాలకు నిత్యావసర సరుకులు - వాహనాల్లో ఇంటింటికీ పంపిణీ



విజయవాడ : విజయవాడలోని వరద బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ చేసే వాహనాలను శుక్రవారం ఉదయం మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెంనాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు. ఆపై బాధితులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. 1200 వాహనాల్లో ప్రతీ ఇంటికి సరుకులు అందేలా ప్లాన్ చేశామని చెప్పారు. రేపు పండుగ అయినా పంపిణీ కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు రోజుల్లో అందరికీ సరుకులు అందేలా చేస్తామన్నారు. నీళ్లు ఉన్న ప్రాంతాల్లో తోపుడు బళ్ల ద్వారా సరుకులు లోపలకు తీసుకెళతామని మంత్రి నాదెండ్ల చెప్పారు.అనంతరం ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. ఇంతటి విపత్తులో బాధితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. చంద్రబాబు ఈ వయసులోనూ ప్రజల కోసం ఎంతో శ్రమిస్తున్నారని, బాధితులకు అన్ని విధాలా సహాయక చర్యలు అందేలా ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీల్లో పరిస్థితి పర్యవేక్షించి అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే లు, అధికారులు ముంపు ప్రాంతాల్లో తిరుగుతున్నారని తెలిపారు. ప్రతిరోజూ ఆహారం, నీరు, బ్రెడ్, పాలు రెండు మూటలా అందిస్తున్నారన్నారు. ఇప్పుడు నిత్యావసర వస్తువులు నెల రోజుకు సరిపడా ఇస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకుల పంపిణీ 100 శాతం జరిగేలా మంత్రులు ఆదేశించారు. వరద బాధితులకు 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, 2 కిలోల ఉల్లిగడ్డలు, 2 కిలోల బంగాళాదుంపలు, లీటర్ పామాయిల్ పంపిణీ చేస్తున్నారు.

## మట్టి గణపతితో పర్యావరణాన్ని కాపాడుకుందాం.. రామ్మోహన్ నాయుడు



- నెగెటివ్ యాటిట్యూడ్ మార్చుకోలేదు... బురద రాజకీయాలు చేస్తున్నారు: జగన్ పై రామ్మూర్తినాయుడు ఫైర్
- జగన్ ఎక్కడకు వెళితే అక్కడ ప్రమాదం ఉంటుందన్న రామ్మోహన్ నాయుడు
- బుడమేరు గేట్లు ఎత్తేశారంటున్నారని ఎద్దేవా
- వరదలను రాజకీయాలకు వాడుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శ

2

## బీజేపీ మేనిఫెస్టో విడుదల..

**జమ్ముకశ్మీర్ :** ఆర్టికల్ 370 ఒక ముగిసిన ఘట్టమని, దానిని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో 25 తీర్మానాలు ప్రకటించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... ఈ తీర్మానాలలో ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని తుడిచిపెట్టడం మొదటిది అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. శాంతియుత, సురక్షిత, సుసంపన్నమైన జమ్మూ కశ్మీర్ తమ లక్ష్యమని పేర్కొన్నారు. కశ్మీర్ కు బీజేపీ ఎప్పుడూ ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. 2014 వరకు వేర్పాటువాదం, ఉగ్రవాదం నీడన ఉన్న జమ్మూ కశ్మీర్ ఆ తర్వాత దాని నుంచి బయటపడిందన్నారు. కొంతమంది నాయకులు ఇక్కడ అస్థిరతను సృష్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జమ్మూ కశ్మీర్ చరిత్ర రాస్తే

వివరాలు 2లో..



- ఆర్టికల్ 370 ముగిసిన ఘట్టం... దానిని పునరుద్ధరించే ప్రసక్తి లేదు: అమిత్ షా
- జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కోసం మేనిఫెస్టోను విడుదల చేసిన బీజేపీ
- ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని తుడిచిపెట్టడమే లక్ష్యమన్న అమిత్ షా
- జమ్ము కశ్మీర్ కు బీజేపీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందన్న బీజేపీ

## భారీగా వరద నష్టం.. నిధులు కేటాయించండి



**ఖమ్మం :** తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు పర్యటించారు. అనంతరం హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలువురు మంత్రులతో సమావేశమయ్యారు. వరద ప్రభావం, నష్టాన్ని సచివాలయంలో కేంద్రమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి, అధికారులు వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు.ఈ క్రమంలోనే కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని శివరాజ్ సింగ్ చౌహాన్‌ను రేవంత్ రెడ్డి కోరారు. ఏపీకి ఎలాంటి సాయం అందిస్తారో అదే స్థాయిలో తెలంగాణకు అందించాలని, రెండు రాష్ట్రాలను సమానంగా చూడాలని సీఎం కోరారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షం కురిసిందని, వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం

వివరాలు 2లో..

## జగన్‌కు పాస్ పోర్ట్ కష్టాలు... లండన్ పర్యటన వాయిదా

- జగన్ డిప్లొమేటిక్ పాస్ పోర్ట్ రద్దు
- కోర్టు నుంచి ఎన్‌ఓసీ తెచ్చుకోవాలన్న పాస్ పోర్ట్ కార్యాలయం
- ఎన్‌ఓసీ ఇప్పించాలని హైకోర్టును కోరిన జగన్ న్యాయవాది



**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్‌కు పాస్ పోర్ట్ కష్టాలు వచ్చాయి. జగన్ ముఖ్యమంత్రి పదవిని కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్ పోర్ట్ రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్ పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో జగన్ కు ఐదేళ్ల జనరల్ పాస్ పోర్ట్ ఇవ్వాలని హైదరాబాద్ లోని సీబీఐ కోర్టు ఆదేశించింది. అయితే, విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు మాత్రం పాస్ పోర్ట్ కాలపరిమితిని ఏడాదికి పరిమితం చేసింది. మరోవైపు ఎన్‌ఓసీ తెచ్చుకోవాలంటూ జగన్ కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. వాదనల సందర్భంగా జగన్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... లండన్ పర్యటనకు జగన్ కు సీబీఐ కోర్టు పర్మిషన్ ఇచ్చిందని చెప్పారు. మరోవైపు పాస్ పోర్ట్ కార్యాలయం న్యాయవాది వాదనలు వినిపిస్తూ... జగన్ పై ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్ లో ఉందని తెలిపారు. కోర్టు నుంచి ఎన్‌ఓసీ తీసుకురావాలని జగన్ కు పాస్ పోర్టు కార్యాలయం లేఖ కూడా రాసిందని చెప్పారు. దీంతో, పాస్ పోర్టు కోసం జగన్ కు ఎన్‌ఓసీని ఇప్పించాలని కోర్టును జగన్ తరపు న్యాయవాది కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను ఏపీ హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. పాస్ పోర్టు ఇబ్బందుల నేపథ్యంలో జగన్ లండన్ పర్యటన వాయిదా పడింది.

## రాష్ట్రానికి అండగా ఉంటాం : కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్

- ఏపీలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన
- ఇవాళ క్షేత్రస్థాయిలో పర్యటన
- రైతుల కష్టాలను స్వయంగా చూశానన్న శివరాజ్ సింగ్ చౌహాన్



**విజయవాడ :** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న విజయవాడ వచ్చిన సంగతి తెలిసిందే. వరద ముంపు ప్రాంతాల్లో ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. ఇవాళ ఆయన వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నష్టపోయిన పంటల వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, తాను స్వయంగా రైతు కుటుంబం నుంచి వచ్చానని, రైతులు ఎలా కష్టపడతారో తనకు తెలుసని వెల్లడించారు. ఇక్కడ వారం రోజులుగా పంటలు నీటిలోనే ఉన్నాయని తెలిపారు. వరి, మొక్కజొన్న,

మిగతా 2లో

## ఆమెకు అండగా ఉంటాం

- బాధిత మహిళకు బిఆర్ఎస్ భరోసా - న్యాయ జరిగే వరకు పోరాడతాం
- జైనూర్ బాధిత మహిళకు బిఆర్ఎస్ భరోసా
- గాంధీ హాస్పటల్లో బాదితురాలికి పరామర్శ
- రేవంత్ ప్రభుత్వంలో మహిళ రక్షణ లేదంటూ హరీశ్ మండిపాటు
- రాష్టంలో రోజుకి రెండు హత్యలు, నాలుగు భంగాలు



2లో

## కర్నాటకలో కోవిడ్ వేళ భారీ అక్రమాలు



2లో

- వందల కోట్లలో నిధుల్ని దుర్వినియోగం
- హైకోర్టు మాజీ న్యాయమూర్తి జాన్ మైఖేల్ కున్హా నేతృత్వంలోని కమిటీషన్
- సుమారు 1722 పేజీలతో కూడిన నివేదికను సీఎం సిద్ధరామయ్యకు అందజేత

## ఎడిటర్ వ్యూ



# విపత్తులు నేర్పిన పాఠాలు ఏంటీ

ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి. కానీ, దశాబ్దాలుగా ఆయా శాఖల్లో ఉండే అధికారులు పరిస్థితులను అంచనా వేయలేరా..? సంబంధిత శాఖల ఉన్నతాధికారులకో.. లేదా మంత్రులకో ముందుగానే ప్రమాద హెచ్చరికలపై సమాచారం ఇవ్వాలి కదా..? సరే, వరద విషయంలో వైఫల్యం స్పష్టంగానే ఉందీ.. పోనీ, సహాయక చర్యల్లో అయినా బాధితులకు అందుబాటులో ఉన్నారా అంటే.. ఇక్కడ కూడా అధికారుల అలసత్వం కనిపిస్తుందని బాధితులు వాపోతున్నారు. ఇంతకీ, ఈ విపత్తు నుండి నేర్చుకోవాల్సిన పాఠాలేంటి..?వరదల విలయానికి రెండు తెలుగు రాష్ట్రాలూ అల్లాడాయి. పీకల్లోతు నీళ్లు.. ఎటూ వెళ్లలేని పరిస్థితి. కుండపోత వర్షంలో కుటుంబాలను కాపాడుకోలేని దుస్థితి. నదీ ప్రవాహంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారా అన్నట్లు.. ఎటు చూసిన నీటి ప్రవాహం. ఇది ఊహించని పరిణామమే కావచ్చు.. కానీ అంచనా వేయలేని పరిస్థితి కాదన్నది అందరు చెబుతున్న మాట. రెండు రాష్ట్రాల్లోనూ ఆయా శాఖలు, విభాగాలు ఉన్నాయి. వాతావరణ శాఖ నిరంతరం పరిస్థితిని అంచనా వేస్తూ నివేదికలు తయారు చేస్తుంది. వర్షం ఎప్పుడొస్తుందీ..? ఎంత మేరకు వర్షం పడుతుంది..? ఎక్కడెక్కడ జాగ్రత్తలు పాటించాలి..? అనే అంశాలు క్లియర్‌గా ఉంటాయి. అలాగే, నదుల ప్రవాహం, నీటి పరిమాణం, దారి మళ్లింపులు, చెరువులు పరిస్థితులు వంటి విషయాలను పర్యవేక్షించడానికి పలు శాఖలు వాటి అధికారులు ఉంటారు. ముఖ్యంగా వర్షాకాలం వస్తుందంటే సంబంధిత శాఖలు మరింత అప్రమత్తంగా ఉండాలి. మరి ఏం జరిగింది.. ? వీళ్లంతా ఏమై పోయారు..? వాతావరణ శాఖ నివేదికలు తప్పయ్యాయా..? నిపుణులు అంచనా వేయలేదా..? అధికారులు నిర్లక్ష్యం వహించారా..? తప్పు ఎక్కడ జరిగింది..?భారీ వర్షాలు వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 4.5 లక్షల మంది ప్రభావితమయ్యారు. 166 సహాయ శిబిరాలు ఏర్పాటు చేసి.. 30 వేల మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే, ఇలాంటి పరిస్థితుల మధ్య కూడా బాధితులకు సహాయం సరిగ్గా అందట్లేదనే ఆరోపణలు వస్తున్నాయి. వర్షం తగ్గినప్పటికీ వరద కష్టాలు మాత్రం ప్రజల్ని ఇంకా వదిలిపెట్టలేదు. రెండు రోజులు నరకయాతన చూసిన ప్రజలు ఇప్పటికీ తాగడానికి నీళ్లు, తినడానికి ఆహారం కోసం తీవ్రమైన కష్టాలు పడుతున్నారు. కనీసం, సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి కూడా సహాయక చర్యలు సరిగ్గా అందట్లేదని వాపోతున్నారు.ఈ పరిస్థితిపై ఏపీ సీఎం చంద్రబాబు అధికారుల్ని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఉంటామంటే కుదరదని వార్నింగ్ ఇచ్చారు. మొద్దు నిద్ర వీడాలన్నారు. అధికారుల పనితీరు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా ఉండాలన్నారు. పరిస్థితిని అంచనా వేయలేకపోయారు సరే.. కనీసం, సహాయక చర్యల్లో అయినా నిబద్ధతను చూపించమని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బుడమేరు ముంపు ప్రాంతాల్లో డ్యూటీలో ఉన్న అధికారుల తీరును ఎప్పటికప్పుడు మంత్రులు పర్యవేక్షించాలని కోరారు. కాగా.. కొంత మంది అధికారులు కావాలనే సహాయక చర్యలకు ఆటంకం కల్పిస్తున్నారని సీఎంకు ఫిర్యాదులు వెళ్లే పరిస్థితికి అధికారులు చేరుకున్నారు. అయితే, ఎవరు డ్యూటీలో ఉండగా సహాయక చర్యల్లో జాప్యం జరుగుతుందో వారిపై సీఎం చంద్రబాబు నివేదిక కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జక్కంపూడిలో ఒక అధికారిని సస్పెండ్ చేయగా.. మంత్రుల్ని సైతం ఉపేక్షించేది లేదంటూ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారుప్రతి అధికారీ సహాయక చర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మానవతా దృక్పథంతో అధికారులు స్పందించాలి అన్నారు. మన కుటుంబసభ్యులే వరదల్లో చిక్కుకుంటే ఎలా రియాక్ట్ అవుతామో అలాగే స్పందించాలన్నారు. చనిపోయిన వారి బాడీలను తీయకపోతే.. రేపు మనం చనిపోయినప్పుడు ఎవరు తీస్తారంటూ ప్రశ్నించారు. ఇది తీవ్రమైన సమస్య అని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారులే కాదు, మానవత్వంతో ప్రతి ఒక్కరూ స్పందించాలని అన్నారు. ప్రజల పరిస్థితులను అర్థం చేసుకుంటూ అధికారులు నడుచుకోవాలని సూచించారు.అయితే, ఈ కథ ఇంతటితో ముగిసిందని అనుకోలేని పరిస్థితి. ఎందుకంటే, తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది. సెప్టెంబర్ 5న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాల పైన ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ఉత్తర అండమాన్ సమీపంలో ఏర్పడనున్న ఈ అల్పపీడనం క్రమంగా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని ఈ తుఫాను ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిస్సా తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఒక వాయుగుండం సృష్టించిన విలయం మరవకముందే మరో తుఫాను గండం ముంచుకొస్తున్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే, ప్రజలు అప్రమత్తంగా ఉండే మాట అటుంచితే? తాజా వరదలతో పాఠాలు నేర్చుకోవాల్సింది అధికారులేనని ప్రజలు అంటున్నారు.భవిష్యత్తులో ఇంకెప్పుడూ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ముఖ్యంగా అధికారులపైనే ఉంది. ప్రభుత్వం ఆదేశాలిచ్చేది ఆయా శాఖల అధికారులు ఇచ్చే నివేదికలను బట్టే కాబట్టి ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు ముందే మేల్కొనాల్సిన అవసరం ఉంది. వాతరవణ శాఖ హెచ్చరికలను పరిగణలోకి తీసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి. రహదారులు పరిరక్షణ, రవాణా సౌకర్యాలు, చెరువుల పర్యవేక్షణ, నదీ ప్రవాహాల అంచనాల విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా అది మరింత నష్టానికి దారితీసే పరిస్థితి ఉంటుందని అర్థం చేసుకోవాలి. గత అనుభావాల సమాచారం ఇప్పుడు లేదని చెప్పుకోడానికి అవకాశం ఉన్నా? ఇప్పటి అనుభావాల ప్రభావం ఎలాంటిదో చెప్పే సమాచారం పుష్కలంగా ఉంది. కనీసం, దీన్ని పరిగణలోకి తీసుకొని, రాబోయే రోజుల్లో ఇలాంటి విపత్తును తట్టుకునే ఏర్పాట్లు చేయాలి. దీనికి, ప్రతి అధికారీ నిబద్ధతతో పనిచేయాలి.

# కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు

**- ప్రతి రోజూ 2 హత్యలు, 4 మానభంగాలు - మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 6 :** రాష్ట్రంలో హత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు జరిగాయని చెప్పారు. ముఖ్యమంత్రి వద్దే హోం శాఖ ఉన్నప్పటికీ.. ప్రతి రోజూ 2 హత్యలు, 4 మానభంగాలు అన్నట్టుగా పరిస్థితి తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు నేతృత్వంలోని తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ముఠా గోపాల్‌తో కూడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే బృందం హైదరాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆదివాసీ మహిళను పరామర్శించింది. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత కరువైందన్నారు. బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు.గత పదేండ్లు తెలంగాణను కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారు. శాతిభద్రతలను పటిష్టంగా అమలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారుతున్నదని చెప్పారు. స్మగుల్డ్ వెపన్స్ బయటపడుతున్నాయి. ఒకప్పుడు బీహార్‌లో ఉండే నాటు తుపాకులు.. తెలంగాణలో రాజ్యమేలుతున్నాయి. కేంద్ర హోంశాఖ జోక్యం చేసుకుని రాష్ట్రంలో రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. పోలీసులను ప్రభుత్వం పనిచేయనీయట్లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఫేక్ ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని ఆరోపించారు.వరద విపత్తు సహాయం అందించడంలో, లా అండ్ ఆర్డర్, రుణమాఫీ, విద్యా వ్యవస్థను నడిపించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. మొత్తానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. ఎంత సేపూ ప్రతిపక్షాలను వేధించడం, అక్రమ కేసులు పెట్టడం తప్ప పాలనను గాలికి వదిలేశాడన్నారు. మహిళను పరామర్శించడానికి సీఎం రేవంత్‌కు సమయం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కాగా, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళలపై దాడులు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో మహిళలకు భద్రత లేదు, భరోసా లేదని విమర్శించారు.

# సీఎం సహాయ నిధికి వెల్లువెత్తుతున్న విరాళాలు

**తాడేపల్లిగూడెం :** సీఎం సహాయ నిధికి తాడేపల్లిగూడెం నుండి విరాళాలు వెల్లు వెత్తుతున్నా యి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపుమేరకు వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందిస్తున్నారు. సీఎం సహాయ నిధికి ముదునూరు పాడుకు చెందిన మేడపాటి శ్రీనివాసరెడ్డి, తండ్రి చక్రధర రెడ్డి రెండు లక్షల రూపాయలు, ఆరుగొలను జెసిబి యూనియన్ లక్ష రూపాయలు, మొక్క రాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు, పడాల బాపిరెడ్డి లక్ష రూపాయలు, టిబిఆర్ రవి యాభై వేల రూపాయలు, జి .వి.వి యాభై వేల రూపాయలు, వర్త నపల్లి కాశి ఇరవై ఐదు రూపాయలు, తిరుపతి కంటేశ్వరరావు ఐదు రూపాయలు, కూరపాటి గంగరాజు ఇరవై ఐదువేల రూపాయలు, మారం గిరీష్ గుప్తా ఇరవై ఐదువేల రూపాయలు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు అందజేశారు. , ఈ సందర్భంగా విరారాలను అందజేసిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తాడేపల్లిగూడెం లోని దాతలు ఇంకా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే నిధులతో పాటు ఆహార పదార్థాలను సమకూర్చేలా ఏర్పాటులు చేస్తామని తెలిపారు.

# వరద సహాయ చర్యలపై చంద్రబాబు సమీక్ష

గండ్ల పూడ్చివేత పనులను అధికారులు సీఎంకు తెలిపారు.

**తుది దశకు వరదల నివేదిక**

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాను వరదలు ముంచెత్తాయి. ముఖ్యంగా విజయవాడ నగరం ముంపునకు గురయ్యాయి. వేలాది కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయి. వరద తగ్గిన ప్రాంతాల్లో ఎటు చూసినా... బురదే కనిపిస్తోంది. దీంతో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. నిన్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కూడా ఏపీలో వరద మిగిల్చిన నష్టాన్ని పరిశీలించారు. చంద్రబాబుతోనే సమావేశమై చర్చించారు. గురువారం (సెప్టెంబర్ 5వ తేదీ) రాత్రి ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు చంద్రబాబు. ఇవాళ (సెప్టెంబర్ 6వ తేదీ) సాయంత్రంలోగా వరద నష్టంపై తొలి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు చంద్రబాబు. ఈ నివేదిక ఆధారంగా మళ్లీ సవివరంగా మరో నివేదికను పంపుతామని చెప్పారు. దీనివల్ల వరద నష్టాన్ని అధ్యయనం చేసేందుకు, కేంద్ర బృందం వచ్చేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు.ముంపు ప్రాంతాల్లో బురద కడిగేందుకు పారిశుద్ధ్య పనులను శరవేగంగా జరుగుతున్నాయన్నారు చంద్రబాబు. 206 నీళ్ల ట్యాంకర్లు 513 ట్రిప్పులు వేశాయన్నారు. గురువారం రోజు ఫైర్ ఇంజిన్లు 5వేల ఇళ్లను శుభ్రం చేశాయని చెప్పారు. ఇవాళ మరింత విస్తృతంగా క్లీనింగ్ పనులు జరుగుతాయని చెప్పారు. కారు క్లీనింగ్ చేసే చిన్నచిన్న మెషీన్లను తీసుకొచ్చి.. అవసరమైతే 300, 400 సేకరించి అన్ని ఇళ్లను శుభ్రంచేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇక.. నీటి కనెక్షన్లను చాలా వరకు పునరుద్ధరించామన్నారు చంద్రబాబు. ఈ నీటిని రెండు రోజుల పాటు ఇంటిని శుభ్రం చేయడానికి, స్నానం చేయడానికి ఉపయోగించొచ్చు గానీ.... వంటకు, తాగడానికి ఉపయోగించొద్దని స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు.గురువారం రోజు శానిటేషన్, ముంపు, మెడికల్ క్యాంప్‌లపై ప్రజాభిప్రాయ సేకరణ తీసుకున్నామన్నారు చంద్రబాబు. 72 శాతం మంది ప్రజలు.. తమ ప్రాంతాల్లో శానిటేషన్ ప్రారంభమైందని చెప్పారన్నారు. మెడికల్ క్యాంప్స్ పెట్టారా అంటే.. 72 శాతం మంది... పెట్టారని తెలిపారన్నారు. ఒక వైపు శానిటేషన్‌ను పూర్తి చేస్తూనే... ఎక్కడికక్కడ బ్లీచింగ్ చేయమన్నామన్నారు. వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఇంటికి మెడికల్ కిట్ ఇచ్చి.. వారం పది రోజుల్లో చేయాల్సినవి.. చేయకూడనివి ఏంటి అనేదానిపై పాంప్లేట్లు పంచుతున్నామన్నారు. అవసరమైతే వేరే రాష్ట్రాల నుంచి ఫైరింజన్లు తెప్పించమని కూడా ఆదేశించామన్నారు చంద్రబాబు. ఇంకా కొన్ని అపార్ట్‌మెంట్లు, కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచి ఉందని.. ఆ నీటి తోడేందుకు కూడా చర్యలు చేపట్టామన్నారు. ముంపు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్, టెలికం సేవలను పునరుద్ధరిస్తున్నామన్నారు సీఎం చంద్రబాబు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉందని.. నీరు తగ్గగానే విద్యుత్ కనెక్షన్లు ఇస్తామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈ నెల విద్యుత్ బిల్లులను కూడా వాయిదా వేస్తున్నామన్నారు. ఇక... గ్యాస్ స్టవ్ రిపేర్, మోటారు వెహికల్ రిపేర్లు, ఎలక్ట్రీషియన్లు అవసరమని... ఆ సేవలన్నీ అందేలా చేయడంపై దృష్టిసారిస్తున్నామన్నారు. ఈ సేవలకు సంబంధించి ప్రస్తుతమున్న వ్యవస్థీకృత సంస్థలతో సంప్రదింపులు జరిపి.. అవసరమైతే ఇన్సెంటివ్‌లు ఇచ్చి సేవలందించేలా చేస్తామన్నారు చంద్రబాబు. రాయితీలతో రేట్లను నిర్దేశించి సేవలందించేలా చూస్తామన్నారు. ఎక్కడికక్కడ కార్పెంటర్, ప్లంబర్, మెకానిక్, పెయింటర్.. ఇలా అన్ని వర్కులకు సంబంధించి సేవలందించేలా చూస్తామన్నారు.గత ప్రభుత్వం... బుడమేరుకు పడ్డ మూడు గండ్లు పూడ్చి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు చంద్రబాబు. 2019లో బుడమేరుపై అయిదు వర్క్‌లు ఇచ్చి రూ. 57 కోట్లు మంజూరు చేస్తే... ఆ పనులు రద్దు చేశారన్నారు. వైసీపీ తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.

మొత్తం వ్యవస్థను భ్రష్టుపట్టించారని ఆరోపించారు. పైగా.... ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తాము కష్టపడుతుంటే చేతకాని రాజకీయ పార్టీ ఇష్టానుసారం మాట్లాడుతోందని దుయ్యబట్టారు. చేసిన తప్పును ఎదుటివారిపై మోపేందుకు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు చంద్రబాబు. ఎప్పుడైనా చరిత్రలో ఇంత వర్షం పడిందా? కృష్ణాలో ఎప్పుడైనా ఇన్ని నీళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. 15 లక్షల క్యూసెక్కుల నీరును సైతం డిశ్చార్జ్ చేసే అంశంపై అధ్యయనం చేస్తున్నామన్నారు చంద్రబాబు. ఒక్క విషయంలోనూ అజాగ్రత్తగా లేకుండా కృషిచేస్తుంటే... బాధ్యత లేకుండా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. ఓటు వేయలేదని రాష్ట్రంమీద ద్వేషం పెంచుకోవడం, విధ్వంసం సృష్టించడం మంచిదికాదని హితవు పలికారు. ఇకపై ఇలాంటి నేరాలు, ఘోరాలూ చేస్తే రాష్ట్రంలో ఉండనీయరని... ఇంట్లోంచి బయటకు రాలేరని హెచ్చరించారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని అన్నారు చంద్రబాబు. వైసీపీ చేసిన తప్పుల వల్ల... కొన్ని లక్షల మంది నాశనమయ్యారని... లక్షా 40వేలకుపైగా కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయన్నారు. దాదాపు 7 లక్షల మంది వారం రోజుల నుంచి మానసిక క్షోభ అనుభవిస్తున్నారని చెప్పారు.

# మట్టి గణపతితో పర్యావరణాన్ని కాపాడుకుందాం.. రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం :** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఏడురోడ్ల కూడలి వద్ద మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ శ్రీకాకుళంలో ఏడురోడ్ల కూడలి, మిల్లు జంక్షన్, పాత బస్టాండ్ వద్ద (శ్రీకాకుళం నియోజకవర్గంలో 12 ప్రదేశాల్లో) శుక్రవారం 30,000 మట్టి గణపతి విగ్రహాలు, వినాయక వ్రతకల్పం (పుస్తకం) పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా మంత్రి రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ%శొ% పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుల విగ్రహాలను పూజించాలన్నారు. కృత్రిమగా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయనాలతో తయారు చేసిన గణపతిని నిమర్జనం చేయడం వలన జలవనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందని, వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవాలపై ప్రభావం కలుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన నీరు కాలుష్యం అవుతుందని, ఆ నీటిని మనం వినియోగించడం ద్వారా ఊపిరితిత్తులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు, ఇతర సమస్యలు వస్తాయన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ విగ్రహాల తయారీకి సహజ సిద్ధమైన రంగులను, ప్రకృతితో తయారయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించు కోవాలని పర్యావరణ పరిరక్షణ వలన రానున్న భావితరాలకు మంచి వాతావరణం అందజేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వైసీపీ అధినేత జగన్ పై కేంద్ర మంత్రి, టీడీపీ నేత రామ్మోహన్ నాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ ను భరించలేకే ఆయన ఐదేళ్ల పాలనకు ప్రజలు ముగింపు పలికారని చెప్పారు. అయినప్పటికీ తన పద్ధతిని, నెగెటివ్ యాటిట్యూడ్ ను జగన్ మార్చుకోలేదని విమర్శించారు. జగన్ వల్ల రాష్ట్రానికి ప్రమాదం ఉందనే భావనతోనే ప్రజలు ఆయనను పక్కన పెట్టారని చెప్పారు. జగన్ ఎక్కడకు వెళితే అక్కడ ప్రజలకు ప్రమాదం ఉంటుందని అన్నారు.

విజయవాడ వరదలపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. బుడమేరుకు గేట్లు ఎత్తేశారని, అమరావతి మునిగిపోయిందని అంటున్నారని ఎద్దేవా చేశారు. భారీ వరదల సమయంలో రాజకీయం చేయాలనే ఆలోచన జగన్ కు రావడం దురదృష్టకరమని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విపత్తు పరిస్థితిలో డ్రోన్లను ఉపయోగిస్తూ సీఎం చంద్రబాబు ఆదుకుంటున్నారని చెప్పారు. మనుషులు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా సహాయం అందించామని తెలిపారు. ఇంత చేస్తున్నా జగన్ బురద రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడంలో తనకు తానే సాటి అని చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారని రామ్మోహన్ నాయుడు కితాబిచ్చారు. వరదలను రాజకీయాలకు వాడుకోవడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని... తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రానికి అవసరమైన సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.

# రాష్ట్రానికి అండగా ఉంటాం : కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్

అరటి, కంద వంటి పంటలు దెబ్బతిన్నట్టు గుర్తించానని వివరించారు. నాలుగైదు రోజుల్లో వరి పంట చేతికొచ్చేదని, కానీ రోజుల తరబడి పొలాల్లో నీరు నిలవడంతో పంట కుళ్లిపోయిందని అన్నారు. ఈ వరదలు కౌలు రౌతులకు మరింత నష్టాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. పంట నష్టం వచ్చినా కౌలు రౌతులు కౌలు చెల్లించాలని, రైతులు ఎంత ఇబ్బంది పడుతున్నారో ఇవాళ స్వయంగా చూశానని శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, కేంద్రం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో జరిగిన పంట నష్టం వివరాలను కేంద్రానికి తెలియజేస్తానని, తద్వారా రైతులకు సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రైతులు మళ్లీ పంటలు వేసుకునేందుకు విత్తనాలు, ఎరువులు కూడా ఇస్తామని తెలిపారు.విజయవాడలో వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ పరిశీలించారు. ఈ క్రమంలో ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరద విపత్తుపై కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. వరద నష్టాన్ని ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేష్, అనిత, మనోహర్, అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.ఫొటో ఎగ్జిబిషన్ అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ%శొ% ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని.. ఏపీ వరదల గురించి ప్రధాని మోదీకి వివరిస్తానని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ తెలిపారు. త్వరగా కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం అందేలా చేస్తామని శివరాజ్ సింగ్ హామీ ఇచ్చారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని పిలుస్తున్నామని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు.రాష్ట్రంలో లక్షా 80 వేల హెక్టార్ల పంట నష్టం జరిగిందని అన్నారు. పశు, పంట నష్టంతో పాటు వ్యాపార సంస్థలు చాలా వరకు దెబ్బతిన్నాయని అన్నారు. కేంద్ర కమిటీ నివేదిక చూశాక ఆర్థిక సాయం అందుతుందని ఇలాంటి కష్టసమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని శివరాజ్‌సింగ్ అన్నారు.. కాగా, గత ప్రభుత్వ హయాంలో బుడమేరు వద్ద ఆక్రమణలు పెరిగాయని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ మండిపడ్డారు. బుడమేరు సమీపంలో అక్రమ మైనింగ్ జరపడం వల్ల కూడా ఇబ్బందులు వస్తున్నట్లు తెలిసిందని తెలిపారు. ఇక ప్రకాశం బ్యారేజీ సామర్థ్యంపై అమిత్‌షా, నిపుణులతో చర్చిస్తామని శివరాజ్‌సింగ్ అన్నారు. కృష్ణా నది, బుడమేరు రెండూ ఒకే సారి పొంగాయని దీంతో గతంలో ఎన్నడూ చవి చూడని జల ప్రళయాన్ని ఇప్పుడు విజయవాడ చవి చూసిందని విచారం వ్యక్తం చేశారు.ప్రకాశం బ్యారేజ్‌కు 15 లక్షల క్యూసెక్కులు వచ్చినా తట్టుకునేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంకా బ్యారేజ్ సామర్థ్యం పెంచేందుకు అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీ రంగంలోకి దిగుతోందని శుక్రవారం నుంచి పనుల్లో పాల్గొంటుందని వివరించారు. కృష్ణా నది కరకట్టలు మరింత పటిష్టం చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రెండో రోజు శుక్రవారం కృష్ణా జిల్లా కేసరపల్లిలో పర్యటించారు. బుడమేరు గండ్ల వల్ల పంట నష్టపోయిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని సూచించారు. రైతులకు అండగా ఉంటాం. ప్రధాని మోదీ ఆదేశాలతో వరద విపత్తును పరిశీలించి నష్టాన్ని అంచనా వేసేందుకు, రైతులతో మాట్లాడటానికే ఇక్కడికి వచ్చాను. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా, రైతు పక్షపాతిగా అన్నదాతల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. 8,9 రోజులుగా రైతుల పంట పొలాల్లో నీళ్లు నిలిచి ఉన్నాయి. వరి సహా పలు రకాల పంటలు పూర్తిగా నీట మునిగి రైతులు నష్టపోయారని తెలిపారు.సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ ఈ విపత్తును సీరియస్‌గా తీసుకున్నారని, ఇద్దరూ కూడా రైతులకు అండగా నిలబడతారని, కేంద్ర మంత్రి వెంట మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ పురందేశ్వరి, అధికారులు ఉన్నారు. అనంతరం వారు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

# కర్నాటకలో కోవిడ్ వేళ భారీ అక్రమాలు

**బెంగుళూరు సెప్టెంబర్ 6 :** కర్నాటకలో కోవిడ్ వేళ భారీ అక్రమాలు జరిగినట్లు తేలింది. వందల కోట్లలో నిధుల్ని దుర్వినియోగం చేసినట్లు ఆనాటి ప్రభుత్వంపై ఆరోపణలు వచ్చాయి. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జాన్ మైఖేల్ కున్హా నేతృత్వంలోని కమిటీషన్ ఈ రిపోర్టును రూపొందించింది. ఆగస్టు 31వ తేదీన సుమారు 1722 పేజీలతో కూడిన నివేదికను సీఎం సిద్ధరామయ్యకు అందజేశారు. ఈ నేపథ్యంలో ఆ రిపోర్టును విశ్లేషించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించేందుకు కమిషన్‌కు ఆరు నెలల అదనపు గడువు ఇచ్చారు.చీఫ్ సెక్రటరీ శాలినీ రాజ్నీష్, అడిషనల్ సెక్రటరీ ఎల్కే అతీక్ నేతృత్వంలోని అధికారుల బృందం జస్టిస్ కున్హా ఇచ్చిన నివేదికను స్టడీ చేయనున్నట్లు మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. మరో నెల రోజుల్లోగా నివేదిక ఇచ్చేందుకు ఆ కమిటీకి సమయాన్ని కేటాయించారు.

వందల కోట్లల్లో నిధులను దుర్వినియోగం చేశారని, అనేక ముఖ్యమైన ఫైళ్లు కనిపించడం లేదని, ఎన్ని ఆదేశాలు ఇచ్చినా.. ఆ రిపోర్టులను కున్హా కమిషన్ ముందు ప్రవేశపెట్టలేదని, సీనియర్ల ఆఫీసర్లతో కూడిన కమిటీ అక్రమాలపై అధ్యయనం చేయనున్నట్లు సీఎం సిద్దరామయ్య తెలిపారు.సుమారు 1120 కోట్ల మేర నిధులను దుర్వినియోగం చేసినట్లు జస్టిస్ కున్హా తన నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది. కోవిడ్ సమయంలో మందులు, ఎక్విప్మెంట్ కొనుగోళ్లలో భారీ అక్రమాలు జరిగినట్లు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. జస్టిస్ కున్హా కమిషన్‌ను ఆగస్టు 2023లో ఏర్పాటు చేశారు. కోవిడ్ అక్రమాలు జరిగిన సమయంలో.. కర్నాటకలో బీజేపీ అధికారంలో ఉన్నట్లు తాజా ప్రభుత్వం ఆరోపించింది.

# పరిశ్రమల యూనిట్లకు 8.43 కోట్ల సబ్సిడీ మంజూరు

**- పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి - జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల,బజిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 93 పరిశ్రమల యూనిట్లకు 8.43 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు స్థాపించే ఎంటర్ప్రీనర్స్ కు సంబంధించి పెండింగులో వున్న 8 యూనిట్లను పరిశీలించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

# బీజేపీ మేనిఫెస్టో విడుదల..

2014 తర్వాత పదేళ్ల కాలం గోల్డెన్ పీరియడ్‌గా నిలిచిపోతుందని పేర్కొన్నారు. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేల బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ మేనిఫెస్టోను ఈరోజు (శుక్రవారం) కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా జమ్మూ చేరుకుని పార్టీ తీర్మాన లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370 పునరుద్ధరణను ఆయన తోసిపుచ్చారు. ఆర్టికల్ 370 చరిత్ర అయ్యిందని, అది తిరిగి రాదంటూ ఆయన స్పష్టం చేశారు. జమ్మూ & కాశ్మీర్‌లో తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని.. తీవ్రవాదానికి బాధ్యత వహించేందుకు శ్వేతపత్రం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. "ఒకప్పుడు వేర్పాటువాదం, ఆర్టికల్ 370 నీడలో హురియత్ వంటి సంస్థలు ఉండేవి, వివిధ రాష్ట్ర, జాతీయ నాకులు దానిని అస్థిరపరిచేందుకు ప్రయత్నించాయి. గత ప్రభుత్వాలు బుజ్జగించే విధానాలను అవలంభిస్తూ వచ్చాయి. కానీ, 2014-2024 మధ్య జమ్మూకాశ్మీర్ అభివృద్ధి సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూ కాశ్మీర్ మా పార్టీకి చాలా ముఖ్యమైనదని మీ అందరికీ తెలుసు. ఈ ప్రాంతాన్ని భారత్‌తో అనుసంధానం చేయడానికి మేము చాలా ప్రయత్నాలు చేసాము, జమ్మూ కాశ్మీర్ ఎల్లప్పుడూ భారతదేశంలో భాగమేనని, 2014 వరకు ఇక్కడ వేర్పాటువాదం నీడ ఉందని మా పార్టీ నమ్ముతుంది"అని షా అన్నారు. కాగా, ఆగస్టు 16, 2024 కేంద్ర ఎన్నికల సంఘం జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ను విడుదల చేసింది. మొత్తం మూడు దశల్లో జమ్మూకాశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నది. సెప్టెంబర్ 18 తొలి దశ, 25న రెండో దశ, అక్టోబర్ 1న మూడో దశ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేసింది. జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 90 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని ఈసీ ప్రకటించింది. ఫలితాలను అక్టోబర్ 4న విడుదల చేస్తామని చెప్పింది.

## భారీగా వరద నష్టం.. నిధులు కేటాయించండి

జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు వివరించారు. వరద ప్రభావిత గ్రామాల్లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. రోడ్లు, ఇల్లు, బ్రిడ్జీలు దెబ్బ తిన్నాయని.. తీవ్ర పంట నష్టం జరిగిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతి కుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆమెకు అండగా ఉంటాం

**హైదరాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఓ మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనపై నిందితుడిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబీకులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు.. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ నేతలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి , తలసాని శ్రీనివాస యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జైనూరు ఆదివాసి బిడ్డను నేడు పరామర్శించారు.. బాధిత కుటుంబీకులకు ధైర్యం చెప్పారు.. బాధితురాలకి అన్ని విధాల అండగా ఉండటమే కాకుండా న్యాయం జరిగే వరకూ తాము పోరాటం చేస్తామని బిఆర్ ఎస్ నేతలు హామీ ఇచ్చారు.కాగా, ఈ సందర్భంగా తన తల్లిపై జరిగిన అఘాయిత్యంపై బాధితురాలి కుమారుడు మాట్లాడుతూ, రాఖీ కట్టేందుకు తన తల్లి ఆటోలో వెళ్తుంటే అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి దాడి చేశారని వివరించాడు. హత్యాచార యత్నం చేయడంతో, తన తల్లి ప్రతిఘటించిందని.. దీంతో ఆమెకు గాయాలు అయ్యాయని తెలిపాడు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో హత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయని విమర్శించారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై 1900 లైంగికదాడులు జరిగాయని చెప్పారు. ముఖ్యమంత్రి వద్దే హోం శాఖ ఉన్నప్పటికీ.. ప్రతి రోజూ 2 హత్యలు, 4 మానభంగాలు అన్నట్టుగా పరిస్థితి తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు భద్రత కరువైందన్నారు. బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు.

**కెసిఆర్ పాలనలోనే శాంతిభద్రతలు పటిష్టం..** గత పదేండ్లు తెలంగాణను కేసీఆర్ అద్భుతంగా పరిపాలించారు. శాతిభద్రతలను పటిష్టంగా అమలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారుతున్నదని చెప్పారు. స్మగుల్డ్ వెపన్స్ బయటపడుతున్నా యన్నారు. ఒకప్పుడు బీహార్‌లో ఉండే నాటు తుపాకులు.. తెలంగాణలో రాజ్యమేలుతున్నాయని వివరించారు.కేంద్ర హోంశాఖ జోక్యం చేసుకుని రాష్ట్రంలో రక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. పోలీసులను ప్రభుత్వం పనిచేయనీయట్లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఫేక్ ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని ఆరోపించారు హరీశ్ రావు..

**వరద విపత్తు సాయంలోనూ వైఫల్యమే..** వరద విపత్తు సహాయం అందించడంలో, లా అండ్ ఆర్డర్, రుణమాఫీ, విద్యా వ్యవస్థను నడిపించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. మొత్తానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యారని విమర్శించారు. ఎంత సేపూ ప్రతిపక్షాలను వేధించడం, అక్రమ కేసులు పెట్టడం తప్ప పాలనను గాలికి వదిలేశారన్నారు. మహిళను పరామర్శించడానికి సీఎం రేవంత్‌కు సమయం దొరకడం లేదా అని ప్రశ్నించారు.

**మహిళలకు రక్షణ కరవు..** రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళలపై దాడులు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి కనీసం స్పందించడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో మహిళలకు భద్రత లేదు, భరోసా లేదని విమర్శించారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు




## పీసీపల్లి పోలీస్ స్టేషన్ లో..
# పైసా వసూల్..!

**ప్రతి పనికిఓ రేటు -పీసీపల్లి పోలీస్ స్టేషన్ రూటే సపరేటు**
**కేసులు చేదించడంలో విఫలం -స్టేషన్ లో కీలక పాత్ర పోషిస్తున్న ఓ పోలీసన్న**
**చర్చనీయాంశమవుతున్న పోలీసుల తీరు**

**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 06**

పీసీపల్లి పోలీస్ స్టేషన్ రూటే సపరేటు. పైసా వసూల్. ప్రతి పనికి ఓ రేటు. కేసులు ఛేదించడంలో వైఫల్యం. దొంగతనాలు నిర్మూలించడంలో పోలీసులు నిర్లక్ష్యం. పోలీసులను ఇదేంటి అని పోలీసులను ప్రశ్నిస్తే సామాన్య ప్ర జలపై కౌంటర్ కేసులు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఇప్పటికే చాలా పిర్యాదులు. పోలీసులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పోలీసులతో సామాన్య ప్రజలకు రక్షణ సాధ్యమే నానని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్,ఇసుక మాఫియా గాల్లతో కలిసిపోయి చట్టాన్ని గాలికి వదిలేసి సొంత లాభమే చాలున ట్టుగా తీరు మారింది. ఇసుక మాఫియా తో క్రికెట్ బెట్టింగ్ రాయల్ తో చేతులు కలిపి ఇష్టారాజ్యంగా ప్రకృతి సంపదను దోచుకునే వాళ్లకు అండగా నిలబడి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు ఉన్న ఎస్ఐ లు కూడా ఎవరు ఏమనుకున్నా నా స్టైలే వేరు అన్నట్లుగా నా రూటే సపరేట్ అని మాఫియాలతో చేతులు కలిపి ఇష్టారాజ్యం గా చట్టాన్ని గాలికి వదిలేసి సొంత లాభమే చాలు అన్న ట్లుగా రక్షణ కల్పించమని సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు తిరిగితే నా సంగతి ఏంటి అని సామాన్యుని అడగటం మండలంలో చర్చ జరిగింది. అప్పటికి కొందరు సామాన్య ప్రజలు ఉన్నతాధికారులు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు స్పందించి అప్పటి ఎస్ఐ లపై చర్యలు తీసుకొని వారిని విఆర్ కు తరలించడం కూడా జరిగింది. అంతటితో సమస్య అయిపోయింది అనుకున్నంథలోనే నిన్నటి వరకు ఉన్న ఎస్సై వారికంటే మరీ దారుణంగా ఉన్నది. ఈ ఎస్సై మాకు అవసరమా అని మండల ప్రజలు చర్చించుకున్న పరిస్థితి. మండలంలోని ఓ నాయకుడు మాటలు విన్న ఎస్ఐ ఆ నాయకుడు చెప్పిన విధంగా మాఫియాను బెదిరించి లక్షల లక్షలు దోచుకున్నారు. క్రికెట్ బెట్టింగులు , పేకాట జోరుగా సాగుతున్నాయని చెప్పిన ఆ వైపు కన్నెత్తి చూడరు. మాఫియా నెల నెల ఎస్ఐ కు మామూలు ఇవ్వటమే దీనికి నిదర్శనం. అంతేకాకుండా మండలంలో ఎవరైనా చిన్న చిన్న ఘర్షణలకు పాల్పడి న్యాయం చేయమని స్టేషన్ దాకా వెళ్తే. డబ్బు డిమాండ్ చేసి, ఒకవైపు ఏకపక్ష దూరంలో వ్యవహరించి డబ్బే ప్రామాణికంగా తీసుకొని అవతలి వ్యక్తి పై తమదే తప్పంటూ బెదిరించే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్తున్నారు. మినిమం ఎంక్వైరీ చేయకుండా కావాలని కేసులు బనాయించి ఆ కుటుంబాల్లో చిచ్చులు పెట్టడం విశేషం. ప్రశ్నిస్తే మీదే తప్పు.. అంతా నా ఇష్టం.. ఇక్కడ ఎస్ఐ ను నేనే నన్నేమి చేస్తారు అన్నట్లుగా విరు చుకుపడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కంచె చేనుమేసింది అన్న చందంగా రక్షణ కల్పించాల్సిన పోలీసులే చట్టాన్ని గాలికి వదిలేసి దోచుకుంటున్నారు. పోలీసులు తీరుపై సామాన్య ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్లోని పోలీసు ఒకరు మండలంలోని బడా బాబుల మద్దతుతో ఇష్టారాజ్యంగా ఉద్యోగం పేరుతో సామాన్య ప్రజలను బెదిరించి సొంత లాభం చాలు అన్నట్లుగా తాను దోచుకుంటూ స్టేషన్ కు ఏ ఎస్ఐ వచ్చిన అతనికి కూడా దోచి పెట్టడం ఆనవాయితీ గా మారిందని బాహాటకంగా చెప్పుకుంటున్నారు. ఇకనైనా పోలీస్ స్టేషన్ పనితీరు మారుతుందో లేకపోతే ఇంతకుముందు లాగానే యదావిధిగా కొనసాగుతుందో చూడాలి మరి.

# ప్రజల సమస్యల విషయంలో నిర్లక్ష్యం వద్దు

**సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ**
**గుడ్లూరు రెవిన్యూ కార్యాలయం సందర్శన**
**సిబ్బందితో సమావేశం నిర్వహణ**





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 06**

ప్రజా సమస్యలపై కలసి సమన్వయంతో పనిచేద్దామని, రెవిన్యూ సమస్యల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, తాస్కారం చేయకుండా ఎప్పటికప్పుడు వారి సమస్యలకు పరిష్కారమార్గం చూపాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అన్నారు. కందుకూరు సబ్ కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం సాధారణ తనిఖీలలో భాగంగా గుడ్లూరు రెవిన్యూ కార్యాలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. తొలుత స్థానిక తహశీల్దార్ స్వర్ణతో చర్చించి మండలంలో రెవిన్యూ సమస్యల గురించి తెలుసుకొని , రికార్డులను పరిశీలించారు. అనంతరం రెవిన్యూ కార్యాలయ సిబ్బంది, వి.ఆర్.ఓ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పలు సమస్యల నిమిత్తం మీ వద్దకు వచ్చే ప్రజల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, స్థానిక రాజకీయ నాయకుల వత్తిళ్లకు తలొగ్గవద్దని, అటువంటివి ఎదురైతే తన దృష్టికి కూడా తీసుకువస్తే ఆ సమస్యలకు పరిష్కారం చూపుదామని, అంతేగానీ అక్రమమార్గాలలోకి ప్రవేశించవద్దని రెవిన్యూ సిబ్బందికి ఆమె సూచించారు. పోర్టు ప్రభావిత గ్రామాలలో కొన్ని గ్రామాలకు నష్టపరిహారం అందినదిగానీ, ఇళ్లస్థలాలు ఇప్పటివరకు కేటాయించలేదని కొందరు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఇప్పటికే వారికి స్థలం కేటాయించబడి ఉన్నదని, అది కోర్టులో ఉన్నందున కొంత ఆలస్యం జరిగిందని, ప్రస్తుతం కోర్టులో కూడా స్థలానికి సంబంధించి క్లియరెన్స్ వచ్చినదని, సంబంధిత భూముల యజమానులను సంప్రదించి ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కారమార్గం చూపి త్వరలోనే పోర్టు ప్రభావితులకు స్థలం ఇచ్చే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా ఇసుకకు సంబంధించి ప్రస్తుతం నూతన ఇసుక పాలసీ వచ్చి ఉన్నదని, వారం పది రోజుల్లో అది పూర్తిస్థాయిగా అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అనుమతులు లేకుండా ఇష్ట ప్రకారం ఇసుకను అక్రమ రవాణా చేసినట్లయితే అటువంటి వారి విషయంలో తొలిసారి ట్రాక్టర్కు పదివేలు, లారీ అయితే ఇరవైఐదువేలు జరిమానా విధించడం జరుగుతుందని అంతకుమించి పట్టుబడినట్లైతే నూతన ఇసుక పాలసీ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు



# మట్టి గణపతే మహా గణపతి

**మున్సిపల్ కమిషనర్ అనూష**
**వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ అభినందనీయం -సీఐ వెంకటేశ్వరరావు**
**పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలి -చీదెళ్ల వేణుగోపాల్**









**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

మట్టి గణపతి మహా గణపతి అని ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలనే వాడాలని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ అనూష పేర్కొన్నారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కందుకూరు డివిజన్ వారి ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని చందమామ డైరీ వద్ద ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ అనూష, కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు విచ్చేసి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ పర్యావరణ శ్రేయస్సు కోరి ఇటువంటి మంచి కార్యక్రమం చేయడం చాలా మంచి విషయమని , ప్రతి ఒక్కరూ పర్యావరణ రహిత వినాయకుడిని మట్టి విగ్రహాలని వాడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కందుకూర్ డివిజన్ అధ్యక్షులు చీదెళ్ళ.వేణుగోపాల్ ని అభినందించారు. కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు, ఇటువంటి మంచి కార్యక్రమం చేయటం చాలా అభినందించదగ్గ విషయమని, ప్రతి ఒక్కరూ మండపాల వద్ద వినాయకుని ఏర్పాటు చేసుకున్న వాళ్ల అనుమతులు తీసుకొని శాంతియుతంగా ఓర్పుతో సహనంతో పండుగను జరుపుకోవాలని కందుకూరు పోలీస్ లకు సహకరించాలని విజ్ఞప్తి జేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కందుకూరు డివిజన్ నాయకులను, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు విచ్చేసి ఈ కార్యక్రమం నిర్వహించిన వామ్ నాయకులను, సభ్యులను, అభినందించారు. తదనంతరం ముఖ్య అతిథులకు వినాయక ప్రతిమలను వామ్ అధ్యక్షులు వేణుగోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు వామ్ విభాగ్ అధ్యక్షులు చీదెళ్ళ వేణుగోపాలరావు , వాసవి క్లబ్ నాయకులు చీదెళ్ళ సోమ శేఖర్ , వామ్ సెక్రటరీ నల్లమల్లి ప్రసాద్ , సెల్ వరల్డ్ శ్రీకాంత్ ,19వ వార్డు మాజీ కౌన్సిలర్ పిచ్చయ్య , శివాలయం మాజీ చైర్మన్ చీతిరాల గోపాల్ ,గుర్రం అల్లూరయ్య, గుర్రం వెంకట్రావు , గుర్రం. ఉపేంద్ర మాదాల నరసింహారావు,, సిహెచ్ బాలకృష్ణ మూర్తి, కందగడ్ల వెంకటేశ్వర్లు ,ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క సేవలను అందించారు. చివరగా అతిథులను దృశ్యాలువతో వాం సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రులకు, పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కావలిలో వినాయక సందడి

**పెరిగిన గణనాధుల విగ్రహాల ధరలు - నేటి నుంచి ప్రారంభం**





**కావలి : పెన్ పవర్ సెప్టెంబర్ 06**

పల్లె పట్నం చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఎదురు చూస్తున్న వినాయక చవితి రానే వచ్చింది. నేటి నుండి చవితి ఉత్సవాలు ప్రారంభం కన్నున్నాయి కావలి పట్టణంతో పాటు గ్రామాల్లో భక్తులు మండపాల ఏర్పాటు విగ్రహం కొనుగోళల్లో నిమగ్నమయ్యారు. ఈ యడాది వినాయక చవితి ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు వినాయక పండుగను పురస్కరించుకొని మండపాలు,దేవాలయాలు రూపుదిద్దుకున్నాయి. మండపాల ఏర్పాటులో ఉత్సవ కమిటీలు యువత నిమగ్నమయ్యారు చిన్నల నుంచి పెద్దల వరకు గణేష్ మండపాలను అలంకరించుకునే పనిలో ఉన్నారు నేటి నుంచి భక్తుల పూజలు అందుకునేందుకు గణనాథుడి విగ్రహాలు వివిధ ఆకారంలో సిద్ధముగా ఉంచారు.

**పెరిగిన గణనాధుల విగ్రహాల ధరలు**

ప్రతి ఏడాది గిరాకీ పెరుగుతుంది భక్తులు ఎక్కువ కావడంతో బొమ్మల తయారీదారులు భారీగా ధరలు పెంచుతున్నారు గత ఏడాది తో పోల్చుకుంటే ఈ సారి విగ్రహాల ధరలు ఆకాశాలు అంటుతున్నాయి.

5 అడుగుల ఏత్తు నుంచి 15 అడుగుల ఏత్తు వరకు ఒక్కొక్క విగ్రహం ధర 10 వేల నుడి సుమారు 50 వేల వరకు పలికింది. గత ఏడాదితో పోలిస్తే 30 నుంచి 40% పెరిగాయి వీటిని కొనుగోలు చేసేందుకు భక్తులు భయపడుతున్నారు.

**గణపతి పూజకు ధరల ఘాటు**

వినాయక చవితి పండుగ నేపథ్యంలో కావలి పట్టణంలోని ట్రంకు రోడ్డులోని పలు సెంటర్లు కొనుగోలదారులతో కిటకిటలాడింది గత ఏడాది కంటే ఈ ఏడాది పూజ సామాగ్రి ఉసిరి, మారేడు, నేరేడు ,మామిడి, సీతాఫలం, జామ, తంగేడు, తులసి ,పత్రి, మర్రి, పుష్పం ,పూలు, పండ్లు, రేట్లు అధికంగా ఉన్నాయని చెబుతున్న కొనకూడదారులు.

**గ్రామాలకు తరలిన గణనాథులు**

వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం గణనాథుల విగ్రహాలను విగ్రహ నిర్వహణ కమిటీ వారు కొనుగోలు చేసి గ్రామాలకు తరలించారు. ఈ సందర్భంగా విగ్రహాల తయారు కేంద్రం వద్ద పండుగ వాతావరణం నెలకొంది దీంతో కావలి పట్టణం తో పాటు గ్రామాలకు చెందిన విగ్రహాల కొనుగోలుదారులు అక్కడికి చేరుకొని తాము ముందుగా బుక్ చేసిన విగ్రహాలను ట్రాక్టర్, లారీ, బొలోరో,ఇతర వాహనాల పై ఎక్కించుకొని వాటిని రంగులు చల్లుకుంటూ యువత బాణాసంచా కాలుస్తూ గ్రామాలకు తరలించారు. దీంతో కావలి పట్టణంలో తిరణాల వాతావరణం సంచరించుకుంది.

**ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్తోనే తయారీ పర్యావరణ వేత్తలు ఆందోళన**

పర్యవర్ణానికి పెద్ద ప్రమాదమని తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వాడకం ద్వారా అనేక ఇబ్బందులు వస్తాయని పర్యావరణ వేత్తలు పదే పదే హెచ్చరిస్తున్న మారడం లేదు. ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ ఇతర పర్యావరణానికి కీడు కలిగించే విధంగా రసాయనాలతో తయారు చేసే విగ్రహాల నుండి మనం పీల్చే ప్రాణవాయువు, ఆక్సిజన్, ను కలుషితం చేసే ప్రమాదం ఉందని అలాగే విగ్రహాలను తాకినప్పుడు మరీ ముఖ్యంగా నిమజ్జనం చేసే నదులు, బావులు, చెరువులు, చివరకు సముద్రంతో సహా విశత్రుల్యం అవుతుందన్నారు. చూడడానికి విగ్రహాలు అందంగా ఉన్నప్పటికీ ఇవి పర్యావరణానికి ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. దీనిని వ్యాపార, వినోదం, ఉత్సాహం, పేరుతో చూస్తున్నారే తప్ప ప్రమాదాన్ని పెద్దగా గుర్తించడం లేదని పర్యావరణ వేత్తలంటున్నారు.. ప్రభుత్వం మట్టి విగ్రహాలు తయారీని ప్రోత్సహించడంతోపాటు చట్టం చేయాల్సిన అవసరం ఉంది.



## చిన్నారుల ఒడి అంగన్వాడి బడి

### సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

చిన్నారుల వడి అంగన్వాడి బడి అని సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని చాకలిపాలెం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార లోపం లేని పిల్లలను తయారు చేయడమే అంగన్వాడీ కేంద్ర లక్ష్యమని అన్నారు. అందుకు గర్భవతులు బాలింతలు అంగన్వాడీ కేంద్రాలకు సహకరించాలని కోరారు. చిన్నారులకు పౌష్టికాహారం తో పాటు నాణ్యమైన విద్యను అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్నారని తెలిపారు. కావున చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. చిన్నారుల బరువులు, ఎత్తులను సూపర్వైజర్ పరిశీలించారు. బాల సంజీవని కిట్స్ ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బేబీ ఝాన్సీ, మాధవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషకాహారంతో పాటు నాణ్యమైన విద్య

### సూపర్వైజర్ షకీలా





**కందుకూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ షకీలా తెలిపారు. పట్టణ పరిధిలోని కృష్ణ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భవతులకు బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కరీమ, జరీనా, దివ్యశ్రీ, గర్భవతులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిన చీరాల చిరుత షేక్ నోమేర్

### చైనాలో జరగనున్న ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపిక

### సౌత్ జోన్ పోటీలలో ఆంధ్ర నుండి ప్రాతినిధ్యం




**చీరాల, సెప్టెంబర్ 06,పెన్ పవర్**

రాష్ట్రస్థాయి బ్యాడ్మిం టన్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి చీరాల చిరుత షేక్ నోమేర్ రాష్ట్ర ఛాంపియన్ గా నిలిచారు. ప్రముఖ క్రీడాకారు డు, కోచ్, ప్రస్తుతం మున్సిపల్ కో- ఆప్షన్ మెంబర్ షేక్ హ్యా మయూన్ కబీర్ కుమారుడే, ఈ చీరాల చిరుత షేక్ నోమేర్. ఈనెల మూడో తేది నుండి ఆ రో తేది వరకు, శ్రీకాకుళంలో జరిగిన, రాష్ట్రస్థాయి బ్యాడ్మిం టన్ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీలలో, చీరాలకు చెందిన షేక్ నోమేర్ సింగిల్స్ విభాగం లో, రాష్ట్ర ఛాంపియన్ గా నిలిచాడు. అంతేకాకుండా ఈ నెల 8వ తేది నుండి 11 వ తేది వరకు, రాజమండ్రిలో జరిగే సౌత్ జోన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్ర నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నా డు. అంతేకాకుండా ఈనెల చైనాలో జరుగుతున్న ప్రపంచ జూనియర్ ఛాంపియన్షిప్ కి, భారతదేశం నుండి సింగిల్స్ విభాగంలోనూ, టీం ఛాంపియ న్షిప్ లోనూ పాల్గొంటున్నాడు. తండ్రి కబీర్ ప్రోత్సాహంతో, జి ల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల లో అనేక పతకాలు సాధించిన షేక్ నోమెర్, రాష్ట్ర ఛాంపియన్ గా నిలిచి, చైనాలో జరగనున్న ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపి కవటం పట్ల, ఆయా రంగాల ప్రముఖులు, నోమెర్ కు, కబీర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టి వినాయక ప్రతిమలనే వాడండి

### పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి -కరస్పాండెంట్ రామకృష్ణారావు









**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

మట్టి గణపతే మహాగణపతి అని మట్టి వినాయక ప్రతిమల్ని అందరూ ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని శ్రీ గాయత్రి విద్యాసంస్థలు కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ గాయత్రి ఒలంపియాడ్ స్కూల్లో ముందస్తు వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల చేత మట్టి వినాయక ప్రతిమలను తయారు చేసే విధంగా ప్రోత్సహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కావున పాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే వినాయక విగ్రహాలను కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని అన్నారు. వినాయక చవితి తో విఘ్నాలు తొలగాలని సిరిసంపదలతో అందరూ తులతూగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భరద్వాజ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషా చంద్రిక, హెడ్మాస్టర్ నీలు కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం -సిడిపిఓ శర్మిష్ట





**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 06**

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ శర్మిష్ట అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షంలో భాగంగా సీమంతాలు చిన్నారులకు అన్నప్రాసన చిరు ధాన్యాల ప్రాముఖ్యత రక్తహీనత నివారించుట గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తీసు కోవాలన్నారు. చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని మహిళలు, బాలింతలు రక్తహీనత ఉన్నవారు వీటితోపాటు రాగి పిండి బెల్లం ఖర్జూరం అటుకులు, చిక్కిలు, కోడిగుడ్లు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంగన్వాడీలను బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నది. వారికి సంపూర్ణ ఆహారం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులకు పోషకాహారం బాల్య అభివృద్ధి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటిస్తూ పరిశుభ్రంగా ఉండాలని దోమతెరలు వాడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు, డాక్టర్ మణిదీపిక అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, కార్యకర్తలు కోటేశ్వరి, సుమలత, జ్యోతి,అరుణ, ఆయాలు శిరీష, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ కాలుష్య నివారణ అందరి బాధ్యత

### విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ.

### మట్టి వినాయక విగ్రహాల వినియోగం భావితరాలకు మార్గదర్శకం కావాలి.

### ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాలు కాలుష్య పెంపుదలకు దోహదం.




### అల్లినగరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించాలని కొమరోలు మండలం అల్లినగరం బీట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. కొమరోలు లోని శివాజీ నగర్ లో నివాసం ఉంటున్న లక్ష్మీనారాయణ శుక్రవారం మట్టి విగ్రహాలను కొనుగోలు చేసి ఆ కాలనీ నీ కి చెందిన చిన్నారులకు ఉచితంగా పంపిణీ చేశారు. శనివారం నిర్వహించనున్న వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రతి ఇంటిలో మట్టి వినాయక విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయాలని ఆయన కోరారు. దీనితో వాగులు, వంకలు చెరువులలో కాలుష్య నివారణకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలను నిమజ్జనం చేయటం వల్ల నీరు కాలుష్యమై, అనేక అనర్థాలకు దారితీస్తుందన్నారు.

ఇప్పటికే వాగులు, వంకలు, చెరువులు, నదులలో అనేక వ్యర్థ పదార్థాలను వేస్తూ నీటిని కలుషితం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి విగ్రహాల తయారీ వాడకం బహుళ ప్రచారం కావాలని తద్వారా రాబోవు తరాల వారికి ఇది మార్గదర్శకం కావాలని ఆయన ఆకాంక్షించారు. మట్టి విగ్రహాలను పసుపు, కుంకుమతో పూజించి నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీరు స్వచ్ఛంగా మారుతుందని అంతేగాక మట్టి విగ్రహాల తయారీలో తులసి మొక్కల విత్తనాలను ఉపయోగించడం ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు .మట్టి విగ్రహాల తయారీ నిమజ్జనాలపై ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు విద్యాసంస్థలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టి భాగస్వాములు కాగలిగితే భావితరాలకు ఎంతో ఉపయోగపడ గలదని ఎఫ్ బి ఓ లక్ష్మీనారాయణ వివరించారు.

## పాత్రికేయుల సేవలు మరువలేనివి

### వాసవిక్లబ్స్ సేవలను ప్రపంచమంతా విస్తరణ చేసిన విలేకర్లు

### వాసవి వారోత్సవాలలో ఘనంగా పాత్రికేయ దినోత్సవం -పలువురు పాత్రికేయులకు సత్కారం

**ఒంగోలు, పెన్ పవర్ సెప్టెంబర్ 6**




వైశ్య సామాజిక వర్గ వ్యక్తులు మాత్రమే సభ్యులుగా ఉండే వాసవి క్లబ్స్ కులాలకు మతాలకు అతీతంగా నిర్విరామంగా ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని సామాజిక సేవలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని, 1961 సంవత్సరంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తాచే ప్రారంభమైన వాసవి క్లబ్స్ దేశంలో ఆరు రాష్ట్రాలలో, అంతర్జాతీయ స్థాయిలో పలు దేశాల్లో శాఖలు కలిగి, లక్ష మంది సభ్యులతో నిరంతరం ప్రతి సందర్భాన్ని సేవగా మలచుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాసవిక్లబ్స్ సేవలను ప్రపంచంతో అనుసంధానిస్తున్న పాత్రికేయుల సేవలు అమూల్యం అని వాసవి క్లబ్ ఒంగోలు అధ్యక్షులు నల్లమల్లి బదరి నారాయణ తెలిపారు. వాసవి క్లబ్ ఒంగోలు అధ్యక్షులు నల్లమల్లి బదరి నారాయణ, కెసిజిఎఫ్ యూత్ అధ్యక్షులు కూనల శ్రీనివాసరావు అధ్యక్షతన వాసవి క్లబ్ సేవా సంస్థ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్త 105వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వాసవి వారోత్సవాలలో భాగంగా నగరంలోని గాంధీ రోడ్డు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం పాత్రికేయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రికా రంగంలో లబ్ధప్రతిష్టులైన పాత్రికేయులు మాగంటి శ్రీనివాసమూర్తి, పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ప్రసన్నకుమార్ శర్మ, రాము శర్మ, బాలచెన్నయ్య, చింతం కోటి వీరయ్య, రాధా రమణ గుప్తా జంధ్యం, సీనియర్ కెమారామెన్ బాబులనును క్లబ్స్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అనంతరం బదరి నారాయణ మాట్లాడుతూ వాసవి ఉద్యమం ద్వారా వాసవి క్లబ్ సభ్యులు చేస్తున్న సేవలను ప్రపంచానికి తెలుపుతూ వాసవి క్లబ్ సంస్థ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతున్న పాత్రికేయ మిత్రులను వాసవి వారోత్సవాలలో సన్మానించుకోవడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వాసవి జిల్లా 205 రక్తదాన శిబిరాల ఇంఛార్జ్ జి. బ్రహ్మానందం, పబ్బిశెట్టి వినోద్ కుమార్, దర్శి మనోహర్ చంద్రశేఖర్, తుమ్మపూడి బుచ్చిబాబు, నందకుమార్, కె. పవన్ కుమార్, భూమా శ్రీనివాసులు, గుర్రం కృష్ణ, మిరియాల కృష్ణ, సామి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకి 50,000 ఆర్థిక సహాయం చేసిన మస్తాన్



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

ఇటీవలే భారీ వర్షాలకు విజయవాడ ప్రాంతం వరదలతో రోడ్డును పడ్డ పేద ప్రజలను ఆదుకోవాలని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావుకి శ్రీ జయ నిధి కన్స్ట్రక్షన్స్ అధినేత,కందుకూరు పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ 14 వార్డుకు చెందిన టిడిపి యువ నాయకుడు తలతోటి మస్తాన్ 50 వేల రూపాయల చెక్కుని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులకు సహృదయంతో ఆర్థిక సహాయం అందించిన తలతోటి మస్తాన్ ను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటపూరి శ్రీను, గుమ్మడి మాల్యాద్రి, బూసి మాల్యాద్రి, ఏల్చూరి మాల్యాద్రి, సాదు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సకల దేవతాగణములకు అధిపతి వినాయకుడు

### గిద్దలూరు నియోజకవర్గ ప్రజానీకానికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ముత్తు ముల

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**



సకల దేవతాగణములకు అధిపతి వినాయకుడని, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆది అంతం లేని ఆనందమయ తత్త్వమూర్తిఅని, బుద్ధికి,సిద్ధికి నాధుడని, సకల విఘ్నాలకు అధినాయకుడని, చదువు, జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా,సకల కార్యాలను నెరవేర్చే వరసిద్ధి ప్రదాత వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో, ఆరోగ్యాలుతో జీవించాలని, పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అశోక్ రెడ్డి ఆకాంక్షించారు జమట్టి గణపతి విగ్రహాలునే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 6**

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని లేదంటే చర్యలు తప్పవని ఎస్.ఐ మాధవరావు హెచ్చరించారు.రౌడీ షీటర్లకు ఎస్.ఐ మాధవరావు శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు.రౌడీ షీటర్లు అల్లర్లకు,అలజడులకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు.చెడు ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఎస్.ఐ తెలియచేశారు.రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ స్టేషన్లో సంతకాలు పెడుతూ ఉండాలనీ, బయట ప్రాంతాలకు వెళ్లి సమయంలో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ సంస్కృతి స్కూల్‌లో ముందస్తు గణేష్ చతుర్థి వేడుకలు






**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

గుర్రం వారి పాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్ లో ముందస్తుగా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థిని విద్యార్థులు మట్టి తో వినాయకుని ప్రతిమను తయారు చేసి ,పూజ చేసి వినాయకునికి కుడుములు, పూలు, పండ్లు,పత్రిలు సమర్పించి విఘ్నాలు కలగకుండా, జ్ఞానాన్ని మరియు సంపదలను ఇవ్వాలని వినాయకుని ప్రతిమకు పూజలు చేశారు. అనంతరం వినాయక చవితి విశిష్టతను గురించి ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినాయకుడు, శివుడు, పార్వతీ వేషధారణ లో చూసి సాక్షాత్తు ఆ గణేశుడే దివి నుండి భువికి దిగివచ్చినట్లుగా పిల్లలు అనుభూతిని పొందారు. తదనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ,పిల్లలకు ఉండ్రాళ్ళు, పండ్లు, ఫలహారాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కొంకా చంద్ర శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయ విలువలు బోధించటంలో శ్రీ సంస్కృతి స్కూల్ కృషి చేస్తుందని, పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టిన రోజునే జరుపు కుంటారని, ప్రతి ఒక్కరూ మట్టితో వినాయక ప్రతిమను తయారు చేసుకుని పండుగను జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. చివరగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని కోరుకుంటూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే దివి శివరాం



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

వినాయక చవితి పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి దివి శివరాం కందుకూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని దయతో విఘ్నాల న్ని తొలగి, జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని శివరాం ఆకాంక్షించారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను ఆనందోత్సాహలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శివరాం సూచించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**



రాష్ట్ర ప్రజలందరూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో తెలుగుదేశం – జనసేన – బిజెపి కూటమి ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలనే సంకల్పంతో... రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమానికి... నిరంతరం శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి గణనాథుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, ఎటువంటి విఘ్నాలు లేకుండా ప్రజలందరూ ఆనందంగా జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

## శ్రీఅయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**


వినాయక చవితి పర్వదినం సందర్భంగా కందుకూరు పట్టణంలో కనిగిరి రోడ్డు నందు ఉన్న నలబోతుల మురళి అరటికాయల షాపు వద్ద శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు అని అన్నారు. ఎంత వినాయకుడిని పూజించామని కాదు ఎంత భక్తితో పూజించామని ఆయన అన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు,ఉన్నం వీరా స్వామి,దాసరి శ్రీను,స్వామి, ఆర్యవైశ్య మీడియా ఛైర్మన్ చక్కా వెంకట కేశవరావు, అప్పల మధు, తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నాలన్నీ తొలగిపోవాలి

### ప్రజలంతా సంతోషంగా ఉండాలి -కందుకూరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏ శుభకార్యమైనా ముందు వినాయకుడి పూజతోనే ప్రారంభమవుతుందని, అలాచేస్తే విఘ్నాలు ఏమైనా ఉంటే తొలగిపోతాయన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన నేపథ్యంలో రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారని, ప్రకృతి వైపరీత్యాలు ఏమీ రాకుండా పంటలు బాగా పండాలని, అన్నదాతల ఇళ్లలో సిరులు నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పర్యావరణ హితమైన మట్టి వినాయకులనే పూజించాలన్నారు. పర్యావరణకు హానిచేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన విగ్రహాలను ఏర్పాటుచేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం సమయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను చెరువులు, బావులు, కాలువలలో వేయడం వల్ల నీరు కలుషితమై అనారోగ్యానికి కారణమవుతుందనే విషయాన్ని గమనించాలన్నారు. హిందువులు, ముస్లీంలు అందరూ కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మళ్లీ నగరాన్ని మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు అవిశ్రాంతంగా పనిచేశారని, దుష్టశక్తులు విఘ్నాలు కలిగించేందుకు ప్రయత్నించినా ప్రజలను కాపాడారని ప్రశంసించారు. రాష్ట్రానికి పట్టిన విఘ్నాలన్నింటినీ వినాయకుడు తొలగించాలని కోరుకుంటున్నట్లు ఇంటూరి రాజేష్ తెలిపారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### సీఐ. వెంకటేశ్వరరావు




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని కందుకూరు సిఐ కె. వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పెద్ద బజారుజాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బోణాల చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మొదటి మట్టి విగ్రహాన్ని డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వినాయక చవితి పర్వదిన సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరిలో వినాయక చవితి చేసుకోవాలని సీఐ ఆకాంక్షించారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన బోణాల చక్రవర్తి కుటుంబ సభ్యులను సిఐ అభినందించారు. అంతకుముందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఇస్కాల సురేంద్ర ఆధ్వర్యంలో అల్పాహారంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి సుధీర్,కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్,చక్కా వెంకట కేశవరావు,కాకుమాని ప్రవీణ్ కుమార్, కోట వెంకట నరసింహం,తాతా లక్ష్మీనారాయణ,నల్లమల్లి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజ, ఇస్కాల మధుసూదన్ రావు, ఇన్నమూరి శ్రీను,చీదెండ్ల కృష్ణ,మురారి శెట్టి చిన్ని కృష్ణ,నల్లమల్లి ప్రసాద్,ఇస్కాల సురేంద్ర,పేటేటి కృష్ణ,గుర్రం అల్లూరయ్య, కంకణాల వెంకటేశ్వర్లు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి సూచనతో వరద బాధితులకు సేవా కార్యక్రమం నిర్వహించిన ఆర్యవైశ్యులు





**కందుకూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో కందుకూరు నగర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల సహాయ సహకారంతో విరాళాలు సేకరించి విజయవాడ సింగ్ నగర్ లో వరద బాధితులకు మంచినీళ్ల బాటిల్లు, బిస్కెట్లు, బ్రెడ్లు, దుప్పట్లు, కందువాలు పంపిణీ చేశారు. కందుకూరు నగర ఆర్యవైశ్యులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల మీడియా ఛైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య నాయకులు కోటా కిషోర్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, మురారి శెట్టి వెంకటేష్, బోనాల శ్రీనివాస చక్రవర్తి, కంకణాల వెంకటేశ్వర్లు, చీదెండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

### మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**



కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మీరు చేసే ప్రతి కార్యం ఆ వినాయకుడు ఆశీస్సులతో విజయాలు చేకూరాలని మీరందరూ ఆనందంగా సుఖ సంతోషాలతోటి భోగ భాగ్యాలతోటి ఆయురారోగ్యాలతోటి ఉండాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని మానుగుంట మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

## వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**



ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో వినాయకచవితి పండుగను జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ మీరు చేయదలచుకున్న కార్యక్రమాలలో ఏవిధమైన విఘ్నాలు లేకుండా ఆ విఘ్నేశ్వరుని కటాక్షం అందరిపై ఉండాలని తూమాటి ఆకాంక్షించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికీ తూమాటి మాధవరావు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**



మన మొదటి పూజలన్నీ గణనాథుడికే, విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మీరు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఏకదంతుడి కృపతో మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలి. క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య మీకు చేకూర్చాలి అని అన్నారు. బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ ఇంటూరి నాగేశ్వరరావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలు శాంతి సౌభాగ్యాలతో వెలుగొందాలి

### గణనాథుని అనుగ్రహం ప్రజలందరిపైన వుండాలి

### వినాయక చవితి శుభాకాంక్షలు

### బుర్రా మధుసూదన్ యాదవ్

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6:**



పార్వతీ పరమేశ్వర తనయుడు, గణనాథుడు, వినాయకుని జన్మదినోత్సవం వినాయక చవితి సందర్భంగా కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలను కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తెలియజేశారు. భాద్రపద శుక్లపక్ష చవితి రోజున పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు విజయవంతంగా జరుగుతాయి అని అన్నారు. గణనాథుని ముందుగా పూజించితే ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు ఉండవని అందరూ వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఓం వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ

### ః నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా

### ః ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 6**

విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీసులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. శనివారం వినాయక చవితి సందర్భంగా ప్రజలను, కూటమి నాయకులకు, కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తలపెట్టే ప్రతి కార్యం బొజ్జ గణపయ్య ఆశీర్వాదంతో విజయవంతం కావాలని, పండుగను కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు.



# వినాయక చవితి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి -ఎస్ ఐ బాబురావు

**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని పుల్లల చెరువు ఎస్ ఐ బి. బాబురావు వినాయక చవితి ఉత్సవాల కమిటీలకు, ప్రజలకు సూచించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎస్ ఐ మాట్లాడుతూ పెద్ద శబ్ధాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీసు అనుమతి తీసుకోవాలని ఆయన అన్నారు. హెచ్‌టిటిపిఎస్ గణేష్‌ఉత్సవ్.నెట్‌కు టైప్ చేసిన తరువాత ఒక లింక్ వస్తుందని ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఓటీపీ వస్తుందన్నారు. ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారమ్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ పూర్తిచేసి సబ్‌మిట్ చేయాలన్నారు. అనంతరం పోలీసులు విచారణ జరిపి సింగిల్ విండో పద్ధతి ద్వారా పర్మిషన్ మంజూరవుతుందన్నారు. మండల వ్యాప్తంగా పోలీస్ యాక్టు 30 అమలులో ఉందని, ఎవరైనా ఉల్లంఘిస్తే సెక్షన్ 32 పోలీస్ యాక్టు ప్రకారం కాని లేదా బీఎన్ఎస్ సెక్షన్ 223 ప్రకారం ఆరు నెలల శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా లేదా రెండూ విధించబడతాయన్నారు. నిర్వాహకులు ముందుగా పోలీసు అనుమతి తీసు కోవాలన్నారు. రోడ్డుకు



అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసు కోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే లౌడ్ స్పీకర్లను వినియో గించుకోవాలన్నారు. రాత్రి వేళ మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనానికి సంబంధించిన రూటు మ్యాప్‌ను ముందే




తెలియజేయాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా ఉపయోగించరాదని, డీజే శబ్దాలు, అస్లీల డాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.

# వరద బాధితుల సహాయార్థం నిత్యవసర వస్తువులను పంపించిన మానవత సేవా సంస్థ








**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

సమాజ సేవే ధ్యేయంగా పొదిలిలో ఏర్పాటు చేసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తన సేవలను మరింత విస్తృతపరిచింది తుఫాన్ కారణంగా విజయవాడ ను అతలాకుతలం చేసిన వర్షాల వల్ల ఇబ్బందులు పడుతున్న వరద బాధితుల సహాయార్థం పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భారీగా నిత్యావసర వస్తువులను ఒక వాహనం ద్వారా శుక్రవారం నాడు పొదిలి నుండి తరలించారు పొదిలి ప్రాంతంలో పేదల ఇబ్బందులకు సాయం అందిస్తున్న మానవత సేవా సంస్థ సభ్యులు వరద బాధితుల సహాయార్థం కూడా నిత్యవసర వస్తువులను పంపించడం పట్ల పట్టణ ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# పొదిలిలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించిన మునిసిపల్ కమిషనర్





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పొదిలి పట్టణంలోని పారిశుద్ధంపట్ల నూతన కమిషనర్ బి శ్రీనివాసులు ప్రత్యేక దృష్టి సారించారు ఆయన ఇటీవలే పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు అప్పటివరకు పొదిలి మునిసిపల్ కమిషనర్ గా విధులు నిర్వర్తించిన ఎల్ చంద్రశేఖర రెడ్డి సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు కాగా చంద్రశేఖర్ రెడ్డి పొదిలి మునిసిపల్ కమిషనర్ గా తనదైన శైలిలో పనిచేస్తూ, నగర పంచాయతీ ప్రజలు, పాలకులు, అధికారుల మన్ననలు పొందారు ప్రస్తుతం కమిషనర్ గా విధులు చేపట్టిన శ్రీనివాసులు కూడా పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి, పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తూ శానిటేషన్ ను పరిశీలిస్తున్నారు పారిశుద్ధపు కార్మికుల చేత కమిషనర్ శ్రీనివాసులు దగ్గర ఉంటూ పారిశుద్ధ్య పనులు చేయిస్తూ గత కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వైఖరినే అవలంబిస్తున్నారు కమిషనర్ శ్రీనివాసులు వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు కూడా పారిశుద్ధ పనులను పరిశీలిస్తూ సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు అందిస్తున్నారు ప్రస్తుత కమిషనర్ శ్రీనివాసులు పనితీరును గమనిస్తున్న పట్టణ ప్రజలు పారిశుద్ధపరంగా పొదిలిలో ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పొదిలిలో రసాభాసగా మారిన బిజెపి సమావేశం



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పొదిలిలో శుక్రవారం నాడు జరిగిన మండల బిజెపి సమావేశం రసాభాసగా మారింది బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బి కృష్ణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు అయితే బిజెపి నాయకులు పంది టి మురళి సమావేశంలో మాట్లాడుతూ తరచుగా పార్టీలు మారేవారికి, బిజెపి నాయకులు అందలం ఎక్కిస్తున్నారని ఆక్షేపించారు తరచుగా పార్టీలు మారి వెళ్లే వారికి జిల్లా పదవులు ఇవ్వడం ఏమిటని మురళి సూటిగా ప్రశ్నించారు 40 ఏళ్ల పాటు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వకుండా, పార్టీలు మారేవారికి జిల్లా స్థాయి పదవులు ఇవ్వడం మంచి పద్ధతి కాదని మురళి ఆగ్రహించారు ఇటువంటి విధానాలు పార్టీ అభివృద్ధికి ఆటంకాలుగా మారతాయని, ఈ విషయాన్ని బిజెపి జిల్లా నాయకులు తెలుసుకోవాలని మురళి సూచించారు.

# ఘనంగా పోషక ఆహార మాస ఉత్సవాలు





**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పోషకాహారమాసోత్సవాల సందర్భంగా చెరుకుంపాలెం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ అనురాధ కార్యకర్తలు సుజాత, ప్రతిభ, బీబీజాన్ సరళ ఆ ఏరియా తల్లులు ఏఎన్ఎం రత్నకుమారి ఆశా తిరుపతమ్మ పాల్గొన్నారు.

# పొదిలి లో సర్కిల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన సీఐ వెంకటేశ్వర్లు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పొదిలి పట్టణంలో నిర్మాణంలో ఉన్న పోలీసు సర్కిల్ కార్యాలయ పనులను శుక్రవారం నాడు పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు పరిశీలించారు గతంలో పొదిలిలో పోలీస్ స్టేషన్ గా ఉన్న భవనాన్ని సర్కిల్ కార్యాలయంగా రూపొందించేందుకు అవసరమైన నిర్మాణపు పనులు జరుగుతున్నాయి పొదిలి పోలీసు ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు సర్కిల్ కార్యాలయం నిర్మాణపు పనులపై ప్రత్యేక దృష్టి సారించారు ఆయా పనులను త్వరత గతిన పూర్తి చేసే విధంగా భవన నిర్మాణ కార్మికులకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తూ, మరమత్తు పనులను పర్యవేక్షిస్తున్నారు అక్టోబర్ నెలలో పొదిలి పోలీస్ సర్కిల్ నూతన కార్యాలయం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దామోదర్ చేతుల మీదుగా ప్రారంభించేలా పొదిలి సిఐ వెంకటేశ్వర్లు గట్టి కృషి చేస్తున్నారు.

# గుడ్ టచ్ - బ్యాట్ టచ్ పై అవగాహన..





**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పుల్లల చెరువు మండల కేంద్రము జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోక్సో చట్టం, గుడ్ టచ్– బాడ్ టచ్, బాల్య వివాహాలు పై మైనారిటీ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పుల్లల చెరువు ఎస్ ఐ బాబురావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ బాబురావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పరచడానికి పోక్సో పై చైతన్యం" పేరుతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని ఉపయోగించడంలో చాలా జాగ్రత్తలు తీసుకొని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన రామకృష్ణకు ఘన సన్మానం



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన యూ రామకృష్ణ మోహన్ కు జెల్లీ వారి పుల్లలచేరువు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సత్కరించారు రామకృష్ణ ఉపాధ్యక్షుడుగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ ఎన్నో సామాజిక సేవలను చేసారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్లను ' పెంషన్ల ను తయారు చేస్తూ ఉద్యోగుల మన్ననల పొందారు ఈయన పనిచేసిన ప్రతి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసారు రామకృష్ణ తెలియని ఉపాధ్యాయులు ఇతర శాఖల ఉద్యోగులు లేరు అంటే అతిశయోక్తికాదు ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులు గాఎంపిక చేయటం గర్వ కారణమని ఇంకా ఎన్నో అవార్డులను అందుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకట రంగయ్య ఇతర ఉపాధ్యాయులు ఆకాంక్షించారు ఈ సందర్భంగా రామకృష్ణ మోహన్ ను పూల మాలలతో ధుశాలువా లతో ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని' విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం...పర్యవరణాన్ని కాపాడుదాం





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 6**

విఘ్నాలు తొలగించి అందరికి మంచిచేసే వినాయకుడిని, అందరు భక్తి శ్రద్ధలతో పూజించాలని,పృకృతిని పూజించి ఆరాదించే పృకృతి ప్రేమికులు మట్టితో తయారుచేసిన వినాయకుడిని ప్రతిష్టించాలని,రెయిన్ బో హై స్కూలు చైర్మేన్ ఎంపిపి దొంతకిరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం ముందస్తు వినాయకచవితి పండుగను హైస్కూలులో నిర్వహించారు. ఈ సందర్భంగా విధ్యార్ధిని విధ్యార్ధులతో మట్టితో తయారుచేసిన చిన్నిచిన్ని బొజ్జగణపతి విగ్రహాలను,విధ్యార్దులు కళానైపుణ్యంతో చిత్రించిన చిత్తకళ కుడ్యాలపై పోటిలు నిర్వహించి బహుమతి ప్రధానం చేసారు. ఈ సందర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతు ప్రస్తుతం పృకృతి వైపరిత్యం కారణంగా జరుగుతున్న దుష్పరినామాలు అందరం గమనిస్తున్నామని, భక్తితో పాటు సమాజంలో భాగమైన పృకృతిని కాపాడేందుకు చెట్లను ఏవిధంగా నాటుతామో,అదేవిధంగా మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాలను పూజించి ప్రతిష్టించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విధ్యార్దిని విధ్యార్దులకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిఖిలా కిరణ్ గౌడ్ ,కరస్పాండెంట్ దొంతకిశోర్ గౌడ్ ,ఏఓ కొమ్ము రవికుమార్, చంద్రనాయక్, మురళి,శ్రీకాంత్ , చెన్నయ్య, మున్ని, అరుణా, వినతి తదితరులు పాల్గోన్నారు.

# పొదిలి మునిసిపల్ కమిషనర్ ను కలసిన మానవ హక్కుల సంఘం నాయకులు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులును శుక్రవారం సాయంత్రం మానవ హక్కుల సంఘం మరియు అవినీతి నిరోధక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులును శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు మునిసిపల్ కమిషనర్ ను కలసిన వారిలో మానవ హక్కుల సంఘం మరియు అవినీతి నిరోధక సంఘం మార్కాపురం నియోజకవర్గ చైర్మన్ జి కిషోర్ కుమార్, మహిళా విభాగపు నాయకురాలు వై కిరణ్మయి, ఎస్ మధు కుమార్, ఎన్ బాలస్వామి తదితరులు ఉన్నారు.



# మోటార్ బైక్ ను ఢీ కొట్టింది ప్రయివేట్ ట్రావెల్ బస్

## మోటారు సికిలిస్టుకు తీవ్ర గాయాలు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

గిద్దలూరు మండలం సింగం పల్లె సమీపంలో వాసవి ప్రయివేట్ ట్రావెల్స్ బస్ మోటారు సైకిల్ పై వెళుతున్న వ్యక్తి ని ఢీ కొట్టడంతో మోటారు సికిలిస్టు కు బలమైన గాయాలు తగిలాయి క్షతగాత్రుని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలివచ్చారు పూర్తి వివరాలు తెలియాల్సిఉంది పోలీసులు కేసు నమోదు చేశారు.



# లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పొదిలి పట్టణంలోని లాడ్జిల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించి నా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు శుక్రవారం నాడు పొదిలి పోలీస్ స్టేషన్ లో పొదిలి పట్టణంలోని లాడ్జిల నిర్వాహకులతో సమావేశం జరిపారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లాడ్జిల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు అలా కాకుండా లాడ్జిల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించి నా, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు లాడ్జిల్లో బస చేసే వారి వివరాలను పూర్తిగా రిజిస్టర్ లలో నమోదు చేయాలని, అలాగే లాడ్జిల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఐ వెంకటేశ్వర్లు



సూచించారు సమావేశంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వేమన కూడా పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం మేము సైతం

## విజయవాడ వరద బాధితులకోసం ప్రభుత్వ మోడల్ డిగ్రి కళాశాల విధ్యార్థుల విరాళాల సేకరణ

### తొలిరోజే 37,513 రుపాయల విరాళాల సేకరణ




**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 6**

విజయవాడ నగరంలో పృకృతి విలయతాండవం చేసి జల ప్రళయంతొ ఎందరినో మృత్యువాతకు గురిచేసిన సంఘటన హృదయ విధారకరమని, అనేక మంది ఆకలిప్రేగులతొ అలమటిస్తున్నారని అటువంటి వారిని ఆదోకోవడం మన కర్తవ్యమని ప్రభుత్వ మోడల్ డిగ్రికళాశాల ప్రిన్సిపాల్ జి,శ్రీదర్ నాయుడు అన్నారు.శుక్రవారం విజయవాడ వరద బాధితుల సహాయార్ధం అధ్యాపకులు, విద్యార్ధిని విధ్యార్ధులతొ కలిసిపట్టణంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో తిరుగుతు ప్రజలనుండి, వ్యాపారస్తుల నుండి విరాళాలు అభ్యర్దించారు. పేద,ధనిక తేడా లేకుండా చెల్లాచెదురైన కుటుంభాల పరిస్దితి ధీనంగా ఉందని,వేలమంది కుటుంభాలు తమ సత్ససంభంధాలను వరద కారణంగా తెంచుకుని, ఎవరు ఏ ప్రదేశంలో ఉన్నారోతెలియని పరిస్దితి నెలకొందని అన్నారు.ముఖ్యమంత్రి నేతృత్వంలో సహాయ కార్యక్రమాలు యుద్దప్రాతిపధికన జరుగుతున్నా యని, అన్నార్తులుగా మిగిలిన వారిని ఆదుకునేందుకు మానవత ద్రకృధం అందరు ముందుకు వచ్చి మానవత్వం చాటుకోవాలని పిలుపునిచ్చారు. మొదటిరోజే 37,513 రుపాయల విరాళాలను సేకరించారు. ఈ విరాళాల సేకరణ సోమవారం దాక కొనసాగుతుందని ,ఆపిదప ముఖ్యమంత్రి



సహాయనిధికి అందిస్తామని అన్నారు.మంచి సదుద్దేశంతో ప్రభుత్వ మోడల్ డిగ్రి కళాశాల అధ్యాపకులు ,విధ్యార్ధిని విధ్యార్ధులు విరాళాల సేకరణ చేయడం అభినందనీయమని పట్టణ ప్రజలు అభినందించారు.ఈ కార్య క్రమంలో అధ్యాపకబృంధం ప్రధీప్, తిరుపతయ్య, శ్లీనివాసరావు, పి, రామ కోటయ్య, జి,పుష్పరాజు, డి,సుజాత,కె యస్ వి శ్రీనివాస్ ,ఆర్ , గోపి, ఆర్, విజయనాయక్ ,వెంకటేశ్వరరెడ్డి,జి,బోస్ ,పి,లక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి పొన్నూరు



**పొన్నూరు, పెన్ పవర్ సెప్టెంబర్06**

పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణి చేశారు. ముఖ్యఅతిథిగా పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ముప్పాల రమేష్ బాబు విశిష్ట అతిథిగా జాగర్లమూడి సుధీర్, కర్ర మహేష్, చల్లపల్లి సోమరాజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ పొన్నూరు ప్రజలు అందరూ మట్టి విగ్రహాలని వాడండి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్, సంస్థ సభ్యులు భాస్కర్, గోపి, రామకృష్ణ, శ్రీను, విజయకుమార్, మణి వర్మ, పద్మజ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 06**

మండల ప్రజలకు జెడ్పీటీసీ ఇంటూరి భారతి , హరిబాబు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం మండల ప్రజలకు విజ్ఞనలన్ని తొలగి పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కార్యక్రమం వినాయకుడి పూజతోనే ప్రారంభమవుతుందని, అలాచేస్తే విఘ్నాలు ఏమైనా ఉంటే తొలగిపోతాయన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పంటలు బాగా పండి అన్నదాతల ఇళ్లలో సిరులు నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 06**



కావలి నియోజకవర్గం లోని ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన మొదటి పూజలన్నీ గణనాథుడికే అని విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మీరు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నాను అని ఏకదంతుడి కృపతో మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలి అని క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య మీకు చేకూర్చాలి కోరుతూ బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# గుండ్లకమ్మ ప్రవాహం ఉధృతిగా ఉంది

## నెమలి గుండ్ల రంగనాయక స్వామి దర్శనానికి భక్తులు రావద్దు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

నల్లమల అటవీ ప్రాంతంలో వర్షములు అధికముగా కురుస్తున్నందున, శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానం వద్దగల నెమలిగుండము వద్ద నీటి ఉధృతి అధికముగా యున్నది. పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించి రాచర్ల ఎస్సై , ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు సంబంధించి తురిమెళ్ళ డిప్యూటీ రేంజర్ , రెవెన్యూ డిపార్ట్మెంటుకు సంబంధించి విఆర్ఓ ' దేవస్థానం కార్యనిర్వహణాధికారి, జూనియర్



అసిస్టెంట్, అర్చక స్వాములు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన పిదప నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని భక్తుల యొక్క భద్రత దృష్ట్యా శనివారం రోజున శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దర్శనం నిలిపి వేయుటకు నిర్ణయిం చారు. కావున భక్తులు సదరు విషయాన్ని గమనించి శ్రీ స్వామి వారి దర్శనమునకు వచ్చు భక్తులు వాయిదా వేసుకోనవలసినదిగా రాచర్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. కోటేశ్వరరావు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.రమేష్ కోరారు..

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి : సీఐ ఖాజావలి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 6**

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె ఖాజావలి అన్నారు. సెప్టెంబర్ 14వ తేదిన కనిగిరి కోర్టు నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె భరత్ చంద్ర నేతృత్వంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పలు రకాల పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టిన ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ త్యాగరాజు, పోలీస్ హోమ్ గార్డ్ రమణయ్య, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామెల్ గెర్షోమ్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి

**మర్రిపూడి ఎస్ ఐ రమేష్ బాబు**

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**




వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటు మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మర్రిపూడి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ టి రమేష్ బాబు చెప్పారు శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలు ఆనందోత్సవాల తో జరుపుకోవాలని అన్నారు వినాయక చవితి పండుగను పునస్కరించుకొని ఎటువంటి అల్లర్లు, గొడవలకు పాల్పడరాదని ఆయన సూచించారు అలాకాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించినా, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ రమేష్ బాబు హెచ్చరించారు.

## పర్యావరణ రహితంగా మొక్క వచ్చే మట్టి విగ్రహాల వితరణ చేసిన..అళహరి సుధాకర్



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 06**

సర్వ విఘ్నాలను తొలగించే దైవంగా వినాయకుడు తొలి పూజలు అందుకుంటున్నాడు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత వచ్చిన తొలిపండగ వినాయక చవితి ఈ సందర్భముగా కావలి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో పర్యావరణ పరిరక్షించే విధంగా ప్రకృతి పర్యవేక్షణలో భాగంగా బంకమట్టి విగ్రహాలు వాటిని కుండిలో ఉంచి నిమర్జనము చేస్తే మొక్కమొలిచే విగ్రహాలను కావలి డి.ఎస్.పి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, బిజెపి సినియర్ నాయకులు కందుకూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం,తో కలిసి జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ కావలి పట్టణ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినూత్న రీతిలో జనసేన పార్టీ ఇంచార్జి అళహరి సుధాకర్ నిమర్జనము తరువాత మొక్క మొలిచే విధంగా ఉండే మట్టి గణపతి బొమ్మలను ఉచితంగా పంచడం ఎంతో హర్షనీయము అని కొనియాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేస్తున్న విగ్రహాలు కాలుష్యానికి కారణము అవుతున్నాయి అని కావున ప్రజలు ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె యస్ పి నాయకులు సుధీర్, మస్తాన్, చంటి, రిషికేశ్, వెంకట్ యాదవ్, పవన్, బాబు, పానీ, వీర మహిళలు కొప్పుల లక్ష్మి, మధురి, హెలెన్ లిఖిత, సాహితి మరియు టీడీపీ నాయకులు అమరజీవి రెడ్డి, మాలకొండయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 6**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని, దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## సేవా మూర్తి కి ఘన సన్మానం

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 6**

నిరుపేదలకు ఆపన్న హస్తము అందిస్తూ, వారికి హితోదికంగా సాయపడుతూ సేవా మూర్తిగా పేరుపడ్డ విశ్రాంత ఉపాధ్యాయులు, హబీబుల్లా బేగ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కరీ ముల్లా బేగ్ ను గురుపూజోత్సవ సందర్భంగా గురువారం రాత్రి పొదిలిలో మానవతా సేవా సంస్థ ఘనంగా సన్మానించింది అలాగే కరిముల్లా బేగ్ ను శాలువాతో సత్కరించి, ఉత్తమ సేవా అవార్డు అందజేశారు ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు షేక్ రఫీ, సోమిశెట్టి చిరంజీవి, బెల్లంకొండ విజయలక్ష్మి, షేక్ నూర్జహాన్ బేగం, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి- సీఐ ఖాజావలి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 6**

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె ఖాజావలి అన్నారు. సెప్టెంబర్ 14వ తేదిన కనిగిరి కోర్టు నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె భరత్ చంద్ర నేతృత్వంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పలు రకాల పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టిన ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ త్యాగరాజు, పోలీస్ హోమ్ గార్డ్ రమణయ్య, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్



చైర్మన్ గంధం శ్యామెల్ గెర్షోమ్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి చేయూత



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 6**


వృధ్యాప్యంతో బాధపడుతు ప్రభుత్వం అందించే వృద్ధాప్య పెన్షన్ నిలిచిపోయి ,బాధపడుతున్న 70 ఏళ్ళ వృధ్దురాలికి మేమున్నాం ఆంటు చేయూత అందించారు యస్ యస్ ఆర్ స్వచ్చంధ సంస్థ ప్రతినిధులు.శుక్రవారం వేగినాటికోటయ్యనగర్ లో నివాసముంటున్న 70 ఏళ్ళ బత్తిని రంగమ్మ ఆ కాలనిలోని ఓగుడిని శుబ్రం చేస్తూ జీవనం సాగిస్తుంది.బ్రతుకు భారంగా సరిపడ ఆదాయంలేక బాధపడుతున్న ఆ వృధ్ధురాలి దీనస్దితి తెలుసుకున్న యస్ యస్ ఆర్ సంస్ద,బియ్యం నిత్యవసర వస్తువులను అందించి ఓదార్పుగా నిలిచింది.ఈ సందర్భంగా అధ్యక్షులు కంచి బాలసుబ్రమణ్యం మాట్లాడుతు ప్రతినెల ఒకరికి తమ సంస్థ తరుపున తమ వంతు సహాయం అందిస్తున్నామని,యువకులు కూడా నిరుపేదలకు,ధీనస్దితిలో ఉన్నవారికి సహాయం అందించేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటి చైర్మేన్ సయ్యద్ షాబీర్ హుసేన్ ,సీనియర్ పాత్రికేయులు చేకూరి చంద్రశేఖర్ ,కోటయ్యకాలని విధ్యాకమీటి చైర్మేన్ తెప్పలిచిన్నప్రభుధాస్ ,షేక్ నాసర్ వలి,సుగ్రీవు గిరిధర్ కుమార్ ,నాదేండ్ల నారయణ,తదితరులు పాల్గోన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం...

### బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టి పీ విఠలేశ్వర్...

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 6**

బాపట్ల జిల్లా మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టి పీ విఠలేశ్వర్. ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్ మహాలక్ష్మి చెట్టు కూడలి వద్ద అఖండ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పీ విఠలేశ్వర్. ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ బాపట్ల పట్టణం చీలు రోడ్డు సెంటర్ నందు, అలాగే క్లాక్ టవర్ సెంటర్ రెండు ప్రదేశాల్లో మట్టి గణపతి విగ్రహాలు, వినాయక వ్రతకల్పం (పుస్తకం) పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా ప్రజలకు చేతుల మీదుగా పంపిణీ చేశారు. బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పి టిపి విఠలేశ్వర్, ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. కృత్రిమంగా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారీస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయణాలతో తయారు చేసిన గణపతిని నిమార్జనం చేయడం వలన జలవనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందని, వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనం పై ప్రభావం కలుగుతుందన్నారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం



వంటి హానికర రసాయనాల వలన నీరు కాలుష్యం అవుతుందని, ఆ నీటిని మనం వినియోగించడం ద్వారా ఊపిరితిత్తులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు ఇతర సమస్యలు వస్తాయన్నారు. అందువలన మట్టితో తయారుచేసిన విగ్రహాలను పూజించాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత... పట్టణ సీఐ మహమ్మద్ జానీ. మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి పట్టణ సిఐ మహమ్మద్ జానీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విగ్రహాల తయారీకి సహజ సిద్ధమైన రంగులను, ప్రకృతి తో తయారయ్యే పత్తి , నారా వంటి పదార్థాలను వినియోగించుకోవాలని పర్యావరణ పరిరక్షణ వలన రానున్న భావితరాలకు మంచి వాతావరణం అందజేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, కార్యవర్గ సభ్యులు మామిడి రమేష్, గొర్ల ఆంజనేయ ప్రసాద్, పులిగడ్డ శ్యాంప్రసాద్, కర్పూరపు శ్రీనివాస్, కురువ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేందాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

ఆరోగ్య కేందాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పద్మావతి శుక్రవారంనాడు గిద్దలూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు మెరుగువైన వైద్యం అందిస్తున్నామన్నారు ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్ ద్వారా ప్రతి పల్లెలో అన్ని రకాల వైద్య. పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందిస్తున్నామన్నారు ప్రస్తుతం సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేత్రదాన ప్రతిజ్ఞ పత్రం అందజేసిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

గిద్దలూరు మండలంలోని పొదిలికొండపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదాన ప్రతిజ్ఞ పత్రమును ఆరోగ్య శాఖ సిబ్బంది బెజ్జం సుదర్శన్ రెడ్డికి శుక్రవారం అందజేశారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కంటి యొక్క ప్రాముఖ్యత,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆరోగ్య శాఖ డాక్టర్ బిజ్జం. సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. తదనంతరం పాఠశాల విద్యార్థుల కు కంటి పరీక్ష నిర్వహించి ఎనిమిది మందికి దృష్టిలోపం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామసుబ్బారెడ్డి ఆరోగ్య శాఖ సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదిలి మునిసిపల్ అధికారులను కలసిన డాక్టర్ ఇమాంస



**పొదిలి పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పొదిలి నగర పంచాయతీ కమిషనర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ భూపాల్ రెడ్డిలను శు క్రవారం నాడు తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయా అధికారులను శాలువలు, పూలదండలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ భూపాల్ రెడ్డిలను కలసిన వారిలో ఇమాంస తో పాటు షేక్ మస్తాన్, షబ్బీర్, ఖాసీం, భాష, రెహమాన్ తదితరులు ఉన్నారు.

## సాక్ష మ్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ పై అవగాహన కార్యక్రమం




**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 06**

కావలి పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఆవరణంలో సాక్ష మ్ సంస్థ కావలి డివిజన్ కన్వీనర్ మంగళగిరి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కిల్ డెవలప్మెంట్ పై నెల్లూరు సి ఆర్ సి నుంచి వచ్చిన ప్రతినిధులు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా నెల్లూరు. సీ ఆర్ సి నుంచి వచ్చిన అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ బి రాయప్ప రెడ్డి, రిహాబిలిటేషన్ ఆఫీసర్ కె ప్రవీణ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ టి రాకేష్, మాట్లాడుతూ సాక్ష మ్ సంస్థ వారి పిలుపు మేరకు ఈరోజు కావలి పట్టణంలోని దివ్యాంగుల అందరికీ స్కిల్ డెవలప్ పై సూచనలు సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే దివ్యంగులందరికీ అలిమ్ కో నుంచి దివ్యాంగులకు కావలసిన ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, మొబైల్ ఫోన్స్, ఇంకా అనేక పరికరాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎంతమంది దివ్యాంగులు ఉన్నారో ఒక సర్వే నిర్వహించి వాళ్లకు ఏ ఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకొని వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి స్వయం శక్తితో వాళ్లు పని చేసుకోవడానికి కెనరా బ్యాంకుతో టయ్యప్ ఐ వీళ్ళకి కావలసిన నిధులు సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్ష మ్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు కోరపాటి మాధవరెడ్డి, తిరుపతి స్వామి, మరియమ్మ, భవిత స్కూల్ టీచర్ లక్ష్మి, మమత, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు

# వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

**8 నెలలుగా వేతనాలకు నోచుకోని పారిశుధ్య కార్మికులు**

**రాజకీయ కక్షతో పరిశుద్ధ కార్మికులను కుకింగ్ ఏజెన్సీలను మార్పు చేయటం అనైతికం**

**సిఐటియు పశ్చిమ ప్రకాశం కార్యదర్శి ఆవులయ్య**

**సిఐటియు సహకారంతో పారిశుధ్య కార్మికుల సంఘం ప్రతినిధులు డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**






**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

కొమరోలు మండలంలోని పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని పేర్కొంటూ కొమరోలు మండల పాఠశాలల పారిశుద్ధ కార్మికుల సంఘం ప్రతినిధులు శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం కు వినతి పత్రం అందజేశారు. కొమరోలు మండలంలోని పలు పాఠశాలల్లో దాదాపు 40 మంది పారిశుద్ధ కార్మికులు పనిచేస్తున్నారు. వారు ప్రతి రోజు ఉదయం సాయంత్రం మరుగుదొడ్లను శుభ్రం చేయటం, పాఠశాల ఆవరణ శుభ్రం చేయటం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే వారికి గత ఎనిమిది మాసాలుగా వేతనాలు నిలిపివేశారు. దీనితో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. తమకు చెల్లించవలసిన వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ కొమరోలు మండల పాఠశాలల పారిశుద్ధ్య కార్మికులు, సంఘం ప్రతినిధులు శుక్రవారం ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి అక్కడ డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం కు వినతి పత్రం అందజేశారు. కాగా రాజకీయ కక్షతో కొందరు నాయకులు పారిశుద్ధ్య కార్మికులను, కుకింగ్ ఏజెన్సీలను తొలగిస్తున్నారని ఇది అనైతికమని మండల సిఐటియు నేత సింగరయ్య తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పేదల బకాయిలు వెంటనే చెల్లించాలని పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కుకింగ్ ఏజెన్సీలను కొనసాగించాలని పశ్చిమ ప్రకాశం సిఐటియు కార్యదర్శి ఆవులయ్య డిమాండ్ చేశారు. ఆ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల సంఘం ప్రతినిధులు సిఐటియు నేతలు అంజి, లక్ష్మి, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూజ, నిమజ్జనానికి మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలి

**పర్యావరణ కాలుష్య నివారణకు మట్టి విగ్రహాలు దోహదం**

**ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు**

**మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రదర్శించిన విద్యార్థులు**

**విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పూజకు నిమజ్జనానికి మట్టి విగ్రహాలని వినియోగించాలని కొమరోలు లోని ఎస్ పి ఎన్ ఆర్ ఎం పాఠశాలల కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందు రోజైన ఆరవ తేదీన ఆ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమాలను ఆ పాఠశాల హెడ్మాస్టర్ బివి సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రేవతి, ఉపాధ్యాయులు పర్యవేక్షించగా ,విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారుచేసి ప్రదర్శించారు. వందలాది మట్టి విగ్రహాలతో ప్రదర్శన ఆకర్షణీయంగా మారింది. ఆ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నివారణ అందరి బాధ్యత అని ,అందువల్ల పర్యావరణ కాలుష్య నివారణకు మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించాలన్నారు .వినాయక చవితి పర్వదిన సందర్భంగా విద్యార్థులు మండపాల దగ్గర , ఊరేగింపులు , బాణసంచా కాల్పుల సందర్భంగా ,నిమజ్జన సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు .పెద్దల సహకారంతో మాత్రమే ఊరేగింపులు, విమర్జన కార్యక్రమాలలో పాల్గొనాలని, ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన కోరారు . ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి సుబ్బారెడ్డి ప్రిన్సిపాల్ రేవతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయకుడి మట్టి విగ్రహాల పంపిణీ

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం గిద్దలూరు నియోజకవర్గం దేవాలయాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సీఐ సురేష్, వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించడం అలవాటు చేసుకోవాలని కోరారు. మట్టి విగ్రహాల పంపిణీ చేపట్టిన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వయ కమిటీ అధ్యక్షులు చేరెడ్డి ఎర్రారెడ్డి, ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా సంయోజక్ సూరే వెంకట



కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ సోమయ్య, రామయ్య, పి.వి.సుబ్బారెడ్డి, సూరే నాగేశ్వరరావు, చందు, తదితరులు పాల్గొన్నారు.

## నలంద కాన్సెప్ట్ స్కూల్లో వినాయక చవితి పూజలు



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 06**

కావలి పట్టణంలోని స్థానిక కోపరేటివ్ కాలనీలో నిర్వహిస్తున్న నలంద కాన్సెప్ట్ పాఠశాల నందు శుక్రవారం వినాయక చవితి సందర్భంగా వినాయక పూజలు పిల్లలతో కలిసి ఉపాధ్యాయులు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వినాయక చవితి యొక్క విశిష్టతను గురించి పిల్లలకు వివరించారు. విద్యార్థులు అందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించినారు.

## మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 06**

మన మొదటి పూజలన్నీ గణనాథుడికే.విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మండల ప్రజలు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తూ మండల వైకాపా యువ నాయకులు బద్దెల లక్ష్మణ్ రెడ్డి వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు. ఏకదంతుడి కృపతో అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని, క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య చేకూర్చాలన్నారు. బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలన్నారు.

## డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ను కలసిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 6**

గిద్దలూరు గవర్నమెంట్ హాస్పిటల్స్ పరిశీలనకు వచ్చిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ పద్మావతి నీ గిద్దలూరు అర్బన్ హెల్త్ సెంటర్ నంద్యాల రోడ్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువా తో సన్మానించడం జరిగింది.వారికి హాస్పిటల్స్ లో సీజనల్ వ్యాధులు ఎక్కువ వున్నాయి కనుక మందుల కొరత లేకుండా చూడాలని, ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా వెనకబాటు తో బయట మందులు కొనుగోలు తో ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు. డిప్యూటీ డీఎం హెచ్ ఓ సానుకూలంగా స్పంఅందించారని తెలిపారు,అంతే కాకుండా ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేస్తామన్నారు.స్థానిక ఎన్డీఏ కూటమి ఎం ఎల్ ఏ అశోక్ రెడ్డి ఈ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా ఓ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రము, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, పట్టణ బి జె వై ఏం అధ్యక్షులు అల పాటి సాయి చరణ్,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బి జె వై ఏం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# సీఎం చంద్రబాబు చొరవతోనే వేగంగా కేంద్రం సాయం

### సీఎం ఆదేశాల మేరకు ఆఖరి బాధితుడికి కూడా సహాయం చేరేలా చూస్తున్నాం: ప్రత్తిపాటి

### విజయవాడలో సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి పుల్లారావు







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబరు 06**

సీఎం చంద్రబాబు చొరవ, ప్రయత్నంతోనే శరవేగంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం అందుతోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారా వు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానిదే ఈ ఘనత అని స్పష్టం చేశారు. విజయవాడ వరద విలయం జరిగిన మొదటిరోజు నుంచి ముఖ్యమంత్రి కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సాయాన్ని తీసుకుంటున్నారని, ఇప్పుడు స్వల్ప వ్యవధిలోనే కేంద్రమంత్రులు పర్యటించడం, కేంద్రం ఆర్థికసాయం కూడా ప్రకటించడం అన్నీ మరొకరికి సాధ్యమయ్యేవే కావన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ పరిధిలో 4వ రోజూ ఆయన వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇస్తూ బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల్ని పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సితార జంక్షన్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, దాశరథి వీధి, మిల్క్ ఫ్యాక్టరీ రోడ్డు, తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల బాధితులకు ఆహారం, నీళ్లు అందేలా దిశానిర్దేశం చేస్తూ ముందుకు సాగారు. ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై తిరుగుతూ బాధితుల నుంచి సమస్యలు, అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. వరద బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాధితుల నుంచి అందుతున్న ఫిర్యాదులు ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు అందేలా చూస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారని.. సహాయ చర్యల్లో అలసత్వం వహిస్తే ఎవర్నీ ఉపేక్షించవద్దనీ చెప్పారన్నారు. అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటనపై మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి దేశంలో అత్యంత సీనియర్ నేతగా ఉన్న చంద్రబాబు సమకాలీకులు ఆయన్నారు. వీరిద్దరూ ఈరోజు దేశంలో అనుభవజ్ఞులైన నేతలని, శివరాజ్‌సింగ్ చౌహాన్ 3సార్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉంటే, ఇక్కడేమో చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఆ అనుభవం మొత్తాన్ని కష్టాల్లో ఉన్న ప్రజల కోసమే వెచ్చిస్తున్నారని, క్షణం తీరికలేకుండా నిద్రహారాలు మానేసి కలెక్టరేట్‌లో బస్సులోనే ఉంటూ పేద ప్రజల గురించి ఆలోచిస్తున్నారన్నారు. విపక్ష జగన్‌రెడ్డి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా సాక్షి పత్రిక, ఛానెల్ ద్వారా దుష్ప్రచారం, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. విమర్శించడానికే సాక్షి పత్రిక, ఛానెల్ పెట్టుకున్నట్లు కనబడుతోంది తప్ప వాస్తవాలు ప్రచురించడం లేదన్నారు. కానీ జగన్‌రెడ్డి, ఆ పార్టీలో ఉండే ఒకరిద్దరు విమర్శలు చేస్తున్నారు తప్ప ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారన్న ప్రత్తిపాటి ప్రజలే తమకు అన్ని సేవలు అందుతున్నాయని చెబుతున్నా రన్నారు. జరిగిన నష్టంపై ఆదుకోవాలనే వారు అడుగుతున్నారని, ఆ దిశగా కూడా చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. బీమా కంపెనీల ద్వారా, ప్రభుత్వపరంగా ఎలా వీలైతే అలా ఆర్థిక సాయం చేయాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. దాతలూ స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారని, ఏదొక విధంగా సహాయపడాలనే ఆలోచన ప్రతిఒక్కరిలో కలుగుతుందన్నారు. జగన్ రెడ్డి వారి చూసైనా కాస్త బుద్ధి మార్చుకుంటే మేలని హితవు పలికారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఆయన వెంట నరసర రావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళా సేకరణ



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 06**

సిపిఎం చిలకలూరిపేట పట్టణ కమిటీ ఆ ధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో వరద ముంపు నకు గురై సర్వం కోల్పోయిన వరద బాధి తులకు సహాయార్థం విరాళాలు వసూలు చేశారు. పండరీపురం సిపీఎం కార్యాలయం నుంచి ఎన్.ఆర్.టి. సెంటర్ మీదుగా చౌత్ర సెంటర్,గడియా ర స్తంభం మీదుగా కళా మందిర్ సెంటర్ వరకు ప్రతి వ్యాపారస్తులు, టి కొట్లను,ప్రజలను విరాలు సేకరణ ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, సాతులూరి బాబు, పి.పద్మ, దుర్గాబాయ్,ఆంజనేయులు,నాగేశ్వరరావు,రాజు,పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు శాంతినిలయం, ప్రార్ధనా శక్తి సాయం














**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 06**

గత కొన్ని రోజులుగా విజయవాడలో ఇబ్బందులు పడుతున్న వరద బాధిత కుటుంబాలకు సహాయం నిమిత్తం గురువారం 5 వ తారీఖు స్థానిక; పురుషత్తమపట్నం దివ్య శాంతి నిలయం మరియు ప్రార్ధనాశక్తి మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి; ద్వారా; 12,000 వాటర్ బాటిల్స్, పులిహోర, బిస్కెట్స్, బ్రెడ్, పాలు, క్యాండిల్స్; పంపిణీ చేసిన్నట్టు శాంతినిలయం అధ్యక్షుడు బ్రదర్ నందమూరి క్రిస్టర్ తెలియజేసారు. శాంతినిలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాంతినిలయం యూత్ సభ్యులు మరియు; క్రాస్ గాస్పెల్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు బ్రదర్ తెలగతోటి రత్నకుమార్, యూత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతినిలయం అధినేత బ్రదర్ నందమూరి క్రిస్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ప్రార్ధనా శక్తి అధినేత శ్రీ చిక్కం ఇస్సాకు కృతజ్ఞతలు తెలియయజేశారు. ఈ కార్యక్రమంలో రాఫా అఖిల్ ఆడమ్స్, బ్రదర్ జె. చక్రవర్తి, బ్రదర్ జోసెఫ్, బ్రదర్ టి. రత్నకుమార్, మరియు విజయవాడ పాస్టర్లు దానియేలు, లూథర్ పాల్, ఎలీషా పాల్గొని సహాయాన్ని పంపిణీ చేశారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన చెంచురత్నం యాదవ్

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి సెప్టెంబర్ 6**



శ్రీ కాళహస్తి తాలుకా ఎపిఎన్జిఓఓ అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ ప్రజలకు,అధికారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని అ గణనాథుని ఆశీస్సులు మీపై ఉండాలని చెంచురత్నం యాదవ్ ఆకాంక్షించారు.

## వాతావరణం మార్పు వలన అంటూ వ్యాధులు పెరిగే అవకాశం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 6**

మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం. యగ్నిక్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద దోర్నాల అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాలలో నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ మరియు అబెట్ ఆయిల్ ను వేయటం జరిగినది. ఈ సదర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వాతావరణం మార్పు వలన అంటూ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చి న నీటిని త్రాగవలేను అని దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని.జ్వరము ఉన్నచో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రము నాకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకొని డాక్టర్ గారి సలహా మేరకు మందులు వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.యన్ పి.సూర్య కుమారి,సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్.రమేష్ బాబు, యం.యల్.హెచ్.పి యన్.సౌజన్య, హెల్త్ అసిస్టెంట్ ఏ.భరత్ భూషణ్, ఏ.యన్.యం కే.నాగలక్ష్మి,ఆశా కార్యకర్తలు వై. రాణీ,పి.రానెమ్మ,కే.పి. బాలనాగమ్మ,కే. ప్రావిన్య లు పాల్గొన్నారు.

## దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ లక్ష్మీ సిటీజి యంత్ర బహుకరణ

**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్: 6**

మన దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ సమయంలో శిశువుల జీవితాన్ని కాపాడేందుకు సిటిజి యంత్రాన్ని మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తన సొంత నిధులతో సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి లో వైరల్ జరాలు కాన్పులకు అవసరమైన వసతులపై ఆమె స్వయంగా పరిశీలించి డెలివరీ సమయంలో శిశువుల ప్రాణాలు రక్షించే సి టి జి మిషన్ ను ఆమె సొంత ఖర్చుతో సమకూరుస్తానని డాక్టర్ లక్ష్మీ తెలిపారు . ఇచ్చిన మాట ప్రకారం సిటి జిమెషిన్ ను కొనుగోలు చేసినట్లు త్వరలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాబబ సుమన్ కి అందజేయడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ ప్రకటించారు.





## చవితి మండపాల్లో ప్రతిష్ఠించే 100 విఘ్నేశ్వర విగ్రహాలు సిద్ధం...

**బహుకరించనున్న టీడీపీ యువనేత సింగ్ అజిత్ కుమార్**

**రెండేళ్లుగా వందలాది వినాయక విగ్రహాల బహుకరణ**




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబరు 06:**

వినాయకచవితి... హిందూ సాంప్రదాయంలో ముఖ్యమైన పండుగ అందునా తెలుగువారికి ఆనందకరమైన పండుగ. యువకులకు పిల్లలకు ఆహ్లాదకరమైన పండుగ. ఎన్ని అడ్డంకులు వచ్చినా తాము తలపెట్టిన పనులు విఘ్నాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగాలని ఆ విఘ్నేశ్వరుని భక్తితో వేడుకునే పండుగ. అటువంటి పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు, యువకులకు వినాయకుల ప్రతిమలను చవితి మండపాల్లో ప్రతష్టించేందుకు బహుకరించటానికి టీడీపీ యువనేత సింగ్ అజిత్ కుమార్ సమాయుత్తమౌతారు. ప్రతి ఏడాది వందలాది చవితి పందిళ్లలో అజిత్ కుమార్ అందజేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు పూజలందుకుంటాయి.

**గణేష్ ఉత్సహ కమిటీ యువకులకు చేయూత...**

జై బోలో గణేష్ మహారాజ్‌కీ.. జై! అని అంటూ చవితి పందిళ్లలో విగ్రహాలు ప్రతిష్టించటానికి యువకులు ఎక్కువగా ఆసక్తి చూపుతుంటారు. తమ పరిధిలోని వారి వద్ద చందాలు వసూలూ చేసి చవితి పందిళ్ల వేయడం వరకు ఒక ఎత్తైతే వేలాది రూపాయలు వెచ్చించి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం మరోక ఎత్తు. యువతో ఉన్న భక్తి భావాన్ని గమనించిన సింగ్ అజిత్‌కుమర్ గణేష్ ఉత్సవాలు వాడవాడలా ప్రతి ఏడాది నిర్వహించాలన్న సంకల్పించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి వివిధ ఆకృతుల్లో ఉన్న విగ్రహాలను వందలాదిగా కొనుగోలు చేస్తారు. వాటిని చవితి పందిళ్లలో ప్రతిష్టించటానికి గణేష ఉత్సవ కమిటీ అందజేస్తుంటారు. ఈ ఏడాది కూడా వివిధ గ్రామాలు, వివిధ వార్డులకు చెందిన ఉత్సహ కమిటీలకు అందజేయటానికి సుమారు 100 విగ్రహాలను అజిత్ కుమార్ కొనుగోలు చేశారు. శుక్రవారం సాయంత్రం ఎన్ఆర్‌టీ రోడ్లులో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో అజిత్ కుమార్ సహకారంతో అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్న నున్నారు. రెండేళ్లుగా లక్షలు వెచ్చించి, వందలాది వినాయక విగ్రహాల బహుకరణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పార్టీ నేతలు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

## బైక్ దొంగలను అరెస్ట్ చేసిన అర్బన్ పోలీసులు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబరు 06**

పట్టణ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు ది. 06.09.2024వ తేదీన ఉదయం 05.00 గంటల స్థానిక ఏ ఏం జి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో. చిలకలూరిపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ముద్దాయిలైన 1. కత్తి శివ, 2, తన్నీరు ఉమాశంకర్, 3. ఒంటిపులి నరేంద్ర బాబు లను చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ పర్యవేక్షణలో ఎస్ ఐ ,డి చెన్నకేశవులు వారి సిబ్బందితో కలిసి, పట్టణ పరిధిలోని ఏ ఏంజి చెక్ పోస్ట్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి 08 మోటర్ సైకిళ్ళు రికవరీ చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరిగింది.

**ముద్దాయిలు దొంగిలించిన మోటార్ సైకిల్ వివరాలు:**

1. ముగ్గురు కలసి ది 16.07.2024వ తేదిన రాత్రి సమయంలో బ్రాడిపేట 4/5 లైనులో ఉన్న మహమ్మద్ ఖాన్ బంగారపు షాపు ముందు సుజికి యాక్సెస్ మోటార్ సైకిల్ కి తాళం ఉండటం చూసి దొంగతనం చేసినారు.

2. ముగ్గురు కలసి ది 03.08.2024వ తేదిన మద్యాహ్నాం సమయంలో యడ్లపాడు గ్రామంలో గల శ్రీనివాస హోటల్ ముందు ఉన్న స్కూటీ ని మారు తాళంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసినారు.

3. ముగ్గురు కలసి ది 28.08.2024 వ తేదిన సాయంత్రం సమయంలో చిలకలూరిపేట మండలం, బొప్పూడి అంజినేయ స్వామి గుడి దగ్గర గల అమృత డాబా ముందు హోండా యాక్టివా మోటార్ సైకిల్ కి మారు తాళంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసినారు.

4. ముగ్గురు కలసి ది 31.08.2024వ తేదిన ఉదయం సమయంలో చిలకలూరిపేట పట్టణం, పురుషోత్తమపట్నం అడ్డురోడ్డు నందు గల కళ్యాణ్ హోటల్ ముందు యాక్టివా మోటార్ సైకిల్ ని మారు తాళంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసినారు.

5. ముగ్గురు కలసి ది 31.08.2024వ తేదిన సాయంత్రం సమయంలో కూరగాయల మార్కెట్ లో సుజీకి యాక్సిస్ మోటార్ సైకిల్ ని మారు తాళంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసినారు.

6. ముగ్గురు కలసి, ది 01.09.2024వ తేదిన ఉదయం సమయంలో కొమ్మినేని వీరశంకర రావు హాస్పిటల్ ముందు ఉన్న హోండా యాక్టివా మోటార్ సైకిల్ ని మారు తాళంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసినారు.

7. ముగ్గురు కలసి ది 01.09.2024వ తేదిన సాయంత్రం సమయంలో చిలకలూరిపేట పట్టణం,ఎన్ ఆర్ టి సెంటర్ నందు గల సామ్రాట్ హోటల్ ముందు యాక్సిస్ 125 మోటార్ సైకిల్ ని మారు తాళంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసినారు.

8. ముగ్గురు కలసి ది 03.09.2024వ తేదిన ఉదయం సమయంలో నాదెండ్ల మండలం, గణపవరం గ్రామ జాతీయ రహదారి-16 సెంటర్ నందు ఒక టీ షాపు ముందు ఉన్న సుజుకి యాక్సిస్ మోటార్ సైకిల్ ని మారు తాళంతో స్టార్ట్ చేసి దొంగతనం చేసినారు. పై ముగ్గురు దొంగతనం చేసిన మోటార్ సైకిల్ లను వేలూరు రోడ్డు నుండి రూత్ డైకమేన్ కాలనీ వెళ్ళు దారి మద్యలో ఉన్న ముళ్ళపొదలలో పెట్టి, వాటిలో ఒక మూడు బైక్ లను ది. 06.09.2024వ తేదీన అమ్మదామని వెళు తుండగా వాహన తనిఖిలో ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 08 మోటార్ సైకిల్ లను రికవరీ చేయడం జరిగింది.పట్టు బడిన ముగ్గురు బైకు దొంగతనాలకు పాల్పడుతున్నారు వీరిలో ఇద్దరిది చిలకలూరిపేట పట్టణం కాగా మూడోవ వ్యక్తి అయినా ఒంటి పులి నరేంద్ర ది పేదనంది పాడు గ్రామం ఐతే కొన్నాళ్లుగా ఇక్కడే ఉంటున్నాడని పోలీసు అధికారులు తెలిపారు.

## శ్రీ కాళహస్తి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి


**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి. సెప్టెంబర్ 06**



మన మొదటి పూజలన్నీ గణనాథుడికే. విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మండల ప్రజలు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తూ శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఏకదంతుడి కృపతో నియోజకవర్గ ప్రజలు, కుటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారుల అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని, క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య చేకూర్చాలన్నారు. బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని మనసారా కోరుకున్నారు.

## వినాయక చవితి పండగ శుభాకాంక్షలు

**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 06**



మండల ప్రజలకు ప్రజలకు ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్ వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆ గణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని ,ఆయన ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని గణనాధుణ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## శ్రొట్టంబేడు మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు. గాలి మురళి నాయుడు

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి. సెప్టెంబర్ 06**



మన మొదటి పూజలన్నీ గణనాథుడికే. విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మండల ప్రజలు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తూ తొట్టంబేడు మండల తెదేపా అధ్యక్షుడు గాలి మురళి నాయుడు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఏకదంతుడి కృపతో నియోజకవర్గ ప్రజలు, కుటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారుల అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని, క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య చేకూర్చాలన్నారు. బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలన్నారు.

## పర్యావరణ పరిరక్షణ యే లక్ష్యంగా మట్టి వినాయకుని

**విగ్రహాల పంపిణీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ**

**13వందల మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ**



**చీరాల, సెప్టెంబర్ 06 పెన్ పవర్**

పర్యావరణ పరిరక్షణ యే లక్ష్యంగా, మట్టి వినాయ కుని విగ్రహాలను పంపిణీ చేశా మని, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామ కృష్ణ అన్నారు. చీరాల ఎన్.ఆ ర్.అండ్ పి.యం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో, పర్యావరణాన్ని కాపా డుదాం,మట్టి వినాయకుని పూ జిద్దాం, అనే ముఖ్య ఉద్దేశ్యం తో, కస్తూరిబా బాలికోన్నత పా ఠశాల సెంటర్లోని, మహాలక్ష్మి అమ్మ వారి చెట్టు వద్ద, పద మూడు వందల మట్టి వినాయ క విగ్రహాలను ఉచితంగా పం పిణీ చేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్య క్షులు పోలుదాసు రామకృష్ణ, సెక్రెటరీ చారుగుళ్ళ గురుప్రసా ద్, అమరా సత్యనారాయణ, కూనిశెట్టి శ్రీనివాసరావు, గుద్దం టి.రమేష్ బాబు, గొడవర్తి సు ధా, పామర్తి వెంకట రమణా రావు, రవి, భాస్కర్, బుర్ల వెం కటేశ్వర్లు, పాండురంగారావు, ఆంజనేయస్వామి, మారుతి, సుబ్బారావు, వాకింగ్ అసోసి యేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్త

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 6**



దొంగతనం చేసిన ఫోన్ నుండి ప్రజల డబ్బులని కాజేస్తూ సైబర్ నేరగాళ్ళు దొరక్కుండా ఉండటం కోసం సాధారణ ప్రజలను ఎలా ఇరికిస్తున్నారో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్మీడియా ద్వారా ప్రజలకి వివరించారు. పాయింట్, మీసేవ,మనీ ట్రాన్స్ఫర్,షాప్ వద్దకి వెళ్లి, నా ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది, మా ఫ్రెండ్ బంధువు మీకు ఫోన్ పే,గూగుల్ పే ద్వారా డబ్బులు పంపిస్తారు,నాకు డబ్బులు ఇవ్వండి అని మాయ మాటలు చెప్పి, దొంగతనం చేసిన ఫోన్ నుండి ఫోన్ పే,గూగుల్ పే ద్వార డబ్బులు ట్రాన్స్ఫర్ చేపిస్తారు.షాప్ వాళ్ళు కూడా కమిషన్ వస్తుంది అని వాళ్ళ ఐ డి ప్రూఫ్ ఏమి తీసుకోకుండా డబ్బులు ఇస్తున్నారు. తరువాత డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి సైబర్ క్రైమ్ లో కంప్లినంట్ చేయడం తో డబ్బులు పడ్డ అకౌంట్ ని సైబర్ క్రైమ్ డిపార్టుమెంటు వాళ్ళు బ్లాక్ చేస్తున్నారు"అని ఎస్పీ తెలిపారు.ప్రజలు/వ్యాపారస్తులు ఈ తరహా మోసలబారిన పడకుండా ఎస్పీ ఈ క్రింది సూచనలు తెలిపారు. బ్యాంకింగ్ సర్వీస్ ఉన్న పాయింట్స్ ఉండి ఆన్లైన్ లో డబ్బులు తీసుకుంటూ, క్యాష్ ఇచ్చే వాళ్ళు నుండి ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఎస్పీ తెలిపారు.

# చిరస్మరణీయుడు పాలపర్తి

**అందరివాడుగా ప్రజల మనసు గెలుచుకున్న పాలపర్తి**

**నిబద్ధతతోనే అంచలంచెలుగా ఎదిగిన డేవిడ్ రాజు**

**పలువురు ప్రముఖులు నివాళులు**

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 6**







ప్రజాజీవితంలో ఉన్న ప్రజాప్రతినిధులు నిజాయితీ నిబద్ధతతో పనిచేస్తే ప్రజల మనసులో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని అదే కోవలో పాలపర్తి డేవిడ్ రాజు నిలిచారని మాజీ ఎంపీ సీనియర్ నాయకులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు.శుక్రవారం నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామంలో జరిగిన మాజీ శాసనసభ్యులు మరియు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పాలపర్తి డేవిడ్ రాజు సంస్మరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ రాజకీయాలలో అజాతశత్రువుగా డేవిడ్ రాజు ఉన్నారని అంచెలంచెలుగా ఎదిగి 40 ఏళ్ల రాజకీయ జీవితాన్ని కొనసాగించిన ఆయనను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని,ఆయన కొనియాడారు . నాగులప్పలపాడు మండలంలో తిమ్మసముద్రం నుండి తాను ఎమ్మెల్యేగా డేవిడ్ రాజు మట్టి గుంట నుండి ఎమ్మెల్యేగా పనిచేశామని ఇరువురం ఒకే మండలం వాసులమనీ గుర్తు చేసుకున్నారు దీంతో పాటుగా తాను జిల్లాటీడీపీ పార్టీ అధ్యక్షులుగా డేవిడ్ రాజు ప్రధాన కార్యదర్శిగా ఉన్న రోజుల నుండి చివరి రోజులు వరకు కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. తన మరణం చాలా బాధాకరమని అయినప్పటికీ తాను చేసిన ప్రజాసేవ చిరస్మరణీయంగా ఉంటుందన్నారు.మాజీ కేంద్రమంత్రి జె.డి.శీలం మాట్లాడుతూ ప్రజాసేవ చేసిన డేవిడ్ రాజు మృతికి చింతిస్తున్నామని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని ఆయన తెలియజేశారు.మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ కుగ్రామంలో జన్మించిన పాలపర్తి డేవిడ్ రాజు ఉన్నత విద్యనభ్యనించి నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో ప్రారంభించిన తెలుగుదేశం పార్టీలోమొట్ట మొదటి మండల పరిషత్ అధ్యక్షులుగా తన జీవితాన్ని ప్రారంభించి జిల్లా పరిషత్ చైర్మన్ గా, సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలలో ఎమ్మెల్యేగా పనిచేసి జిల్లా, రాష్ట్రపదవులను ఎన్నో అధిరోహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.డేవిడ్ రాజు మండల పరిషత్ అధ్యక్షులుగా, తాను ఉపాధ్యక్షులుగా నాగులుప్పలపాడు మండలంలో పనిచేసిన నాటినుండి నేటి వరకు వారి కుటుంబానికి మాకు ఉన్న సాన్నిహిత్యం ఎనలేనిదని గుర్తు చేసుకున్నారు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.తిరువూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేస్వామి దాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉమ్మడి రాష్ట్రంలో ఇరువురం కలిసి పనిచేశామని నిరంతరం ప్రజాసేవ చేయాలనే తపనతోనే ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు.మాజీ ఎమ్మెల్యే కసుకుర్తిఆదెన్న మాట్లాడుతూ రాజకీయాలలో ఒక రోల్ మోడల్ గా 40 ఏళ్లు ప్రజాసేవలో ఉండటం ఎంతో అదృష్టం అది డేవిడ్ రాజు కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ రంగారావు, టిడిపి నేతలు అడకా స్వాములు, సుబ్బారావు,గుమ్మడి సాయిబాబా, మన్నం.ప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బొంత దేవదాస్,ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, తొరటి ఆనంద్ మాదిగ, మాజీ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ కొలకలూరి.విజయ్ కుమార్, మండల జేసిఎస్ కన్వీనర్ కుమ్మరి సుధాకర్, గద్దె .త్యాగరాజు,ఎం ఎస్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బత్తుల ప్రసన్న, అన్నంగి వినోద్, ,పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజా సంఘాలు ,ఎమ్మార్పీఎస్ నేతలు పెద్ద సంఖ్యలో సంస్కరణ సభలో పాల్గొని డేవిడ్ రాజు చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జి పాలపర్తి విజేష్ రాజ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం నియోజకవర్గల నుండి పెద్ద సంఖ్యలో పలువురు నేతలుతో పాటుగా జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం ,కాంగ్రెస్, వైసిపి నేతలు డేవిడ్ రాజు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు.

## వచ్చే ఏడాది శ్రీకాళహస్తిలో...

# ఖైరతాబాద్ తరహా చవితి ఉత్సవాలు

**సురేంద్ర రెడ్డి సేవలు అభినందనియం**

**వరద బాధితులకు రూ.2 కోట్ల విరాళాల సేకరణ ఎమ్మెల్యే బొజ్జల**







**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,సెప్టెంబరు 06**

వచ్చే ఏడాది శ్రీకాళహస్తిలో ఖైరతాబాద్ తరహా అతి పెద్ద భారీ వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి చవితి ఉత్సవాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. విజయవాడ వరద బాధితుల కోసం దాతల సహకారంతో రెండు కోట్ల విరాళాలు సేకరించి సీఎం సహాయ నిధికి పంపుతున్నట్లు తెలిపారు. స్థానిక లక్ష్మీ కామాక్షి కల్యాణ మండపంలో వినాయక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వెయ్యి గ్రామాలకు ఉచితంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వినాయక చారిటీ ట్రస్టు అధ్యక్షులు సురేందర్ రెడ్డి ప్రతి సంవత్సరం వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనీ, ఆధ్యాత్మిక చింతన పెంపొందించే విధంగా నిస్వార్థంతో వినాయక ప్రతిమల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విజయవాడ వరద బాధితుల కోసం స్థానిక పరిశ్రమలతో పాటు ప్రజలు, ప్రముఖుల నుంచి విరాళాలు సేకరించి రెండు కోట్ల రూపాయలు అందించే విధంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి శ్రీకాళహస్తిలో అతిపెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా ప్లానింగ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, పీజే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ అక్రమాలపై 'రీ సర్వే'

**ప్రతి పంచాయతీకి రెండు కోట్లు -అవినీతిని ఉపేక్షించేది లేదు**

**నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాను -ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**పెన్ పవర్ - శ్రీకాళహస్తి, సెప్టెంబరు 06**

రాజీవ్ నగర్ భూ అక్రమాల సమగ్ర సర్వేపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో 'రీ సర్వే' చేపట్టబోతున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడినవారెంతటివారైనా వదిలి పెట్టేది లేదంటే హెచ్చరించారు. స్థానిక పిఆర్ అతిథిగృహంలో ఎమ్మెల్యే శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాజీవ్ నగర్ లో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలిగి తీసేంతవరకు అణువణువు క్షుణ్ణంగా గాలిస్తామని తెలిపారు.ఓ రెస్టారెంట్ వేదికగా మాజీ ఎమ్మెల్యే ఎన్నికలకు ముందు మాజీ రెవెన్యూ అధికారుల సంతకాలు, సీళ్ళతో జారీ చేసిన పట్టాలన్నిటిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ నగర్ లో నిజమైన అర్హులు ఉంటే ఆర్డిఓ, తహశీల్దార్ ల వద్ద ఫిర్యాదులు చేయొచ్చని సూచించారు. 'ఒక్కరికి ఒకే ప్లాట్' అన్న నినాదంతో రాజా నగర్ లో సమగ్ర సర్వే చేపడుతున్నామనీ, నా మానస పుత్రికగా భావిస్తున్న రాజీవ్ నగర్ పై అక్రమార్కులు చేయివేస్తే వారి అంతు చూస్తానని హెచ్చరించారు. శ్రీకాళహస్తి పట్టణంలో మురుగునీటి వ్యవస్థను మెరుగుపరిచేందుకు తక్షణ కర్తవ్యం గా రూ.50 లక్షల వ్యయంతో పూడికతీత పనులు చేపట్టామని వివరించారు. గడిచిన 70 రోజుల కాలంలోనే శ్రీకాళహస్తికి 1.80 కోట్లు నష్ట నివారణ చర్యలు చేపట్టానని చెప్పారు. ప్రతి పంచాయతీకి రెండు కోట్లు నిధులు కేటాయించి రోడ్లు, మురుగునీటి వ్యవస్థ మెరుగుకు చర్యలు చేపడతామని అన్నారు. వైసిపి నాయకులు వ్యభిచార గృహంగా మార్చిన పీఆర్ అతిథి గృహాన్ని ఆధునీకరించి అక్కడ నుంచే పాలన సాగించేలా మెరుగులు దిద్దినట్లు వివరించారు. శ్రీకాళహస్తిలో సరికొత్త ట్రాఫిక్ వ్యవస్థ అమలు చేయబోతున్నామనీ, ప్రారంభ దశలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రజలు పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలను బాగు చేసే ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాననీ, ఇప్పటికే సమీకృత బాలుర వసతిగృహం, బీసీ బాలికలు ఎస్సీ బాలికల వసతి గృహాల్లో తన సొంత నిధులతో మరమ్మత్తు పనులు పూర్తి చేయించానని చెప్పారు. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో మాదకద్రవ్యాల నివారణకు కృత నిశ్చయంతో ఉన్నామనీ, మత్తు పదార్థాలు విక్రయించే వారి జాబితా తన వద్ద ఉందనీ, వారి ఆట త్వరలోనే కట్టిస్తానని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు శాంతియుతమైన వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య చవితి వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల భూముల సమస్యలకు పరిష్కారం చూపండి

**రాళ్లపాడు పరిరక్షణ కమిటీ సభ్యులు కాకుమాని మాధవరావు.**

**కలెక్టర్ కార్యాలయం పరిష్కారం చూపినా...**

**స్థానిక అధికారులు కనికరించలేదని తహశీల్దార్ కు పిర్యాదు...**

**అనుమతులు వచ్చి పదినెలలు దాటినదని రైతుల ఆవేదన...**

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 06**



చుక్కల భూముల సమస్యలకు కలెక్టర్ కార్యాలయం అధికారులు అనుమతులు ఇచ్చి పరిష్కారమార్గం చూపినా, స్థానిక అధికారులు వాటిని పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి, విఫలమయ్యారని రాళ్లపాడు పరిరక్షణ కమిటీ సభ్యులు కాకుమాని మాధవరావు మరియు కొందరు రైతులు శుక్రవారం స్థానిక తహశీల్దార్ స్వర్ణకు సంబంధిత పత్రాలను అందజేసి తెలియజేశారు. వివరాలలోనికి వెళితే మండలం పరిధిలో ఉన్న దారకానిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో 193 సర్వే నెంబర్లకు సంబంధించి 329.35 ఎకరాల భూమి చుక్కల భూమి పరిధిలో ఉన్నదని, వాటిపై ఎవ్వరికీ ఎటువంటి హక్కులు లేవని తెలుపడంతో, అప్పటివరకు వినియోగంలో ఉన్న రైతులు ఆందోళనలో పడ్డారు. గతంలో ఈ భూములను వినియోగించుకుంటున్న రైతులకు రిజిస్ట్రేషన్లు కూడా అయి ఉన్నాయి. కొందరు బ్యాంకుల్లో తనఖా పెట్టి నగదు కూడా తెచ్చుకొని ఉన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే సమయంలో వాటిని చుక్కల భూముల్లోకి చూపించడంతో రైతులు వాటిపై శాశ్వత హక్కులు కోల్పోవడమే కాకుండా, బ్యాంకర్లు కూడా తనఖా పెట్టినవాటిని విడుదల చేసేందుకు నిరాకరిస్తున్నారని కొందరు రైతులు వాపోయారు. దారకానిపాడుకు చెందిన కొందరు రైతులు, రాళ్లపాడు పరిరక్షణ కమిటీ సభ్యులు మాధవరావుతో కలసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి దారకానిపాడు పంచాయితీకి చెందిన 329.35 ఎకరాల భూమి సంబంధిత రైతులకు చెందేలా, రిజిస్ట్రేషన్లకు అనుమతులు పొందేలా పూర్తి జాబితాతో కూడిన పత్రాలను తీసుకువచ్చారు. ఈ అనుమతి పత్రాలు కలెక్టర్ కార్యాలయం అధికారులు ఇచ్చి ఇప్పటికీ సుమారు పది నెలలు పైనే కావస్తున్నా, స్థానిక రెవిన్యూ, సబ్ రిజిస్ట్రార్ అధికారులు ఇప్పటికీ వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని వారు తహశీల్దార్ ముందు వాపోయారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు వెళితే రెవిన్యూ క్లియరెన్స్ రాలేదని అంటున్నారని, రెవిన్యూ సిబ్బంది ఎప్పుడో మేము వాటిని సరిచేసి పంపించడం జరిగినదని తెలుపుతున్నానన్నారని ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారిని అడిగి పూర్తి విషయాలు తెలుసుకొని, సోమవారం నాటికి సంబంధిత మొత్తం చుక్కల భూమి గురించి తెలియజేస్తానని రైతులకు తహశీల్దార్ సూచించారు.



**పెద్దదోర్నాల పిన్ పవర్ సెప్టెంబర్ 6**

## పీఎం జన్మన్ కార్యక్రమం

మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బోడే నాయక్ తండా, బ్రహ్మంగారి గుడి కాలనీ, తూర్పు బొమ్మలాపురం చెంచుగూడెం, గండి వీరయ్య చెంచు కాలనీ గూడెం ల నందు పీఎం జన్మన్ కార్యక్రమంనకు మండల నోడల్ ఆఫీసర్ అయినటువంటి దోర్నాల మండల పరిషత్ అధికారి ఎం నాసర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అయినటువంటి డిటిడబ్ల్యుఓ జగన్నాథ రావు గారు మాట్లాడుతూ పీఎం జన్మన్ లో భాగంగా గిరిజనులకు 11 రకాలు అయినటువంటి అందరికీ పక్కా ఇల్లులు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామానికి రహదారులు, ప్రతి ఇంటికి విద్యుత్తు, అందరికీ విద్య నాణ్యమైన విద్య, నైపుణ్య వికాశా%ళి%, అందరికీ ఆరోగ్యం, అందరికీ పౌష్టిక ఆహారం, జీవనోపాదులను మెరుగుపరచటం, ప్రచార సాధన సౌకర్యాలు కల్పించటం మొదలగు వంటి వాటి గురించి చెంచులకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగ డి ఎల్ డి ఓ సాయి కుమార్ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి 11 రకాలను అందించే మౌలిక సదుపాయాల అన్నింటిని మండలంలోని చెంచుగూడెంలోని చెంచులకు అందరికీ అందే విధంగా చేస్తానని చెంచు ప్రజలకి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా గండి వీరయ్య చెంచుగూడెంలోని నీటి సమస్య మరియు అంగన్వాడి నందు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందట్లేదని వారి దృష్టికి రావడంతో ఈ సమస్యను రేపు ఆర్డబ్ల్యూస్ ఏఈ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ గారితో మాట్లాడి పరిష్కరిస్తానని ఎంపీడీవో నాసర్ రెడ్డి గారు చెంచులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐటిడిఎంజిఎన్ఆర్ఇఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి గారు వెలుగు కోఆర్డినేటర్ కొండే పోగు మోహన్ గారు ఆర్ ఓ ఎఫ్ ఆర్ కోఆర్డినేటర్ భూమని మంతయ్య గారు, జూనియర్ సాంకేతి సహాయకులు యు బాల గురవయ్య మరియు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ ఇంచార్జ్ దద్దాల

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 6**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు వైసీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, మీరు తలపెట్టిన ప్రతి కార్యం ఆగణనాధుని ఆశీస్సులతో విజయం సిద్ధించాలని విఘ్నాలు;కలగకుండా కాపాడాలని ఆవినాయకుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన యారవ శ్రీనివాసులు

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 06**



పామూరు మండల లోని ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ మన మొదటి పూజలన్నీ గణనాథుడికే అని విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మీరు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నాను అని ఏకదంతుడి కృపతో మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలి అని క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య మీకు చేకూర్చాలి కోరుతూ బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఎక్కడ చూసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలే



**తిరుపతి, సెప్టెంబర్ 6 :** వినాయక చవితి అనగానే వాడవాడలో సందడి నెలకొని ఉంటుంది. పండుగ ప్రారంభం నుంచి నిమజ్జనం చేసే వరకు చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ఆడుతూ పాడుతూ కులమతాలకు అతీతంగా వేడుకలు నిర్వహిస్తారు. అలాంటి వినాయక చవితి వేడుకలకు రెండు తెలుగు రాష్ట్రాలు సిద్ధమవుతు న్నాయి. వినాయక చవితి అంటే పర్యావరణహితంగా నిర్వహించాలని నాయకులు సభల్లో ప్రసంగిస్తారు.. అధికారులు సమావేశాల్లో ఆదేశాలు జారీ చేస్తారు... ప్రకృతి ప్రేమికులు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. ఇదంతా కేవలం పండుగ వారం.. పది రోజుల నుంచి మాత్రమే గుర్తుకు వస్తుంది. ప్రసాదం రెండు తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి వేడుకల్లో అత్యధికంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. ఇక మట్టి బొమ్మలు... నీటిలో సులభంగా కరిగిపోయే విగ్రహాలు మాత్రం తయారీ తక్కువ.. విక్రయాలు తక్కువగా ఉన్నాయని తయారీ, వ్యాపారస్తులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి వీధిలో వినాయక విగ్రహాలు కొలవుతీర్చి పూజలు చేస్తారు. ప్రతి చోట ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. పండుగకు మూడు నెలల ముందు నుంచే విగ్రహాలు తయారీ వాటికి రంగులు వేయడం చేస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ఎక్కువ మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి వచ్చిన వారే తయారీ చేసి విక్రయాలు చేస్తున్నారు. ఇక మట్టి, నీటిలో కరిగిపోయే విగ్రహాలు గురించి చాలా వరకు తయారీ చేసే ప్రాంతాలు తెలియకపోవడం దానికి తోడు తయారీ చేసే వారు కరువై పోవడంతో మట్టి బొమ్మలు లేవని చెప్పొచ్చు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణ కాలుష్యము ఎక్కువగా నెలకొంటుంది. విగ్రహాల తయారీలో వినియోగించే రసాయనాలు వల్ల విగ్రహాలను నీటిలో వేయడం వల్ల రంగులు రసాయానాల కారణంగా నీటిలోని జలరాసులకు ప్రమాదం ఉంది. నీటిలో కరిగే కొంచెం పాటి రసాయనాల వల్ల ఆ నీటిని తాగే జనజీవరాశులు ప్రమాద భారీన పడతాయి. వాటి వల్ల అనారోగ్య సమస్య వస్తాయి. ఇక నీటిని పంటలకు ఉపయోగిస్తే ఆ పంటలు వృద్ధి చెందకపోవడం, ఆ నీటి ద్వారా వచ్చే ఆహారం తినడం వల్ల అనారోగ్య లక్షణాలు గురికాక తప్పదు. ముఖ్యంగా ఎంతో పవిత్రంగా భావించే వినాయక స్వామి వారిని పూజలు చేసి నీటిలో కలుపుతాము. మట్టిలో కరిగిపోయే విగ్రహాలు వల్ల దేవుడు కూడా శాంతిస్తాడని... ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నీటిలో కరగకుండా రోజుల తరబడి విగ్రహాలు ఉండడం వల్ల చేసిన పూజా కూడా ఫలించిందని అర్చకులు చెబుతున్నారు. కర్నాటక రాష్ట్రం, తమిళనాడు రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పూర్తిగా నిషేధించాయి. పర్యావరణంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విగ్రహాలను వాడకూడదని ప్రచారం చేయడంతోపాటు వాటి తయారీదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇలా నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లోని చాల ప్రాంతాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నిషేధించారు. తిరుపతి సమీపంలోని బొమ్మల క్వార్టర్స్ లో తయారు చేసే సుమారు 3 లక్షల విగ్రహాలు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు ఎక్కువగా విక్రయాలు జరిగాయి. అయితే కూటమి ప్రభుత్వం అయిన పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిషేధించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ఈ ఏడాది సమయం ముగిసిపోయింది.. వచ్చే ఏడాది ముందే ఇతర రాష్ట్రాల లాగా మనం రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీదారులకు ముందస్తుగా చెప్పి. మట్టి, నీటిలో కరిగిపోయే విగ్రహాలను తయారు చేయాలని నిమజ్జన కమిటీ సభ్యులు, పర్యావరణ ప్రేమికులు విన్నవిస్తున్నారు.

# కొంప కొల్లేరేనా...

**ఏలూరు, సెప్టెంబర్ 6 :** ఐదు రోజులుగా వరద ముంపులో ఉన్న విజయవాడ నగరం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. నగరాన్ని ముంచెత్తిన వరద ప్రవాహం క్రమంగా శాంతిస్తోంది. అయితే అదే బుడమేరు వరద నీరు వేగంగా కొల్లేరును ముంచెత్తబోతోంది. 30,31 తేదీల్లో కురిసిన వర్షాలతో బుడమేరు పొంగి ప్రవహిస్తోంది. బుడమేరు చరిత్రలో ఎరుగని వరద ప్రవాహం విజయవాడను ముంచెత్తింది.అదే సమయంలో బుడమేరు ప్రవాహం సజావుగా ఉప్పుటేరు మీదుగా సముద్రంలోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు ఇప్పుడు ప్రమాదం ముంగిట నిలిచాయి. 2005కు మించి కొల్లేరు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం బుడమేరు వరద సహాయ చర్యల్లో నిమగ్నమై ఉన్న సమయంలో బుడమేరు చప్పుడు లేకుండా కృష్ణా, ఏలూరు జిల్లాలను ముంచెత్తుతోంది. 2005 నాటి విపత్తును మించి బుడమేరు ఉగ్రరూపాన్ని ప్రదర్శించడంతో ఇప్పుడు నిజంగానే కొంప కొల్లేరయ్యేలా ఉంది. కొల్లేటి లంకల్లో ఉన్న వేలాది మంది ప్రజలు ఇప్పుడు పర్యావరణ విధ్వంసానికి బలవుతున్నారు. దాదాపు 44 లంక గ్రామాలను మొదట వరద ముంచెత్తుతుంది. రెండు జిల్లాల్లోని 14 కాల్వలు డ్రెయిన్ల నుంచి కొల్లేరుకు ఉధృతంగా వరద నీరు కొల్లేటిని ముంచెత్తుతోంది.ప్రపంచంలోనే అతి పెద్ద మంచి నీటి సరస్సును కబళించిన మనుషుల స్వార్థానికి మరోసారి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. 5వ కాంటూరు వరకు కొల్లేటిని కాపాడాలన్నా సంకల్పానికి అడ్డు తగిలిన ఆంధ్రా రాజకీయం.. దాని ఫలితాన్ని 20ఏళ్లలో రెండోసారి అనుభవించనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సుల్లో ఒకటైన కొల్లేరును కబళించి చేపల చెరువులుగా మార్చేసిన బడాబాబులు, రాజకీయ నాయకులస్వార్థానికి ఇప్పుడు లక్షలాది మంది ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు.కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వరద నీటి ప్రవాహంతో సహజసిద్ధంగా ఏర్పడిన కొల్లేరు ఎన్నో పక్షి జాతులకు, మత్స్య సంపదగా ఆశ్రయంగా ఉండేది. కొల్లేటి సహజత్వానికి వాటిల్లుతున్న ముప్పును గ్రహించి పాతికేళ్ల క్రితమే దానిని అభయారణ్యంగా అంతర్జాతీయ ఒప్పందాలతో గుర్తించారు.అయితే కొల్లేటి సహజ సంపదను దోచుకునే యావలో చెరువులు తవ్వేసి, సహజ విస్తీర్ణానికి అడ్డంకులు సృష్టించి కొల్లేరును ఎడాపెడా ఆక్రమించిన ఫలితాన్ని ప్రస్తుతం విజయవాడ అనుభవిస్తోంది. బుడమేరు జన్మస్థలం నుంచి 170కి.మీ దూరంలో ఉండే కొల్లేరులోకి వరద నీరు ప్రవహించే మార్గాలను మూసేసి చేపలు, రొయ్యల చెరువులు తవ్వేయడంతో నీటి ప్రవాహానికి అటంకాలు ఏర్పడ్డాయి.2005లో కూడా సరిగ్గా ఇదే జరిగింది.
అప్పట్లో వారం రోజుల పాటు విజయవాడ నగరం ముంపులో ఉండిపోయింది. విజయవాడకు ముంపు తగ్గిన 20రోజుల పాటు కొల్లేటి లంక గ్రామాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి.
ఈ పరిస్థితికి కారణాన్ని గ్రహించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆపరేషన్ కొల్లేరుకు ఆదేశించారు.కృష్ణా జిల్లా కలెక్టర్ నవీన్ మిట్టల్, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ లవ్ అగర్వాల్ నేతృత్వంలో ప్రత్యేకంగా ఆపరేషన్ కొల్లేరును చేపట్టారు. వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న అక్రమ చెరువుల్ని గుర్తించి బాంబులు పెట్టి వాటిని పేల్చేస్తే తప్ప వరద ప్రవాహం సజావుగా వెళ్లలేదు. ఇదంతా జరగడానికి దాదాపు 20 రోజుల సమయం పట్టింది.

# కర్ణాటక నెయ్యి, సిక్కోలు జీడిపప్పు..

## - తిరుమల లడ్డూలు భలే...భలే

**తిరుమల, సెప్టెంబర్ 6, :** తిరుమల శ్రీవారి లడ్డు అంటే చాలా మందికి మక్కువ. పరమపవిత్రంగా భావించే భక్తు లడ్డూలు ఎక్కువ తీసుకురమ్మని తిరుమల వెళ్లే భక్తులకు చెబుతుంటారు. రానురాను దిన్నో స్టేటస్ సింబల్గా కూడా మార్చేశారు. ఈ గిరాకీని అడ్డం పెట్టుకున్న దళారీలు తిరుమల లడ్డుతో వ్యాపారం చేయడం మొదలు పెట్టారు.కొండపై తిష్టవేసి ఫేక్ ఐడీలు, ఫేస్ మనుషులతో తిరుమల లడ్డూలను కొనుగోలు చేసి అడ్డగోలుగా అమ్ముకుంటున్నారు. ఇలాంటి వాటిని అరికట్టి స్వచ్ఛమైన తిరుమల లడ్డూలను భక్తులు అందించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంది.
స్వామి వారి లడ్డూలు కావాలంటే దళారులను నమ్మి అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని టీటీడీ అధికారులు గుర్తించారు. దీనిని నియంత్రించేందుకు టీటీడీ కొత్త విధానాలు తీసుకొస్తుంది.తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు లడ్డూలు కావాలంటే భక్తులకు టీటీడీ ఒక ఉచిత లడ్డూ, రూ.50 లడ్డూ అదనంగా అందిస్తుంది. ఇక అధికంగా కావాలంచే మాత్రం లడ్డూల నిల్వ బట్టి అందిస్తున్నారు. ఇక బయట వ్యక్తులు లడ్డూలు కొనాలంటే మాత్రం ఆధార్ కార్డు కు రెండు లడ్డూలు అందిస్తామని ప్రకటించారు. దీని ద్వారా తిరుమలకు రాలేని భక్తులు లడ్డూలు కావాలంటే దళారులను ఆశ్రయిస్తున్నారని టీటీడీ గుర్తించింది. తిరుమలలో లడ్డూలు అధికంగా పొందుతున్న వారిపై కూడా దృష్టి పెట్టింది. మరోవైపు టీటీడీలో పని చేస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు కూడా ఎన్ని లడ్డూలు పొందారని ఎక్కువ లడ్డూలు పొందిన వారిపై దృష్టి సారించారు. ఇప్పటికే పలువురి బ్యాంకు స్టేట్ మెంట్లు తీసుకురావాలని విజిలెన్స్ అధికారులు తెలిపారుతిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కావాలనే భక్తులు దళారులను ఆశ్రయించకుండా ఉండేందుకు టీటీడీ స్థానికాలయాలతో పాటు సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు ప్రారంభమైంది.
టీటీడీ స్థానికాలయాలైన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతి లోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, అప్పలయాగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట లోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లిహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. బెంగళూరు, వేలూరు లోని టీటీడీ సమాచార కేంద్రాల్లో మొత్తం ఈనెల 2వ తేదీ 50 వేల లడ్డూలు, 3వ తేదీ 13 వేలు, 4వ తేదీ 9500 లడ్డూలు విక్రయాలు జరిగాయని టీటీడీ ఈవో శ్యామల రావు తెలిపారు. లడ్డూ ప్రసాదాలు కావాల్సిన భక్తులు అక్కడ కూడా లడ్డూలను పొందవచ్చు.శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన లడ్డూ ప్రసాదాలు అందించేందుకు నాణ్యమైన ఆవు నెయ్యిని టీటీడీ కొనుగోలు చేసింది. బెంగుళూరుకు చెందిన కర్ణాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఐఓఈ) నుండి కొనుగోలు చేసిన నెయ్యి లారీ తిరుపతి నుండి తిరుమలకు పూజ చేసి బుధవారం తరలించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నియమించిన అధికారులు లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నాణ్యమైన నెయ్యి లేకపోవడం వల్ల లడ్డూ రుచి తగ్గిందని గుర్తించారు. గతంలో నెయ్యి సరఫరాదారులు నాణ్యత, రుచి, వాసన లేని ఆవు నెయ్యి సరఫరా చేసినట్లు నిర్ధారణ చేసుకున్నారు. టీటీడీలో నెయ్యి నాణ్యత పరిశీలించేందుకు సరైన ల్యాబరెటరీ లేదు, ప్రయివేటు ల్యాబరెటరీ సౌకర్యం ఉన్న పరిశీలించలేదు. టీటీడీలో నూతనంగా అత్యాధునిక ల్యాబరెటరీ ఏర్పాటు చేస్తునట్లు, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు.
ఇందులోని సిబందికి మైసూర్ లో శిక్షణ ఇస్తున్నారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్ డిఆర్ఏ విశ్రాంత ఆచార్యులు డా.సురేంద్రనాథ్, హైదరాబాద్కు చెందిన డా.విజయ భాస్కర్ రెడ్డి, ప్రొ.స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డా.మహదేవన్ ఉన్నారు. ఈ కమిటీ నాణ్యమైన నెయ్యి కోసం టెండర్ లో ఎలాంటి అంశాలు చేర్చాలని దిశ నిర్దేశం చేసింది. కమిటీ సూచనలతో గతంలో నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులలో ఒకరు అందించిన నెయ్యి నాణ్యత ప్రమాణాలు సరిపోలడం లేదని, కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. నెయ్యి నాణ్యత, రుచిని మెరుగుపరచడానికి టెండర్ షరతులను సవరించారు. కొత్త టెండర్ షరతు ప్రకారం, డెయిరీలు నెయ్యిలో ఉడకబెట్టడానికి ముందు కొన్ని గంటలపాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్తో వెన్నని పక్వానికి తీసుకురావాలి. ఇంకా డెయిరీలు కావాల్సిన రుచిని పొందడానికి వెన్నను 120 డిగ్రీలు సెంటిగ్రేడ్ లో 2 -5 నిమిషాలు వేడి చేయాలి. కర్ణాటక కో అపరేటివ్ మిల్క్ ప్రాడెక్ట్ (నందిని నెయ్యి) ని ఆమోదించి, నేరుగా కంపెనీ నుంచి నెయ్యిని కొనుగోలు చేస్తున్నారు. దీని ద్వారా రుచికరమైన లడ్డూలు భక్తులు అందించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంది. ఇప్పట్టికే లడ్డూ తయారీ చేసి నాణ్యత కూడా పరిశీలన చేసారని అధికారుల సమాచారం.

# అధికారుల తప్పు మీద తప్పు...ఇంకా ఎన్నాళ్లు

**విజయవాడ, సెప్టెంబర్ 6 :** ప్పు మీద తప్పు? మళ్లీ మళ్లీ అదే తప్పు? ప్రభుత్వాన్ని మెప్పించలేకపోతున్నారా? గత ప్రభుత్వ పెద్దలతో సంబంధాలు ఉన్నాయని మరక చెరుపుకోలేకపోతున్నారా? వీఆర్లో పెట్టిన కొందరు పోలీసు అధికారులపై మళ్లీ మళ్లీ ప్రభుత్వానికి ఫిర్యాదులు వెలుతుండటం చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోలీసు ఉన్నతాధికారుల బదిలీల్లో కొందరు ఐపీఎస్లకు పోస్టింగ్లు ఇవ్వకుండా వెయిటింగ్లో పెట్టింది. సహజంగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతైనా బదిలీలు చేస్తుంది. ఆ సమయంలో కొందరికి పోస్టింగ్లు ఇవ్వకుండా వెయిటింగ్లో పెడుతుంది. ఐతే చంద్రబాబు నాలుగోసారి సీఎం అయ్యాక గతంలో ఎప్పుడూ లేనట్లు ఓ 16 మంది ఐపీఎస్లకు వెరైటీ శిక్ష వేశారు.వీరంతా వెయిటింగ్లో ఉన్నప్పటికీ ప్రతిరోజూ డీజీపీ ఆఫీసుకు వచ్చి కూర్చోవాలని మెమో జారీ చేశారు. ఇలా మెమో అందుకున్న వారిలో కొందరు డీజీపీ ఆఫీసుకు వస్తుండగా, మరికొందరు ఏం జరుగుతుందో.. జరగనీ అన్నట్లు ఆఫీసుకు రావడం లేదని చెబుతున్నారు. ఐతే తాజాగా విజయవాడ వరదల్లో సహాయక చర్యల నిమిత్తం ఈ 16 మందిలో కొందరికి బందోబస్తు డ్యూటీలు వేశారు. ప్రభుత్వ సూచనల ప్రకారం ఆ అధికారులు తమకు అప్పగించిన బాధ్యతల్లో చేరినా, సక్రమంగా పని చేయలేదని మళ్లీ ఆరోపణలు ఎదుర్కోవడమే ప్రస్తుతం హాట్ టాపిక్గా మారింది. ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీసేలా? ఉద్దేశ పూర్వకంగానే ఆ అధికారులు సహాయక చర్యలు ఆటంకం కలిగేలా వ్యహరించారని ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై సీఎం చంద్రబాబు కూడా సీరియస్గా ఉన్నారని అంటున్నారు. వరద తగ్గగానే ఈ అధికారులపై చర్యలు ఉంటాయని సీఎంవో వర్గాల సమాచారం.విజయవాడ వరదల్లో బందోబస్తు నిమిత్తం వీఆర్లో ఉన్న చాలా మంది పోలీసులకు బాధ్యతలు అప్పగించారు. ఇందులో నలుగురు ఐపీఎస్లు, ఇద్దరు డీఎస్పీలపై ఎమ్మెల్యేల నుంచి మంత్రుల వరకు అంతా ఫిర్యాదు చేస్తున్నారు. ఈ ఆరుగురు అధికారులు వరద సహాయక చర్యల్లో సరిగా పనిచేయలేదని, వారి ప్రవర్తన చూస్తే ఉద్దేశపూర్వకంగానే సహాయ నిరాకరణ చేశారని అంటున్నారు. బాధితుల ఆకలి తీర్చేందుకు ఎంతో చెమటోడ్చి ఆహారాన్ని తెప్పించినా ఆరుగురు పోలీసుల వల్ల సకాలంలో అన్నం ప్యాకెట్లను బాధితులకు అందజేయలేకపోయామని కొందరు మంత్రులు సీఎం చంద్రబాబుకు లిఖిత పూర్వకంగా సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. మంత్రుల నుంచి సమాచారం తెలుసుకున్న సీఎం? ఆ అధికారులపై సీరియస్ అయినట్లు చెబుతున్నారు. పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్లిపోవాలని, కావాలని ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు ఎదుర్కొవాల్సివస్తుందని సీఎం హెచ్చరించినట్లు తెలుస్తోంది.గత ప్రభుత్వంలో వివిధ ఆరోపణలు ఎదుర్కొన్న చాలా మంది పోలీసులకు పోస్టింగ్లు ఇవ్వకుండా ప్రభుత్వం వీఆర్లో పెట్టింది. సహజంగా వీఆర్లో ఉన్న అధికారులు మళ్లీ పోస్టింగ్ వచ్చేవరకు ఇళ్లకే పరిమితమవుతుంటారు. ఐపీఎస్లు డీజీపీ ఆఫీసుల్లోనూ.. డీఎస్పీ ర్యాంకు అధికారుల వరకు డీఐజీ ఆఫీసులోనూ రిపోర్టు చేస్తుండాలి.. తమ సుపీరియర్ ఆఫీసర్ చెప్పే డ్యూటీలకు అటెండ్ కావాలి. కానీ, పోస్టింగ్లు లేనివారికి ఏ పని ఉండకపోవడంతో ఇళ్లలోనే ఉంటారు. పిలిచినప్పుడు వస్తుంటారు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం వీఆర్లో పెట్టిన అధికారుల్లో 16 మందిపై ప్రత్యేకంగా నిఘా వేసింది. వీరికి గత ప్రభుత్వ పెద్దలతో సంబంధాలు ఉన్నాయని, వివిధ కేసుల్లో దర్యాప్తును ప్రభావితం చేస్తున్నారనే సందేహంతో రోజూ డీజీపీ ఆఫీసుకు రావాలని మెమో జారీచేసింది. దీన్ని జీర్ణించుకోలేని కొందరు సెలవులు పెట్టేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్లు చెబుతున్నారు.ఇక అధికారుల సెలవులపై నిర్ణయం తీసుకోవాల్సిన సమయంలోనే వరదలు రావడం, విజయవాడ అతలాకుతలమవడంతో ఆ 16 మంది లిస్టులో పేర్లు ఉన్న నలుగురికి డ్యూటీలు వేశారు. యావత్ ప్రభుత్వ యంత్రాంగం రెండు రోజుల పాటు నిద్రాహారాలు మాని వరద సహాయ చర్యల్లో పాల్గొంటే? నలుగురు పోలీసు అధికారులు మాత్రం అందుబాటులో లేకపోవడం, ఉన్న సమయంలో సరిగా స్పందించక ఇబ్బంది పెట్టారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# ఆపరేషన్ ఉద్దానం షురూ

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 6 :** ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధికి అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ వ్యాధి మూలాలను గుర్తించేందుకు మరో సారి అంతర్జాతీయ స్థాయి పరిశోధకులకు బాధ్యతలు అప్పగించింది. కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన పర్యావరణ ఆచార్యులు లెక్స్ వానీన్ పలాస కిడ్నీ ఆసుపత్రికి చేరుకుని అధ్యాయానికి అడుగులు వేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండకర్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ పరిశోధకుడుతో సమావేశమయ్యారు. ఆయన నిర్వహించాల్సిన పరిశోధనలపై చర్చించారు.ఉద్దాన ప్రాంతంలో నీరు, మట్టి, ఇంట్లో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ధూళి, వినియోగిస్తున్న పురుగుమందులు వంటి వాటిపై లోతైన అధ్యయనం చేసేందుకు గాను స్థానిక సిబ్బందికి రెండు రోజులు పాటు శిక్షణ ఇచ్చారు. నీరు, మట్టి, దూళి తదితర వాటిని పరీక్షించేందుకు గాను దాదాపు కోటి రూపాయలు విలువ చేసే అవసరమైన పరికరాలు, కంటైనర్లను జీన్ కొలంబియా నుంచి తీసుకొచ్చారు. కేవలం తాగునీటిపైనే 15 రకాల పరీక్షలు నిర్వహించేందుకు తగినచర్యలు చేపడుతున్నారు. కొన్ని పరీక్షలు ఆయన తీసుకువచ్చిన యంత్రాలద్వార పరీక్షించాల్సి ఉండగా మరికొన్నింటిని వేరే చోట పరీక్షలు నిర్వాహించాల్సి వుందన్నారు. ఈ మేరకు కలెక్టర్ మరింత విశ్లేషాత్మకంగా చర్చించారు. కిడ్నీ వ్యాధి ప్రబలడానికి మూలాలను అధ్యయం చేయాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యంగా చెబుతున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హాయాంలో జనసేనాని పవన్ కళ్యాణ్ ఉద్దానం ప్రాంతంలో పర్యటించిన అనంతరం ఆ ప్రాంతంలో కిడ్నీ బాధితులను ఆదుకునే ప్రక్రియకు ఉపక్రమించారు. ఈ మహమ్మారి ప్రబలడానికిగల కారణాలపై అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రనాయుడు వైద్య బృందాన్ని నియమించి అధ్యయానికి తగు ఆదేశాలుజారీ చేసిన వైద్య నిపుణులు మూలాలను గుర్తించలేకపోయారు. మూలాలను గుర్తించలేనప్పటికి తాగునీరు ప్రధాన కారణంగా అను మానించడంతో శుద్ధ జలాలుఅందించేందుకు టీడీపీ ప్రభుత్వం హాయాంలో బీజం పడింది. వైసీపీ ప్రభుత్వ హాయాంలో బాధితులను పెన్సన్ పెంపకం, పలాసలో ఆసుపత్రి నిర్మాణం, శుద్ధ జలాలు అందించేందుకు తదితర చర్యలకు సీఎం జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకున్నారు.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అసెంబ్లీ సమావేశాల సమయంలో మరల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. పలాసలో కిడ్నీ ఆసుపత్రి నిర్మాణంచేసి వదిలేశారే తప్ప కిడ్నిబాధితులు, ఉద్దానప్రాంతవాసులు ఆశించిన ఫలితం అందలేదని వారి ముందుంచారు. కిడ్నీ వ్యాధి తీవ్రతపట్ల వారికి అవగాహన ఉండడంతో మరల క్షేత్ర స్థాయిలో కిడ్నీ మూలలను గుర్తించేందుకు పరిశోధనలకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో ది గ్లో బల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో పరిశోధనలు నుంచి క్షేత్ర స్థాయిలో ప్రారంభమయ్యాయి. మొత్తం 5 రోజులు పాటు ఉద్దానంలోని కవిటి, వజ్రపుకొత్తూరు, మందస, పలాస, కంచిలి, సోంపేట, ఇచ్చాపురం మండలాలోని కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో పరిశోధనలు నిర్వహించి కిడ్నీ బాధితుల ఇళ్ల వద్ద మట్టి, ధూళీ సేకరించి గ్రామాల్లో తాగునీరు, పంటపొలాల్లో ఎరువుల వినియోగం తదితర అంశాలపై పర్యావరణ ఆచార్యులు లెక్స్ వాన్ జీన్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు శిక్షణ పొందిన జిల్లాలోని ఆ ప్రాంతానికి చెందిన వైద్య బృందం సేకరించనుంది. బుధవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి బాధితులతో ముఖాముఖి అయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై జీన్ సేకరించి నమోదు చేసుకున్నారు. అమెరికానుంచి తీసుకువచ్చిన పరీక్ష కిట్లలో మట్టి, నీరు, దూళీని భద్ర పరుస్తున్నారు. గ్లోబల్ ఇనిస్ట్యూట్ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ పలాస మండలం నుంచి పరీక్షలు నిర్వహించడం ప్రారంభించామన్నారు. 120 శ్యాంపిల్స్ సేకరించనున్నామన్నారు. కాగా రంగోయి ప్రాంతంలో నమూనాలు సేకరించిన వారిలో డాకరట్ దీలీప్, ఫీల్డ్ సూపర్ వైజర్ ఎంవీ సత్యనారాయణ ఉన్నారు.ఉద్దానంలో కిడ్నీ మహామ్మారి ప్రబలడానికి గల కారణాలపై అధ్యాయనం చేసి శోధించడమే ప్రభుత్వ ఆశయమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఇటివలే ఈ సమస్యపై సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లడంతో మరో సారి పరీక్షలకు ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు. చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు 2014-2019 మధ్యలో కిడ్నీ బాధితులను ఆదుకోవడానికి తాగునీరు అందివ్వడానికి యుద్ధ ప్రాతిపదికన అప్పట్లో చర్యలకు ఉపక్రమించామన్నారు. అనంతరం పట్టించుకోలేదని మరల కూటమి ప్రభుత్వ హాయాంలో సీఎం, డిప్యూటీ సీఎంలో దృష్టి సారించారన్నారు. నార్త్ అమెరికా, సౌత్ అమెరికాలో పరిశోధనలు జరిపారని ఆసంస్థ మరల ఈ ప్రాంతంలో అధ్యాయనం చేస్తుందన్నారు. శుద్ధ జలాలతో కొంత వరకు ఈ వ్యాధిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను ఆమె కోరారు. ఆఫ్ షోర్ ప్రాజెక్టు నుంచి పలాస పట్టణానికితాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రతిపాదన ఉన్నప్పటికి ముందస్తుగా జలజీవన్ మిషన్ ద్వారా శుద్ధజలాలు అందివ్వాలని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన అనుకూలంగా స్పందించి ఆర్ డబ్ల్యుఎస్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో భరత్, ఆర్డ్బ్యుఎస్ అధికారులు, వైద్యులు పాల్గోన్నారు.

# పరవాడ మండలంలో ఊరు ఊరు వినాయక చవితి సందడే

## - చవితికి ముస్తాబావ్వతున్న గణపతి పందిరిలు







**పరవాడ :** పరవాడ మండలంలో అన్ని గ్రామాలు వినాయక చవితి పండుగ సంబరాలకు ముస్తాబౌతున్నాయి. ఇప్పటికే పందిళ్లు వినాయక మందిరాలకు రంగులతో సిద్ధం చేస్తున్నారు.మండలంలో అన్ని గ్రామాలలో వినాయక విగ్రహం ప్రతిష్టకు ఏర్పాటులు చేస్తున్నారు స్థావరాలను బ్రహ్మండంగా తీర్చి దిద్దుతున్నారు. విఘ్నలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏ కార్యక్రమైనా ప్రారంభించడం మన సంప్రదాయం అందుకే ప్రతి ఒక్కరూ చేపట్టే శుభకార్యాలు శుభప్రదంగా జరగాలని మొదటి పండుగ వినాయక చవితి ఉత్సవాన్ని దేశవ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్నారు. అయితే రూపాన్ని వివిధ ఆకృతుల్లో వైవిధ్యంగా తయారుచేసి అనేక చోట్ల యువకులు చలువ పందిళ్లు వేసి ప్రతిష్టించి పూజలు జరుపుతున్నారు వినాయకని పండగను గ్రామాలలో యువకులు పోటీలు పడి మరి వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# పోయేవారు సరే.... చేరే వారు ఎవరు...

**గుంటూరు, సెప్టెంబర్ 6 :** వైసీపీ నేతల్లో కొందరిది వింత పరిస్థితి.సొంత పార్టీలో ఆదరణ లేదు. ఇతర పార్టీలోకి వెళ్తామంటే ఆహ్వానం లేదు. ఇక్కడ ఉంటే పట్టించుకునే వారు లేరు. అందుకే ఎలాగోలా సర్దుబాటు చేసుకుంటూ ఉన్నారు.కొందరు పార్టీని వీడి స్తబ్దుగా ఉన్నారు. రాజకీయాలతో సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నారు. వైసిపి ఓడిపోయిన వెంటనే విజయవాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన కేశినేని నాని గుడ్ బై చెప్పారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సినీ నటుడు అలీ పరిస్థితి కూడా అదే. ఇంకా సిద్దా రాఘవరావు,కిలారు రోశయ్య, మద్దాలి గిరి, ఆళ్ల నాని వంటి వారు పార్టీకి గుడ్ బై చెప్పారు. కానీ ఏ పార్టీలో ఇంతవరకు చేరలేదు. చివరకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. రాజ్యసభ పదవులు వదులుకున్నారు. కానీ ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. అసలు వైసీపీని వీడుతున్న వారి పరిస్థితి ఏంటి? వారికి ఇతర పార్టీల్లో ఆఫర్ ఉందా?లేకుంటే సొంత పార్టీపై నమ్మకం లేదా? అధినేత వారిని గౌరవించడం లేదా? ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. దాదాపు పది మంది వరకు పార్టీకి గుడ్ బై చెప్పారు. కానీ అందులో ఒక్కరు కూడా ఇద్దర పార్టీల్లో చేరలేదు. దీంతో వైసీపీకి దూరంగా ఉండటమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.ఇంకా వైసీపీలో చాలామంది నేతలు సైలెంట్ అయిపోయారు. ఎక్కడున్నారో వారు తెలియడం లేదు అందులో సీనియర్లు కూడా ఉన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టడం లేదు. పార్టీ శ్రేణులను కలవడం లేదు. కేవలం తన అనుచరులను మాత్రమే కలుస్తున్నారు. అసలు ఆయన పార్టీలో ఉంటారో? ఉండరో? తెలియని పరిస్థితి. ఇప్పటికే రాజకీయ సన్యాసం చేస్తానని సంకేతాలు ఇచ్చారు. అయితే కుమారుడి రాజకీయ భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నారు. అందుకే ప్రత్యామ్నాయం ఆలోచించి.. కుమారుడికి ఒక మార్గం చూపాలని భావిస్తున్నారు.మరో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి వ్యవహార శైలి మరోలా ఉంది. ఆయన పార్టీ నుంచి బయటకు వెళ్లిపోతానని భయపెడుతున్నారు. జనసేనలోకి వెళ్తానని సంకేతాలు ఇస్తున్నారు. అనుచరులను టిడిపిలోకి పంపిస్తున్నారు. మిగిలినవారికి జగన్ వద్దకు పంపిస్తున్నారు. వైసీపీకి బాలినేని నాయకత్వం అవసరమని సూచించాలని చెబుతున్నారు. ఆయనకు పార్టీలోనే ఉండాలని ఉంది. కానీ జగన్ నాయకత్వం బాధ్యతలు అప్పగించడం లేదు. పార్టీ నుంచి బయటకు అడుగు పెట్టాలని ఉంది. కానీ కూటమి పార్టీల్లో ఖాళీలు లేవు. అందుకే కక్కలేక మింగలేక సతమతమవుతున్నారు.ఒకప్పుడు వైసీపీలో ఫైర్ బ్రాండ్లు ఉండేవారు. ప్రత్యర్థులు ఒక మాట అంటే పది మాటలతో విరుచుకుపడేవారు. తప్పైనా గట్టిగా వాదించేవారు. అటువంటి వారు ఇప్పుడు కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. ఆదిలో గుడివాడ అమర్నాథ్, సీదిరి అప్పలరాజు వంటి వారు మాట్లాడేవారు. కానీ వారు కూడా తగ్గించేశారు. మాజీ మంత్రులు ఆర్కే రోజా, కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్, జోగి రమేష్ ఎక్కడున్నారో తెలియడం లేదు. ఎంతో కొంత పార్టీకి భరోసా కల్పిస్తున్నారు పేర్ని నాని, అంబటి రాంబాబు. మిగతావారు పార్టీ తమది కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. పార్టీలో ఉంటే సైలెంట్ గా ఉంటున్నారు. ఉండలేని వారు బయటకు వెళ్తున్నారు. అలాగని వారు ఏ పార్టీల్లో చేరడం లేదు. వైసీపీకి మాత్రం దూరం జరుగుతున్నారు. ఇది వైసీపీలో ఉన్నవారికి మింగుడు పడని విషయం.

# అంతా ఆమెదే హవా...

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతుంది. గత పదేళ్ళు అధికారం లేక అష్టకష్టాలు పడ్డ కాంగ్రెస్ కేడర్కు అధికారంలోకి రాగానే రెట్టింపు ఉత్సాహం ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా జులై 27వ తేదీతో తన పదవీ కాలం ముగిసినప్పటికీ, ఇప్పటివరకు హైకమాండ్ నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించలేదు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టి పదేళ్లు అస్తవ్యస్తంగా తయారైన తెలంగాణను గాడిలో పెట్టడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నిత్యం సచివాలయానికి అందుబాటులో ఉంటూ సహచర మంత్రులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పాలనపై సీరియస్ గా దృష్టి పెట్టాడు.రేవంత్ రెడ్డి అపధర్మ పీసీసీ అధ్యక్షుడిగా అడపాదడప గాంధీభవన్లో పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. కానీ పూర్తిస్థాయిలో పాలన దృష్టి పెట్టి, పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోవడంతో పార్టీలో కొంత స్తబ్దత నెలకొంది. కేడర్ అయోమయంలో పడింది. ఈ నేపథ్యంలో పార్టీ చేరికలపై పార్టీ వ్యవహారాలపై ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ పూర్తిగా పార్టీలో ఇన్వాల్వ్ అయి, గాంధీభవన్ అందుబాటులో ఉంటూ దూకుడుగా వ్యవహరిస్తోంది. మరొక వైపు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురా రావడానికి కష్టపడ్డ కార్యకర్తలు పరిస్థితి గందరగోళంగా తయారైంది,ఇంచార్జ్గా దీపదాస్ మున్సీ పార్టీ వ్యవహారాల్లో అనుకున్న దాని కంటే ఎక్కువ కలగజేసుకుని కష్టపడ్డ వారిని కాదని కేవలం గాంధీభవన్ చుట్టూ చక్కర్లు కొడుతున్న నేతలకే కార్పొరేషన్ పదవుల్లో ప్రియారిటీ దక్కుతుందని పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. సరైన కేడర్ను పట్టించుకోకపోవడంతో మొదటి నుంచి కష్టపడ్డ తమ పరిస్థితి ఏంటని ఆ నేతలు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దగ్గర తమ గోడు వెళ్లబోసుకుంటున్నారని, గాంధీభవన్ వర్గాలలో చర్చ జరుగుతుంది.కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ కి పార్టీపై పూర్తిగా అవగాహన లేకపోవడంతో కేవలం తనతో సన్నిహితంగా ఉన్న వారికి కార్పొరేషన్ పదవులు కట్టబెట్టడానికీ ప్రాధాన్యత ఇస్తుందని, కష్టపడ్డ వారిని పట్టించుకోట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి పీసిసి అధ్యక్షుడిగా తన పదవి కాలం ముగియడంతో పార్టీ వ్యవహారాలను తగ్గించి, పాలనపై పూర్తి స్థాయిగా దృష్టి సారించడంతో తమ గోడు ఎవరు వింటారు. పార్టీ కోసం కష్టపడ్డ తమని గుర్తించి ఎవరు. కార్పొరేషన్ పదవులలో అవకాశం ఇస్తారని కొంత మంది నేతలు సన్నిహితుల దగ్గర తమ తమ బాధ వెళ్లగక్కుతున్నారట. మరీ వాళ్ళ గోడు వినిపించుకుని కష్టపడ్డ వారికి గుర్తింపు లభిస్తుందా లేదా అనేది చూడాలి..!

# టీ20లకే మొనగాడురా..!
## 12 ఫోర్లు, 5 సిక్సర్లతో
## కావ్యపాప ప్లేయర్ ఊచకోత




మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా బుధవారం స్కాట్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో ఆస్ట్రేలియా అద్భుత విజయం సాధించింది. ఏకపక్షంగా సాగిన ఈ టీ20 మ్యాచ్‌లో స్కాట్లాండ్ నిర్దేశించిన 155 పరుగుల టార్గెట్‌ను 3 వికెట్లు కోల్పోయి 9.4 ఓవర్లలో 62 బంతులు మిగిలి ఉండగానే ఆస్ట్రేలియా చేధించింది.ఎడిన్‌బర్గ్ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 154 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక టార్గెట్ చేధించే క్రమంలో ఆస్ట్రేలియా జట్టు జీరోకే తొలి వికెట్‌గా జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్‌ను కోల్పోయింది. అయితేనేం ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ మాత్రం ఊచకోత కోశారు. తొలి 6 ఓవర్లు ముగిసేసరికి వీరిద్దరూ ఒక వికెట్ నష్టానికి 113 పరుగులు చేశారు. టీ20ల్లో జట్టు తరపున ఇదే అత్యధిక పవర్ ప్లే స్కోర్ కాగా.. దీంతో ఆస్ట్రేలియా సరికొత్త రికార్డు సృష్టించింది.గతంలో ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉంది. 2023లో వెస్టిండీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్ పవర్‌ప్లేలో సఫారీలు 102 పరుగులు చేశారు. మరోవైపు ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం 25 బంతుల్లో 80 పరుగులు చేశాడు. 320 స్ట్రైక్ రేట్‌తో 12 ఫోర్లు, 5 సిక్సర్లతో పవర్‌ప్లేలోనే మొత్తం 73 పరుగులు చేశాడు.గతంలో ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉంది. 2023లో వెస్టిండీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్ పవర్‌ప్లేలో సఫారీలు 102 పరుగులు చేశారు. మరోవైపు ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం 25 బంతుల్లో 80 పరుగులు చేశాడు. 320 స్ట్రైక్ రేట్‌తో 12 ఫోర్లు, 5 సిక్సర్లతో పవర్‌ప్లేలోనే మొత్తం 73 పరుగులు చేశాడు.ఎదీంతో పవర్‌ప్లేలో అత్యధిక పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా మినిమమ్ 20 బంతుల్లో 300 స్ట్రైక్ రేట్ ఉన్న తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు ట్రావిస్ హెడ్. 2020లో వెస్టిండీస్‌పై పవర్‌ప్లేలో పాల్ స్టిర్లింగ్ 63 పరుగులు చేశాడు. ఇక ఈ రికార్డును ఇప్పుడు ట్రావిస్ హెడ్ తన ఖాతాలో వేసుకున్నాడు.

# ఇరానీ కప్ ముంబైలో కాదు.. కారణమిదే..?

దేశవాళీ క్రికెట్‌లో పాపులర్ అయిన ఇరానీ కప్ వేదిక మారనుంది. భారీ వర్షాల నేపథ్యంలో మెగా టోర్నీని ముంబై బయట నిర్వహించాలని బీసీసీఐ ఆలోచిస్తోంది. దేశవాళీ క్రికెట్ 2024-25 షెడ్యూల్ ప్రకారం ఈసారి ఇరానీ కప్ ముంబైలో జరగాలి. కానీ, వర్షాకాలంలో ముంబైలో జోరు వానలు పడడం ఖాయం. ఇప్పటికే వానలతో ముంబై ప్రజలు వణికిపోతున్నారు. అందుకని అక్టోబర్ 1 నుంచి 5వ తేదీన జరగాల్సిన ఇరానీ కప్‌ను అహ్మదాబాద్‌లో లేదా లక్నోలో నిర్వహిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. దేశవాళీ క్రికెట్‌లో రంజీ ట్రోఫీ తర్వాత ఇరానీ కప్ చాలా ఫేమస్. ఈసారి ముంబైలో టోర్నీ నిర్వహణకు వరుణుడు అడ్డు పడే అవకాశముంది. కాబట్టి.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం లేదా లక్నోలోని ఏక్‌నాథ్ స్టేడియంలో ఇరానీ కప్ జరిపేందుకు బీసీసీఐ మొగ్గు చూపోతోంది. ఈ టోర్నీలో రంజీ చాంపియన్ ముంబై, రెస్టాఫ్ ఇండియాతో తలపడనుంది.

**రంజీ ట్రోఫీతో ముంబై జట్టు**

ఒకవేళ వేదిక మారితే సొంత గడ్డపై పంజా విసరాలనుకున్న ముంబైకి షాక్ తగిలినట్టే. పోయిన రంజీ ట్రోఫీలో అజింక్యా రహానే సారథ్యంలోని ముంబై విజేతగా నిలిచింది.

ఉత్కంఠ రేపిన ఫైనల్లో ముషీర్ ఖాన్సూ పర్ సెంచరీతో కదం తొక్కగా.. యువ పేసర్ కొతియాన్ బంతితో విజృంభించాడు. దాంతో, ముంబై రికార్డు స్థాయిలో 42వ సారి రంజీ చాంపియన్‌గా అవతరించింది.




# ఏం మార్లేదు.. మళ్లీ బ్యాటర్లకు ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చిన హర్షిత్ రాణా..







ఇండియా సి, ఇండియా డి మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా డి తొలి ఇన్నింగ్స్‌లో 164 పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా సి జట్టు కూడా తడబడింది.సాయి సుదర్శన్ 7 పరుగులు, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 19 బంతుల్లో 5 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. భారత్ సి జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా బౌలింగ్ లో శ్రీకర్ భరత్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు దేశవాళీ ప్రీమియర్ టోర్నీ దులీప్ ట్రోఫీ గురువారం (సెప్టెంబర్ 05) ప్రారంభమైంది. తొలిరోజు 2 మ్యాచ్‌లు జరిగాయి. తొలి మ్యాచ్‌లో భారత్ ఎ జట్టు భారత్ బి జట్టుతో తలపడుతోంది. బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది. రెండో మ్యాచ్‌లో ఇండియా సి జట్టు భారత్ డి జట్టుతో పోటీ పడుతోంది.

అనంతపురం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్టేడియం ఈ మ్యాచ్ కు వేదికైంది. ఇండియా సి, ఇండియా డి మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా డి తొలి ఇన్నింగ్స్‌లో 164 పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా సి జట్టు కూడా తడబడింది.సాయి సుదర్శన్ 7 పరుగులు, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 19 బంతుల్లో 5 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. భారత్ సి జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా బౌలింగ్ లో శ్రీకర్ భరత్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అంతకు ముందు రానా సాయి సుదర్శన్ ను కూడా పెవిలియన్ పంపించాడు. అయితే రుతురాజ్ వికెట్ పడగొట్టిన తర్వాత, హర్షిత్ రాణా మైదానంలో అతనికి ఫ్లయింగ్ కిస్ ఇచ్చి సంబరాలు చేసుకున్నాడు. దీనికి సంబంధించిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.నిజానికి హర్షిత్ రాణా ఇలా ఫ్లయింగ్ కిస్ లు ఇచ్చి నిషేధానికి గురికావడం ఇదేమీ మొదటి సారి కాదు. గతంలో 2024 సందర్భంగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనింగ్ బ్యాటర్ మయాంక్ అగర్వాల్ ను ఔట్ చేసి హర్షిత్ రానా పెవిలియన్ దారి చూపించాడు. అనంతరం ఫ్లయింగ్ కిస్ ఇచ్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో రాణాకు మ్యాచ్ ఫీజులో 60 శాతం జరిమానా విధించారు. ఆ తర్వాత కూడా తన పంథాను మార్చుకోలేదు హర్షిత్. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అదే ఫ్లయింగ్ కిస్ సెలబ్రేషన్స్ ను పునరావృతం చేశాడు. దీంతో ఈసారి రానాపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాకుండా మ్యాచ్ ఫీజులో 100 శాతం జరిమానా కూడా విధించారు. అయితే ఇన్నీ జరిమానాలు, శిక్షలు పడినా రానా ఇప్పుడు మళ్లీ అదే తప్పు చేసాడు. కనుక రానా ఈ చర్యను బీసీసీఐ సీరియస్‌గా తీసుకుంటే అతడికి మళ్లీ శిక్ష పడే అవకాశాలున్నాయి.

మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా తాజా ఫోటోషూట్ పై తీవ్ర దుమారం చెలరేగుతో ంది. ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాధా-కృష్ణ థీమ్డ్ ఫోటోషూట్ ని తమన్నా ఇంటర్నెట్ లో షేర్ చేసింది. కానీ ఈ భామ రివీలింగ దుస్తులు ధరించి, హద్దు మీరి శృంగారాన్ని ఒలకబోయడంతో రాధ-కృష్ణ భక్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. సాంప్రదాయం మాటున లైంగికతను ప్రేరేపించిందని తమన్నాపై చెలరేగారు. ఈ ఎదురుదెబ్బ తర్వాత తమన్నారాధా ఫోటోషూట్‌ను సోషల్ మీడియాల నుంచి తొలగించింది. రాధను లైంగికానికి గురిచేసావు అంటూ పలువురు నెటిజనులు ఆరోపించారు. శ్రీకృష్ణుడు- రాధల మధ్య ప్రేమ తాలూకా వివిధ దశలను చూపించిన లీలా: ది డివైన్ ఇల్యూషన్ ఆఫ్ లవ్ ఫోటోషూట్ నిజంగా శృంగార భరితంగా సాగింది. ఫ్యాషన్ డిజైనర్ కరణ్ తోరానీ డిజైన్ కి తమన్నా ప్రమోషన్ ఇది. కానీ ఇది లార్డ్ కృష్ణ- రాధ అభిమానులను తీవ్రంగా కలచివేసింది. ఫోటోషూట్ లో తమన్నాలోని ఒరిజినల్ రాధ బయటకు వచ్చిందని, ఇది తప్పుడు వ్యవహారం అని విమర్శిస్తూ ఇంటర్నెట్‌లోని ఒక సెక్షన్ తమన్నాను, డిజైనర్‌ను కూడా దూషిస్తూ కౌంటర్ వేసారు. మీ అమ్మకాల కోసం మా ప్రియమైన రాధా రాణి - శ్రీ కృష్ణుడి స్వచ్ఛమైన సంబంధాన్ని లైంగికంగా మార్చుకోవడం మానేయండి! మూరులారా! మీకు ఎంత ధైర్యం? అంటూ తమన్నా, తొరానియోలను ట్యాగ్ చేసారు. మరొక నెటిజన్ ఒక వీడియోను షేర్ చేసి రాధను తెరపై చిత్రీకరించడానికి రివీలింగ్ దుస్తులను ధరించినందుకు అతడు వ్యంగ్యంగా తిడుతూ కనిపించాడు. ఆన్‌లైన్‌లో తీవ్ర విమర్శలు పరిశీలించాక తమన్నా - టోరానీ లేబుల్ ఇద్దరూ తమ సోషల్ మీడియా హ్యాండిల్స్ నుండి ఫోటోలు, వీడియోలను తొలగించారు. ఈ పేజీలో కామెంట్లను కూడా పరిమితం చేసారు. ఈ వివాదంపై తమన్నా ఇంకా అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. నిజానికి తమన్నా ఈ కమర్షియల్ ఫోటోషూట్ వెనక చాలా పెద్ద ప్లాన్ ఉందని కూడా కొందరు విమర్శిస్తు న్నారు. దాదాపు 170 దేశాల్లో విస్తరించి ఉన్న ఇస్కాన్-హరేకృష్ణ ఉద్యమంలోని భక్తులందరి దృష్టిని ఈ ఫోటోషూట్ ఆకర్షించింది. వారంతా తమన్నాపై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.... తమన్నా ఇటీవల బ్లాక్‌బస్టర్ చిత్రం స్త్రీ 2 లో కనిపించింది. ఈ చిత్రంలో ఆజ్ కీ రాత్‌అనే పాటలో కనిపించింది. తమన్నా కదలికలు భంగిమలు దుమారం రేపాయి. జాన్ అబ్రహం నటించిన వేదాలో కూడా నటించింది. కానీ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విఫలమైంది.



# రాధా-కృష్ణ ఫోటోషూట్
## లైంగికత దుమారం..
# చిక్కుల్లో తమన్నా!

# అయ్యో మీనాక్షి..
## అందానికి తగ్గ హిట్టే రాదా..



టాలీవుడ్ హీరోయిన్ మీనాక్షి చౌదరికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ.. తన అందం, అభినయంతో అలరించింది. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజతో నటించే ఛాన్స్ అందుకుంది. ఖిలాడీ మూవీలో మెరిసింది. ఆ సినిమా హిట్ కాకపోయినా.. తన గ్లామర్ తో సినీ ప్రియులను ఆకట్టుకుంది. ఆ తర్వాత హిట్-2లో నటించి మంచి సక్సెస్ అందుకుంది. మూవీలో మహేష్ బాబు మరదలుగా కనిపించింది. సినిమాలో ఆమె రోల్ కు స్కోప్ పెద్దగా లేకపోయినా.. చాలా అందంగా కనిపిస్తూ మెప్పించింది. మెయిన్ హీరోయిన్ గా తీసుకుంటే బాగుండేదన్న అభిప్రాయం కలిగించింది. త్రివిక్రమ్.. మీనాక్షికి మంచి రోల్ ఇచ్చి ఉండాల్సిందని ఆమె అభిమానులు అభిప్రాయపడ్డారు. కెరీర్‌లో ఆమెకు ఇదే పెద్ద సినిమాగా చెప్పవచ్చు. సోలో హీరోయిన్ గా నటించకపోయి నప్పటికీ.. విజయ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అంటే మామూలు విషయం కాదు. కానీ మూవీలో ఆమె రోల్.. ప్రేక్షకులను నిరాశ పరిచింది. సినిమా సెకండాఫ్ లో మీనాక్షి.. పూర్తిగా సినీ ప్రియులను డిస్సపాయింట్ చేసింది. దీంతో ఇప్పుడు తన అప్ కమింగ్ మూవీస్ పై హోప్స్ పెట్టుకుంది అమ్మడు. మంచి హిట్లు అందుకోవాలని చూస్తోంది. స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌తో కలిసి లక్కీ భాస్కర్ చిత్రంలో నటిస్తోంది. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. వాస్తవానికి సెప్టెంబర్ 7వ తేదీన విడుదల కానుంది. కానీ అక్టోబర్ 31వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఇటీవల మేకర్స్ అనౌన్స్ చేశారు. పాన్ ఇండియా లెవెల్ లో యంగ్ ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మిస్తున్నారు.లక్కీ భాస్కర్ తో పాటు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మెకానిక్ రాకీ మూవీలో కూడా యాక్ట్ చేస్తోంది మీనాక్షి చౌదరి. మాస్ అండ్ కామెడీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఆ సినిమాకు రవితేజ ముళ్ళపూడి దర్శకత్వం వహిస్తున్నారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మట్కా మూవీలో కూడా మీనాక్షి నటిస్తోంది. దీంతో ఈ మూడు చిత్రాలతో హిట్లు కొడితే కెరీర్ లో ఆమెకు తిరుగుండదు. లేకుంటే కొత్త అవకాశాలు రావడం కష్టమే. మరేం జరుగుతుందో చూడాలి.

# పుష్ప 2..
## ఇలా సాగుతోంది..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 కోసం దేశ వ్యాప్తంగా ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. మోస్ట్ అవైటెడ్ మూవీస్ జాబితాలో కూడా పుష్ప 2 ఉంటుంది. పుష్ప సినిమా సక్సెస్ పార్ట్2 పై అంచనాలు పెంచేసింది. రిలీజ్ లేట్ అయిన కూడా పబ్లిక్ అటెన్షన్ మాత్రం తగ్గలేదు. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన సాంగ్స్ కూడా సూపర్ హిట్ అవ్వడంతో పుష్ప సినిమాకి మించి ఈ మూవీ ఉండబోతోందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ మూవీ స్క్రిప్ట్ పరంగా సుకుమార్ చాలా మార్పులు చేసారంట. డిసెంబర్ 6న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఇప్పటికే కీలకమైన క్లైమాక్స్ సీక్వెన్స్ ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఒక వైపు షూటింగ్ కొనసాగిస్తూనే ఎడిటింగ్ వర్క్ కూడా సుకుమార్ పూర్తి చేసే పనిలో ఉన్నారంట. పుష్ప సినిమాలోని ఊ అంటావా తరహాలో పుష్ప 2లో కూడా ఒక స్పెషల్ సాంగ్ ఉండబోతోందంట.

అక్టోబర్ లేదా నవంబర్ లో ఈ సాంగ్ షూట్ ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. ఈ సాంగ్ కోసం లీడ్ యాక్టర్ ని ఎంపిక చేయడం పైన సుకుమార్ టీమ్ ఫోకస్ చేసారంట. అయితే ఈ సాంగ్ ని ఎప్పుడు రిలీజ్ చేస్తారనే దానిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. ముందుగానే థర్డ్ సింగిల్ గా ఈ పాటని రిలీజ్ చేస్తారా లేదంటే షూట్ అయ్యాక డాన్స్ వీడియో షాట్స్ తో ప్రేక్షకుల ముందుకి తీసుకొస్తారా అనేది వేచి చూడాలి. పుష్ప మూవీ అల్లు అర్జున్ కి బెస్ట్ యాక్టర్ గా నేషనల్ అవార్డు తీసుకొచ్చింది. అలాగే బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ గా దేవిశ్రీ ప్రసాద్ కూడా ఈ సినిమాకి నేషనల్ అవార్డు అందుకున్నారు. అందుకే వీరిద్దరూ కూడా పుష్ప2 కోసం మొదటి సినిమాకి రెట్టింపు అవుట్ పుట్ ఇవ్వాలని భావిస్తున్నారంట. సుకుమార్ కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని రెడీ చేసే పనిలో ఉన్నారు. పుష్ప ఫ్రాంచైజ్ లో పార్ట్ 3 కూడా ఉంటుందని ఇప్పటికే అల్లు అర్జున్ కామెంట్స్ చేశారు. అలాగే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో రావు రమేష్ కూడా అన్నారు. పుష్ప పార్ట్ 3 ఉండబోతుందనే టాక్ రావడంతో పుష్ప 2 మీద అంచనాలు మరింత పెరిగాయి. ఈ కథని ఇంటర్నేషనల్ లెవల్ కి సుకుమార్ తీసుకొని వెళ్తున్నాడనే అభిప్రాయం ఫ్యాన్స్ లో ఏర్పడింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com